
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
నిజామాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM NIZAMABAD, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA,ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
7-12-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 307, పేజీలు : 10+4 వెల : 6.50



నేటి నుంచి పార్లమెంటు శీతాకాల సమావేశాలు 2లో

సివిల్స్ మెయిన్స్ ఫలితాలు విడుదల 3లో





## వంశీరామ్ బిల్డర్స్‌లో ఐటి సోదాలు

### ముఖ్య ఆధారాలు లభ్యం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్6:** తెలుగు రాష్ట్రాల్లో ఆదాయపు పన్ను శాఖ అధికారుల దాడులు కొనసాగుతున్నాయి. ప్రధానంగా హైదరాబాద్‌లో మళ్లీ ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. వంశీరామ్ బిల్డర్స్ ప్రధాన కార్యాలయంతో పాటు డైరెక్టర్ ఇళ్లలో ఐటీ ఆఫీసర్స్ దాడులు కొనసాగిస్తున్నారు. నందగిరి హిల్స్‌లోని వంశీరామ్ బిల్డర్ చైర్మన్ సుబ్బారెడ్డి నివాసంలోనూ తనిఖీలు సాగుతున్నాయి. పెద్దమ్మ తల్లి దేవాలయం దగ్గర ఉన్న కార్పొరేట్ కార్యాలయంలో.. అలాగే జూబ్లీహిల్స్‌లోని సుబ్బారెడ్డి బావమరిది జనార్ద న్‌రెడ్డి నిసాసంలోనూ అధికారులు ≫7

# కీలక అసెంబ్లీ?

- 12 నుంచి ప్రత్యేక సమావేశాలు!
- 10న కేబినెట్ భేటీ
- 11న కలెక్టర్లతో సమావేశం
- సొంతింటి స్థలం ఉంటే రూ.3 లక్షల ఆర్థిక సాయంపై నిర్ణయం!
- కేంద్రం వైఖరిపై చర్చ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్6:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈనెల 12వ తేదీ నుంచి నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. 5 లేదా వారం రోజుల పాటు జరిగే ఈ సమావేశాలపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకోవచ్చని తెలుస్తోంది. ప్రధానంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, కేంద్ర ప్రభుత్వ వైఖరిపై సమావేశాల్లో చర్చించనున్నారు. యూనివర్సిటీలకు వైస్ చాన్సలర్ల నియామకం,గవర్నర్ తీరు, గవర్నర్ రీకాల్‌పై చర్చ అలాగే ఐటీ,ఈడీ,సిబిఐ దాడులపై కూడా సభలో చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఈనెలలో జరగనున్న అసెంబ్లీ ప్రత్యేక సమావేశాల సందర్భంగా ప్రభుత్వం అంతకు ముందే పలు కీలక సమావేశాలకు సిద్ధమైంది. ఈనెల 10న రాష్ట్ర కేబినెట్ భేటీ నిర్వహించి ధాన్యం కొనుగోళ్లు,రైతుబంధు నిధుల విడుదల,సొంత ఇంటి స్థలం ఉన్నవారికి రూ.3లక్షల ఆర్థిక సాయంతో ఇంటి నిర్మాణ పథకం,దళితబంధు అమలు తదితర అంశాలపై చర్చించనున్నారు. ఆ తర్వాత ఈనెల 11న కలెక్టర్లతో సిఎం కెసిఆర్ భేటీ కానున్నారు.. ఎన్నికల ఏడాది కావడంతో పాలనను మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. పౌరసేవల విస్తరణ, రాష్ట్రాభివృద్ధి లక్ష్యాల చేరికలో కలెక్టర్లను కీలకం చేయనుంది. తెలంగాణ పునర్నిర్మాణ క్రమంలో ఎంచుకున్న లక్ష్యాలను పూర్తి స్థాయికి చేరుకోవడంలో ఎలాంటి జాప్యం జరగకుండా ఉండేలా వారికి లక్ష్యాలను నిర్దేశించనుంది. పల్లె ప్రగతి కార్యక్రమం పనులు క్రమంలో ప్రతినెలా విడుదల చేస్తున్న నిధులు,ప్రాధాన్యతా క్రమంలో వాటి వ్యయం, గ్రామ పంచాయితీల నుంచి ప్రతిపాదనలు తీసుకునే అవకాశం ఉంది. మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్లలో పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చేపట్టాల్సిన చర్యలు,కార్యక్రమాల పట్టిక గురించి వివరించనున్నారు.గ్రామాల అభివృద్ధికి ఇస్తున్న మాదిరిగానే క్రమం తప్పకుండా పట్టణాల అభివృద్ధికి నిధులు విడుదల చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు ఏప్రిల్ నుంచి నెల నెలా క్రమం తప్పకుండా విడుదల చేసే నిధుల వ్యయానికి సంబంధించి తనకున్న అభిప్రాయాలను పంచుకోనున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రభుత్వం దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలు,మౌలిక సదుపాయాల కల్పన,పట్టణ ప్రాంతాల్లో పెట్టుబడులకు గల అవకాశాలు, అభివృద్ధిలో స్థానిక వ్యాపార,వాణిజ్య సంస్థల భాగస్వామ్యం, సహజ ≫2




మంగళవారం హైదరాబాద్‌లో క్యాపిటల్యాండ్ ప్రతినిధితో ఎంఒయు కుదుర్చుకున్న మంత్రి కెటిఆర్

## క్యాపిటల్యాండ్ నుంచి 6,200 కోట్లు

### రాష్ట్రానికి పెట్టుబడుల వరద

### ఎంఒయులో పాల్గొన్న ఐటి మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్6:** తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే ప్రపంచ స్థాయి కంపెనీలు తెలంగాణ రాష్ట్రంలో భారీ పెట్టుబడులు పెట్టాయి. ఇప్పుడు ఐటీ కారిడార్‌లో భారీ ఎత్తున పెట్టుబడి పెట్టేందుకు క్యాపిటల్యాండ్ కంపెనీ ముందుకు వచ్చింది. ఇందుకు సంబంధించి సుమారు 6,200 కోట్ల రూపాయలతో పెట్టుబడి ప్రణాళికలను మంగళవారం ప్రకటించింది. రూ. 6,200 కోట్ల రూపాయల పెట్టుబడిలో ఒక డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు హైదరాబాద్ నగరంలో తన కార్యకలాపాలను మరింత విస్తరించనున్నట్లు తెలిపింది. రూ.1200 కోట్ల పెట్టుబడితో మాదాపూర్‌లోని ఇంటర్నేషనల్ టెక్ పార్క్‌లో క్యాపిటల్యాండ్ ఇండియా ట్రస్ట్ (సిఎల్ఐఎన్‌టీ) ఈ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తుంది. 2,50,000 చదరపు అడుగుల విస్తీర్ణం,36 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం కలిగి ఉండే ఈ ఐటిపిహెచ్ డేటా సెంటర్‌ను 5 సంవత్సరాల తర్వాత పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తుంది. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో ఉన్న సుమారు 6 మిలియన్ చదరపు అడుగుల ఈఫీస్ విస్తీర్ణాన్ని రెట్టింపు చేసేందుకు రానున్న ఐదు ఏళ్లలో మరో ఐదు వేల కోట్ల రూపాయలను పెట్టుబడిగా పెట్టనున్నట్లు కంపెనీ తెలిపింది. క్యాపిటలాండ్ ఇండియా ట్రస్ట్‌తో కలిసి తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో ఏర్పాటు చేయబోతున్న డేటా సెంటర్ ఎంఒయు కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ≫2



# 11న 11 గంటలకు..

### ఇంట్లోనే కవిత వివరణ తీసుకోనున్న సిబిఐ అధికారులు

### వరుసగా 3 రోజులు సిఎం కెసిఆర్‌తో చర్చించిన కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్6:** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవిత మెయిల్‌కు సిబిఐ అధికారులు సమాధానం ఇచ్చారు. ఈనెల 11న(ఆదివారం) విచారణ జరిపేందుకు సిబిఐ అంగీకరించింది. ఈనెల 11న ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని కవిత నివాసంలోనే ఆమె వాంగ్మూలం నమోదు చేస్తామని సిబిఐ అధికారులు తెలిపారు. ఈ మేరకు 11న కవిత అందుబాటులో ఉండాలని ఈమెయిల్‌లో సమాచారం అందించారు. లిక్కర్ కేసులో ఈనెల 6న విచారణకు రావాలని సిబిఐ కవితకు లేఖ రాసిన విషయం విదితమే. అయితే కేంద్ర హోం శాఖ చేసిన ఫిర్యాదు కాపీతో పాటు దాని ఆధారంగా నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కాపీని అందించాలని కోరుతూ కవిత సిబిఐకి లేఖ రాశారు.కవిత లేఖకు స్పందించిన అధికారులు ఈ-మెయిల్ ద్వారా సమాధానం ఇస్తూ ఎఫ్ఐఆర్ కాపీ వెబ్ సైట్‌లో ఉందని తెలిపారు. దీనిపై న్యాయనిపుణులతో చర్చించిన అనంతరం సిబిఐ అధికారి రాఘవేంద్ర వత్సకు కవిత లేఖ రాశారు. ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న నిందితుల పేర్లు సహా అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాను.అందులో నా పేరు ఎక్కడా లేదు. ముందే ఖరారైన కార్యక్రమాల వల్ల ఈనెల 6న నేను సిబిఐ అధికారులను కలుసుకోలేను. విచారణ కోసం ఈనెల 11,12,14,15వ తేదీల్లో మీకు అనువైన ఏదైనా ఒక రోజు హైదరాబాద్‌లోని తన నివాసంలో సమావేశం కావడానికి అందుబాటులో ఉంటానని చెప్పారు. దర్యాప్తునకు సహకరించడానికి పైన పేర్కొన్న తేదీల్లో ఒకరోజు సమావేశమవుతాను. త్వరగా తేదీని ఖరారు చేయాలని కోరుతున్నాను. నేను చట్టాన్ని గౌరవించే వ్యక్తిని, దర్యాప్తునకు సహకరిస్తాను' అని కవిత సిబిఐ డిఐజికి సోమవారం మెయిల్ ద్వారా లేఖ పంపారు. కవిత పంపిన మెయిల్‌కు ఈ మేరకు సిబిఐ అధికారులు సమాధానం ఇచ్చారు. లిక్కర్ స్కాం కేసులో విచారణ కోసం టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో ఈనెల 11న సమావేశం కావడానికి సిబిఐ అంగీకరించింది. కాగా, లిక్కర్ స్కామ్‌లో ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీశ్ ≫2

## ప్రజాసమస్యలపై పోరాటం చేస్తున్నా..

ఒక్క అవకాశం బిజెపికి ఇవ్వండి

-బండి సంజయ్ 3లో

## వైద్య, ఆరోగ్య శాఖలో 1147 పోస్టుల భర్తీ

### నోటిఫికేషన్ జారీ చేసిన బోర్డు

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** వైద్య, ఆరోగ్య శాఖలో వైద్యుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ అయింది. 1147 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు మంగళవారం నోటిఫికేషన్‌ను జారీ చేసింది. వైద్య విద్య సంచాలకుల పరిధిలోని 34 విభాగాల్లో 1147 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకోసం నోటిఫికేషన్ నంబర్ 02-2022ను జారీ చేసింది. ≫2




## 33 వారాల గర్భిణికి అబార్షన్

### అనుమతించిన ఢిల్లీ హైకోర్టు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 6:** 33వారాల పిండాన్ని తొలగించుకునేందుకు 26 ఏళ్ల ఓ మహిళకు ఢిల్లీ హైకోర్టు అనుమతి మంజూరు చేసింది. పిండం ఎదుగుదలలో లోపం ఉన్నట్లు ఎంఆర్ఐ స్కాన్‌లో నిర్ధారణ కావడంతో గర్భ ≫2

# ఢిల్లీకి రా..

### షర్మిలకు ప్రధాని మోడీ ఫోన్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్6:** వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు షర్మిలకు ప్రధాని నరేంద్రమోడీ ఫోన్ చేశారు. దాదాపు 10 నిమిషాల పాటు ఆమెతో మాట్లాడినట్లు సమాచారం. ఇటీవల పాదయాత్ర సందర్భంగా షర్మిలపై టిఆర్ఎస్ శ్రేణులు దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ తర్వాత ఈ ఘటనకు నిరసనగా ధ్వంసమైన తన కారులో ఆమె ప్రగతి భవన్‌కు బయల్దేరగా... ఆమె కారులో ఉండగానే వాహనాన్ని అక్కడి నుంచి పోలీసులు తీసుకెళ్లిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో షర్మిలను ప్రధాని ఫోన్ ద్వారా పరామర్శించినట్లు తెలుస్తోంది. ధైర్యంగా ఉండాలని ఆయన చెప్పారు. ఢిల్లీకి రావాలని ఆమెకు సూచించారు. తనకు అండగా నిలిచి పరామర్శించిన ప్రధానికి షర్మిల ధన్యవాదాలు తెలిపారు. ఢిల్లీకి వచ్చి కలుస్తానని చెప్పారు. ఏదేమైనప్పటికీ షర్మిలకు మోదీ ఫోన్ చేయడం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# అంతర్రాష్ట్ర సెక్స్ రాకెట్ గుట్టురట్టు

- దేశ విదేశాల నుంచి సెక్స్‌వర్కర్ల తరలింపు
- స్టార్ హోటళ్లు, ఓయో రూంలు, చిన్నపాటి ఇళ్లలోనూ వ్యభిచారం
- లావాదేవీలన్నీ వాట్సాప్ గ్రూపులు, ఆన్‌లైన్‌లోనే.. హైదరాబాద్, బెంగుళూరు, అనంతపురంలో దాడులు
- 18 మంది నేరగాళ్ల అరెస్టు, 120 మంది సెక్స్‌వర్కర్లను హోంలకు తరలింపు
- భారీగా ఎండిఎంఎ డ్రగ్స్, సెల్‌ఫోన్లు, వాహనాల స్వాధీనం



పోలీసుల అదుపులో ఉన్న నిందితులు



మీడియాతో సిపి స్టీఫెన్‌రవీంద్ర

**హైదరాబాద్, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** సైబరాబాద్ పోలీసులు కొత్త తరహా అంతరాష్ట్ర సెక్స్ రాకెట్‌ను చేధించారు. ఇప్పటి వరకు వెలుగుచూసిన వ్యభిచార ముఠాలు, సెక్స్ రాకెట్‌లకు భిన్నంగా ఎవరికీ ఎక్కడా చిన్నపాటి అనుమానం రాకుండా వుండేందుకు గోల్‌మాల్ వ్యవహారం అంతా వాట్సాప్ గ్రూపులు, ఆన్‌లైన్‌లోనే జరుపుతుండగా దీనిపై పక్కా ≫2




## 11న 11 గంటలకు..

≫ సిసోడియా,మరికొందరిపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో తన పేరు ఎక్కడా లేదని మొదట్లో పేర్కొన్న ఈనెల 6న విచారణకు హాజరు కావడం వీలు కాదని సిబిఐకి కవిత లేఖ రాసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై సోమవారం ప్రగతి భవన్‌లో కెసిఆర్‌తో ఆమె భేటీ తర్వాత ఢిల్లీ సిబిఐ డిఐజి రాఘవేంద్ర వస్తాకు లేఖ పంపారు. ఈ కేసులో ఫిర్యాదు కాపీ, ఎఫ్ఐఆర్ ఇవ్వాలన్న తన విజ్ఞప్తికి సిబిఐ నుంచి ఈ-మెయిల్ ద్వారా సమాధానం అందిందని కవిత తెలిపారు. సిబిఐ వెబ్‌సైట్‌లో పొందుపరిచిన ఎఫ్ఐఆర్ కాపీని క్షుణ్ణంగా పరిశీలించానని, అందులో పేర్కొన్న నిందితుల జాబితాలో తన పేరు ఎక్కడా లేదని అన్నారు. తాను చట్టాన్ని గౌరవించే వ్యక్తినని,సిబిఐ దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తానని పేర్కొంటూ ఈ నెల 11,12,14,15 తేదీల్లో ఏదో ఒక రోజు హైదరాబాద్‌లోని తన నివాసంలో వివరణ ఇచ్చేందుకు అందుబాటులో ఉంటానని సిబిఐకి రాసిన మరో లేఖలో తెలియజేశారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కు సంబంధించి అమిత్ అరోరా రిమాండ్ రిపోర్టులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేరును ఈడీ పేర్కొన్న తర్వాత (ఈనెల 3 నుంచి) నుంచి వరుసగా సోమవారం వరకు మూడు రోజులు ప్రగతి భవన్‌లో కవిత సిఎం కెసిఆర్‌తో సమావేశమయ్యారు. వీరి భేటిలో న్యాయనిపుణులు పాల్గొన్నారు. న్యాయనిపుణులు, కెసిఆర్ సూచనతోనే ఈనెల 6న కాకుండా మరో తేదీన విచారణకు రావాలని సిబిఐకి లేఖ రాశారు. ఇదిలా ఉండగా ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియాకు సంబంధించిన కేసులో తన వివరణ కోరడానికి ఈనెల 11న ఉదయం 11 గంటలకు సిబిఐ అధికారులతో సమావేశం కావడానికి అందుబాటులో ఉంటానని కవిత తెలిపారు. ఈ మేరకు సిబిఐ అధికారులకు కవిత ఈ-మెయిల్ ద్వారా సమాచారం అందించారు.

## సెక్స్ రాకెట్ గుట్టురట్టు

≫ సమాచారం అందుకున్న సైబరాబాద్ మానవ అక్రమ రవాణా విభాగం పోలీసులు నెల రోజుల పాటు రహస్యంగా సమాచారం సేకరించి సో మవారం నాడు హైదరాబాద్, అనంతపురం, బెంగళూరులలో 39 చోట్ల దాడులు చేసి మొత్తం 13 మంది నిర్వాహకులతో పాటు నలుగురు టెలికాలర్లు, హోటల్ మేనేజర్ ఒకడిని కటకటాల్లో నెట్టారు. ఇదే సమయంలో 120 మంది సెక్స్ వర్కర్లను కాపాడి హోంలకు తరలించారు. ఈ సందర్భంగా ఎండిఎంఎ డ్రగ్, సెల్‌ఫోన్లు, వాహనాలను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సైబరాబాద్ కొత్వాల్ స్టీఫెన్ రవీంద్ర మంగళవారం మీడియాకు వెల్లడించారు. రాష్ట్రంలో తొలిసారిగా కొత్త పద్ధతిలో కొనసాగుతున్న అంతరాష్ట్ర సెక్స్‌రాకెట్ ముఠాల గుట్టును సైబరాబాద్ పోలీసులు రట్టుచేశారు. జంట నగరాలతో పాటు శివార్లలో కొత్త తరహా సెక్స్ రాకెట్ నడుస్తుందనే సమాచారంపై సైబరాబాద్ మానవ అక్రమ రవాణా విభాగం డిసిపి కవిత నేతృత్వంలోని ప్రత్యేక పోలీసు బృందం నెల రో జుల పాటు సమాచారం సేకరించి సోమవారంఈ ఆపరేషన్ నిర్వహించింది. ఈ సందర్భంగా విస్తుపోయే విషయాలు వెలుగు చూశాయి. ఈ ముఠాల ప్రత్యేకత ఏమిటంటే ఒక ముఠా సభ్యులతో మరో ముఠా సభ్యులకు నేరుగా పరిచయాలు వుండవు. అంతా వాట్సాప్‌కాల్స్, ఆన్‌లైన్‌తోనే వ్యాపారాలు సాగిస్తుంటాయి. తమకు అందుబాటులో వున్న సెక్స్ వర్కర్ల ఫోటోలను లొకంటో, స్కోక్కా, హైదరాబాద్ ఎస్కార్ట్స్, కాల్‌గర్ల్స్ ఇన్ హైదరాబాద్, లగ్జరీ ఎస్కార్ట్ సర్వీసెస్, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు మైహెవెన్ మోడల్స్‌కం, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు నటాషారాయ్. ఇన్ అనే వెబ్‌సైట్లలో వుంచడం. ఇదంతా సెక్స్ వర్కర్ల సమ్మతం మేరకే జరుగు తుండడం విశేషం. దీని తరువాత వెబ్‌సైట్లలో వుంచిన సెక్స్‌వర్కర్ల ఫోటోల వివరాలను నిర్వాహకులు తమకు తెలిసిన కస్టమర్లకు వాట్సాప్ కాల్ లేదా ఆ న్లైన్ ద్వారా సమాచారం అందిస్తారు. కాగా వెబ్‌సైట్లో తమకు నచ్చిన సెక్స్ వర్కర్‌లతో గడపాలని ఎవరైనా కోరుకుంటే దళారి నేరుగా సెక్స్‌వర్కర్‌లతో వాటాత్సప్ కా ల్ తో మాట్లాడుతాడు. ఇదే సమయంలో విటులు కూడా తమకు నచ్చిన సెక్స్ వర్కర్లలో వాట్సాప్ కాల్ ద్వారా మాట్లాడే వీలును కల్పిస్తారు. ఇదే సమయంలో సెక్క్ వర్క ర్లను వారుండే ప్రాంతం నుంచి విటులు కోరుకున్న ప్రాంతానికి విమానాలు లేదా ఇతర రవాణా మార్గాలలో రప్పిస్తారు. అనంతరం నిర్వాహకులు విటులకు, సెక్స్‌వర్కర్లకు మధ్య వారధిగా వుండి వారు కోరుకున్న చోట వారి స్థాయిని బట్టి స్టార్ హోటల్ లేదా ఓయో రూంలు, లేదా చిన్నపాటి ఇళ్లలో ఒక రోజు లేదా కొన్ని గంటల పాటు గడిపేందుకు ఏర్పాట్లు చేస్తారు. ఇందులో కొన్నిసార్లు సెక్స్ వర్కర్ల ఫోటోలను నడిపే వెబ్‌సైట్లు, కాల్ సెంటర్లు కూడా కీలకపాత్ర వహిస్తాయి. ఈ సందర్భంగా విటుల నుంచి వేల రూపాయల నుంచి లక్షలరూపాయల వరకు నిర్వాహకులువసూలుచేస్తుంటారు.ఈ వ్యవహారం లో విటులకు సెక్స్ రాకెట్ నిర్వాహకులకు, సెక్స్ వర్కర్లకు మధ్య జరిగే నగదు బదలాయింపు గూగుల్ పే లేదా పెటిఎం లేదా, ఫోన్ పే ద్వారా వుంటుంది. కొన్నిసార్లు నేరుగా నగదు కూడా చెల్లింపులు జరుగుతాయి. ఈ మొత్తం లావాదేవీలలో సెక్స్ వర్కర్లకు 30 శాతం, 35 శాతం సెక్స్ వర్కర్ల ఫోటోలను వుంచే వెబ్ సైట్‌లు, కాల్ సెంటర్లకు, 35 శాతం నిర్వాహ కులకు చెల్లింపు లు వుంటాయి. ఈ గోల్‌మాల్ రాకెట్‌లో కొన్నిసార్లు కమీషన్ ప్రాతిపదికన సెక్స్ వర్కర్లను నిర్వాహకులు రప్పిస్తుంటారు. సెక్స్ వర్కర్ల రాకెట్‌లో వున్న సెక్స్ వర్కర్లు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్నాటక, ఢిల్లీ, ముంబాయి, పశ్చిమ బెంగాల్, అస్సాం, బంగ్లాదేశ్, నేపాల్, థాయిలాండ్, ఉజ్బెకిస్తాన్, రష్యా దేశాలకు చెంది న వారు వునా ్నరు. ఇందులో పశ్చిమ బెంగాల్ నుంచి 50 శాతం, కర్నాటక నుంచి 20 శాతం, మహారాష్ట్ర నుంచి 15 శాతం, ఢిల్లీ నుంచి ఏడు శాతం, ఇతర రాష్ట్రా ల వారు ఐదు శాతం, విదేశాలకు చెందిన వారు మూడు శాతం వున్నారు. మొత్తం మీద ఈ రాకెట్ నిర్వాహకులు ఇప్పటి వరకు 14,190 మంది సెక్స్ వర్కర్లను వ్య భిచార ఊబీలో దించినట్లు సైబరాబాద్ పోలీసులు తేల్చారు. సెక్స్ వర్కర్ల రాకెట్ గురించి పక్కాగా సమాచారం అందుకున్న సైబరాబాద్ మానవ అక్రమ రవాణా విభా గం జంట నగరా లు, శివారు ప్రాంతాలతో పాటు అనంతపురం, బెంగళూరులలో 39 చోట్ల దాడులు నిర్వహించింది. దాడుల సందర్భంగా నగరంలోని మాసాబ్‌ట్యాం క్‌కు చెందిన వ్యభి చార డెన్ నిర్వాహకుడు మహమ్మద్ అదీం (31) (ఇతనికి అనేక మారు పేర్లు వున్నాయి), టోలిచౌకికి చెందిన మరో డెన్ నిర్వాహకుడు మహమ్మద్ సమీర్ (27), సోమా జిగూడకు చెందిన మరో డెన్ నిర్వాహకురాలు హర్‌బీందర్ కౌర్ (29), బేగంపేట్ ప్రకాష్‌నగర్‌కు చెందిన ఇంకో డెన్ నిర్వాహకుడు మహమ్మద్ స ల్మాన్ ఖాన్ (23), శివార్లలోని హైదర్షాకోట్‌లో గల సన్‌సిటీ కాలనీకి చెందిన మహమ్మద్ అబ్దుల్ కరీం (36), ఇదే ప్రాంతానికి చెందిన శైలేంద్ర ప్రసాద్ (44) సంజీవ రెడ్డి నగర్‌కు చెందిన యెరసారి జోగేశ్వరరావు (37), బాలానగర్‌కు చెందిన నడింపల్లి సాయిబాబు గౌడ్ (33), యూసుఫ్‌గూడకు చెందిన మహమ్మద్ అఫ్సర్ (42), ప టాన్‌చెరుకు చెందిన కోడి శ్రీనివాస్ (49), గోల్కొండకు చెందిన అలీసాం (31), మాదాపూర్‌కు చెందిన సర్వేశ్వర్ రౌట్ (27) (ఇతను హోటల్‌లో రిసెప్షనిస్టు), జూబ్లీహి ల్స్‌లోని రాడిసన్ హోటల్ మేనేజర్ రాకేష్ (30) దొరికిపోయారు. (వీరంతా హైదరాబాద్ దాడుల్లో పట్టుబడ్డ వారు), వీరితో పాటు అనంతపురంలో జరిగిన దాడుల్లో కూకట్‌పల్లికి చెం దిన పసుపులేటి గంగాధరి (33), అనంతపురం నివాసి మహమ్మద్ ఫయాజ్ (29), బెంగళూరులో జరిగిన దాడుల్లో విష్ణు (39), సాయి సుధీర్ (27), రిషి (35)లు పట్టుబడ్డారు. (వీరు టెలికాలర్లు). పట్టుబడ్డ వారిలో నలుగురు టెలికాలర్లు, ఒకతను హోటల్ మేనేజర్ కాగా 13 మంది సెక్స్ డెన్ నిర్వాహకులు వున్నారు. ఈ దాడుల్లో పట్టుబడ్డ సెక్స్ డెన్ నిర్వాహకులపై ఇంతకు ముందు గచ్చిబౌలి, మియాపూర్, కూకట్‌పల్లి, మాదాపూర్‌లలో ఇదే తరహా కేసులు 40కి పైగా వున్నాయి. పట్టుబడ్డ నింది తుల నుంచి 35 స్మార్ట్ ఫోన్లు, ఒక లాప్‌టాప్, మూడు కార్లు, ఒక స్కూటీ, కొంతమేర ఎండిఎంఎ మాదకద్రవ్యం జప్తు చేశారు. సెక్స్ రాకెట్‌ను చేధి ంచిన పోలీసు బృందాన్ని కొత్వాల్ స్టీఫెన్ రవీంద్ర అభినందించారు. ఈ సమావేశంలో సైబరాబాద్ మానవ అక్రమ రవాణా విభాగం డిసిపి కవితతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:06/12/22

DAY - SINGAM SERIES Dr No:164
1st Prize Rs.100000/- 358967
2nd Prize Rs.7000/- 24120
3rd Prize Rs.3500/-
01874 20696 36034 42710 44048
46424 49157 52628 52901 76742
4th Prize Rs.200/-
0602 0853 1042 1255 5689 6652 7044
7048 8248 8354
5th Prize Rs.100/-
1078 1200 1327 1473 2927 7054 7073
7114 9690 9704
6th Prize Rs.50/-
0278 1954 3256 5047 6333 7655 9250
0419 2017 3285 5077 6350 7990 9282
0527 2024 3347 5187 6378 8029 9353
0550 2278 3526 5404 6379 8165 9418
0657 2314 3606 5611 6418 8294 9423
0915 2446 3612 5612 6509 8304 9604
0956 2463 3799 5640 6555 8566 9634
1296 2684 3817 5697 6731 8575 9654
1311 2753 4006 5765 6740 8580 9701
1422 2797 4024 5886 6918 8658 9951
1548 2835 4057 5920 6972 8933
1696 2840 4231 6052 7124 8955
1758 2907 4280 6158 7141 9042
1760 3219 4329 6181 7359 9055
1906 3232 4585 6201 7521 9090

DAY - KUIL SERIES Dr No:164
1st Prize Rs.100000/- 943285
2nd Prize Rs.7000/- 02042
3rd Prize Rs.3500/-
04102 07946 31181 37625 44483
73617 74712 75211 77158 94539
4th Prize Rs.200/-
0080 1285 1577 2639 3876 5812 6469
6497 9477 9504
5th Prize Rs.100/-
0396 1345 3400 5224 5563 6163 6527
7921 9653 9685
6th Prize Rs.50/-
0002 2091 3105 4783 6655 7708 9426
0197 2113 3252 5028 6663 7852 9517
0328 2250 3287 5119 6729 8188 9537
0424 2272 3344 5189 6747 8405 9579
0511 2313 3423 5204 6810 8463 9655
0705 2319 3433 5267 6846 8540 9682
0811 2461 3602 5347 7100 8641 9684
0934 2464 3635 5348 7124 8646 9720
1050 2501 3795 5350 7142 8716 9776
1109 2586 3878 5898 7167 8773 9784
1169 2600 3965 6099 7229 9020
1324 2701 3982 6123 7297 9211
1367 2746 4431 6256 7375 9268
1547 2880 4458 6356 7511 9277
1911 2933 4475 6630 7626 9406

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:06/12/22

DAY - ROSA SERIES Dr No:164
1st Prize Rs.100000/- 897643
2nd Prize Rs.7000/- 81650
3rd Prize Rs.3500/-
04738 06144 16683 17128 24351
31365 35166 50593 57444 73844
4th Prize Rs.200/-
1209 1504 3233 4048 4426 6008 6685
7150 8187 8863
5th Prize Rs.100/-
0324 0364 1330 3251 3644 3721 4885
7641 8142 8213
6th Prize Rs.50/-
0016 1138 2078 4026 5686 7639 8840
0100 1150 2595 4087 5740 7722 8874
0158 1163 2624 4176 5912 7749 9408
0172 1230 2696 4373 5975 7891 9443
0331 1298 2917 4461 6411 7959 9530
0426 1346 2941 4594 6419 7975 9546
0487 1353 2989 4630 6424 8170 9570
0569 1568 2999 4788 6449 8212 9807
0644 1613 3011 4839 6465 8338 9989
0739 1719 3158 4989 6634 8339 9995
0827 1804 3399 4999 6704 8471
0979 1823 3631 5140 6766 8508
1009 1850 3690 5424 7056 8714
1042 1865 3837 5617 7148 8756
1096 1902 3986 5651 7579 8838

DAY - DEER SERIES Dr No:164
1st Prize Rs.100000/- 133754
2nd Prize Rs.7000/- 76355
3rd Prize Rs.3500/-
00458 05854 27618 49605 49897
67746 85213 89980 94597 94632
4th Prize Rs.200/-
1650 2282 2466 3688 4046 4056 4338
6993 7783 8075
5th Prize Rs.100/-
0217 2642 2933 2941 3429 4787 5487
7396 7739 8392
6th Prize Rs.50/-
0156 1379 2900 4165 6266 7586 8620
0207 1400 2926 4377 6325 7619 8758
0278 1466 3169 4385 6336 7630 8855
0383 1475 3195 4582 6479 7777 9354
0454 1510 3247 4685 6529 7877 9431
0519 1658 3343 4690 6614 7880 9482
0634 1853 3409 4831 6638 7891 9729
0927 1860 3459 5027 6690 8004 9817
0960 1861 3474 5206 6694 8150 9859
0992 2259 3537 5240 6890 8166 9900
1089 2267 3705 5544 6931 8292
1097 2394 3736 5671 7027 8383
1262 2665 3786 5837 7259 8402
1267 2817 3911 5994 7419 8415
1378 2879 3970 6127 7444 8511

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:06/12/22

DAY - THANGAM SERIES Dr No:164
1st Prize Rs.100000/- 816137
2nd Prize Rs.7000/- 04174
3rd Prize Rs.3500/-
00324 02308 40717 53820 61618
71530 78719 89955 91893 93018
4th Prize Rs.200/-
3198 4428 5727 6745 7089 7129 7160
7735 9806 9993
5th Prize Rs.100/-
0412 0825 1323 1449 3013 3161 4862
5354 5363 6105
6th Prize Rs.50/-
0151 2231 3561 4907 6168 7670 9419
0168 2297 3563 4920 6192 7793 9478
0276 2397 3734 4947 6308 8005 9507
0641 2430 3960 5021 6342 8016 9508
0818 2848 3999 5060 6553 8153 9553
1019 2974 4086 5070 6636 8161 9661
1024 2975 4166 5314 6825 8299 9669
1223 2982 4287 5336 7025 8314 9716
1335 3024 4488 5384 7032 8332 9901
1480 3169 4547 5688 7052 8335 9944
1567 3201 4550 5779 7063 8458
1698 3211 4594 5865 7180 8630
1747 3220 4718 5879 7204 8649
1808 3223 4736 6052 7465 9064
2038 3406 4844 6120 7668 9234

DAY - VAIRAM SERIES Dr No:23
1st Prize Rs.50000/- 252978
2nd Prize Rs.7000/- 52323
3rd Prize Rs.3500/-
01672 05416 09752 52253 54194
74124 87053 88948 89002 91802
4th Prize Rs.200/-
1207 1340 1346 2013 3287 3964 5713
6634 7602 8665
5th Prize Rs.100/-
0256 0660 4092 4112 4712 4746 6709
7882 7916 7973
6th Prize Rs.50/-
0167 1552 3634 5034 6469 7720 9440
0234 1716 3758 5079 6530 7738 9728
0274 1745 3856 5125 6536 7758 9745
0337 1955 3973 5140 6642 7899 9749
0529 1984 4026 5167 6792 8011 9794
0555 2301 4111 5275 6876 8352 9819
0765 2411 4278 5400 7014 8418 9903
0792 2429 4378 5535 7038 8465 9940
0893 2507 4522 5620 7067 8482 9947
1008 2584 4881 5689 7137 8532 9981
1109 2747 4899 5715 7264 8537
1301 3007 4907 5920 7326 8575
1356 3038 4985 5984 7541 8819
1413 3088 5005 6361 7573 9045
1506 3214 5014 6462 7645 9307

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:06/12/22

DAY - NALLANERAM SERIES Dr No:164
1st Prize Rs.50000/- 333750
2nd Prize Rs.7000/- 65572
3rd Prize Rs.3500/-
02857 07998 17663 21209 40183
48526 62352 65159 70809 83573
4th Prize Rs.200/-
0232 1688 1774 2805 3761 4956 5838
7670 7902 8781
5th Prize Rs.100/-
0403 0631 1032 1279 5442 6111 7214
7378 9135 9463
6th Prize Rs.50/-
0020 1334 2133 3204 4881 6648 9253
0075 1335 2179 3309 4921 6797 9291
0147 1364 2389 3535 5214 6823 9383
0186 1366 2429 3552 5934 6836 9605
0265 1388 2540 3568 5981 6961 9656
0289 1397 2638 3622 6096 6985 9683
0301 1409 2777 3692 6107 7598 9693
0371 1628 2816 3937 6109 7997 9730
0412 1678 2841 4036 6113 8108 9776
0491 1805 2849 4213 6178 8116 9934
0707 1873 2881 4341 6207 8374
0931 1998 2949 4492 6428 8507
1027 1999 2975 4532 6489 8735
1051 2001 2979 4777 6524 8845
1265 2023 3148 4782 6573 8904

DAY - MANI SERIES Dr No:23
1st Prize Rs.50000/- 945640
2nd Prize Rs.7000/- 62819
3rd Prize Rs.3500/-
01531 28047 28425 31341 34532
36466 39730 39928 79132 86723
4th Prize Rs.200/-
1437 2051 2176 4205 4320 6816 7396
7679 9205 9612
5th Prize Rs.100/-
0584 1867 2156 3159 5857 7249 7301
8496 9077 9742
6th Prize Rs.50/-
0079 0921 2088 3575 5647 7809 9344
0162 0942 2124 3913 6031 7876 9380
0169 1026 2145 4074 6220 7926 9487
0245 1076 2351 4096 6412 7952 9508
0272 1091 2393 4122 6541 8234 9617
0330 1105 2588 4228 6725 8254 9647
0353 1115 2655 4270 6957 8385 9817
0435 1146 2749 4464 7091 8479 9827
0548 1549 2910 4510 7188 8720 9977
0600 1588 2984 4795 7248 8931 9998
0645 1654 3035 4933 7353 9011
0653 1723 3128 5145 7362 9072
0802 1790 3137 5195 7432 9118
0885 1919 3262 5275 7595 9248
0891 2078 3269 5308 7765 9336

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:06/12/22

DAY - KUMARAN SERIES Dr No:164
1st Prize Rs.50000/- 239672
2nd Prize Rs.7000/- 33752
3rd Prize Rs.3500/-
13525 14671 21261 26964 33968
43444 54350 67580 84582 94626
4th Prize Rs.200/-
0599 2841 3877 4364 4399 5361 5862
6384 8212 8731
5th Prize Rs.100/-
1059 2622 3586 4597 5276 5667 6089
7208 7226 9259
6th Prize Rs.50/-
0282 1391 3424 4575 5971 7473 9152
0365 1628 3441 4737 6040 7488 9182
0424 1957 3460 4919 6283 7533 9263
0528 2031 3461 5054 6329 7652 9402
0651 2087 3510 5056 6403 7724 9478
0744 2093 3739 5079 6451 7840 9579
0810 2148 3764 5196 6513 7874 9675
0918 2377 3817 5393 6567 7899 9815
0949 2686 3869 5497 6705 7923 9825
1004 2703 4045 5503 6949 7989 9958
1019 2730 4071 5693 6969 8137
1060 3220 4371 5698 7114 8193
1149 3243 4396 5794 7179 8612
1287 3344 4406 5880 7194 8779
1345 3405 4557 5963 7347 8877

DAY - VISHNU SERIES Dr No:164
1st Prize Rs.50000/- 632192
2nd Prize Rs.7000/- 52803
3rd Prize Rs.3500/-
18859 25563 26744 29998 40157
49180 53885 65937 76131 99203
4th Prize Rs.200/-
0332 1386 1445 3193 3284 6701 7029
7474 8844 9619
5th Prize Rs.100/-
0543 0730 1300 1886 2679 2790 4917
5557 5858 7892
6th Prize Rs.50/-
0134 1586 3526 5294 6431 7793 8712
0149 1652 3874 5331 6793 8078 8738
0460 1653 3915 5349 6889 8168 8747
0481 1760 3984 5418 6964 8252 9027
0597 1794 4105 5471 6979 8290 9249
0629 1903 4148 5736 6992 8343 9571
0648 1969 4198 5828 6993 8358 9777
0700 2216 4221 5886 7023 8376 9868
1049 2306 4387 5951 7153 8424 9907
1164 2383 4680 5996 7241 8507 9978
1225 2585 4731 6074 7485 8589
1228 2652 4746 6132 7694 8605
1425 2706 4981 6226 7759 8656
1474 2921 5055 6275 7763 8682
1526 2994 5076 6374 7771 8690

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:06/12/22

SWARNALAXMI SERIES Dr No:164
1st Prize Rs.50000/- 859534
2nd Prize Rs.7000/- 72505
3rd Prize Rs.3500/-
15558 26344 37116 37532 48642
59802 61408 72245 83304 94217
4th Prize Rs.200/-
0062 0390 1259 1813 4659 6367 6662
6909 7972 8831
5th Prize Rs.100/-
1791 2181 4757 4785 5404 6285 6371
7655 7830 9452
6th Prize Rs.50/-
0137 1300 2664 4391 5739 7251 8992
0199 1364 2759 4453 5802 7408 8995
0210 1383 2775 4555 5814 7634 9032
0248 1386 2815 4737 5993 7649 9040
0476 1397 2858 4772 6296 7663 9051
0538 1577 2940 4999 6325 7675 9586
0594 1606 2943 5231 6366 7765 9594
0707 1610 3028 5244 6457 7808 9692
0746 1840 3080 5302 6492 8220 9733
0813 1920 3528 5329 6512 8289 9799
0858 1992 3824 5334 6727 8488
0884 2024 4034 5336 6789 8648
0907 2498 4059 5618 6839 8661
1140 2522 4215 5686 6945 8730
1280 2526 4231 5705 7030 8890

DAY - LION SERIES Dr No:23
1st Prize Rs.50000/- 214170
2nd Prize Rs.7000/- 25225
3rd Prize Rs.3500/-
14558 25403 36185 47627 58457
69332 71859 82502 82794 93671
4th Prize Rs.200/-
0249 0484 1819 2145 3920 5551 7404
8666 9147 9701
5th Prize Rs.100/-
0118 3121 5367 5478 5860 6626 7633
8602 8693 9660
6th Prize Rs.50/-
0245 1584 2986 4992 6526 7600 9021
0332 1593 3164 5164 6587 7662 9032
0352 1748 3368 5243 6711 7813 9598
0391 1824 3446 5288 6860 7819 9638
0603 2016 3488 5427 6909 7908 9653
0918 2154 3512 5449 6965 7968 9704
1113 2156 3692 5532 7002 8006 9719
1133 2444 3785 5687 7028 8065 9781
1134 2466 3794 5755 7113 8105 9843
1150 2631 3994 5933 7142 8144 9954
1403 2824 4035 5968 7168 8211
1447 2833 4423 5980 7269 8401
1517 2850 4514 6056 7306 8807
1547 2947 4843 6289 7443 8824
1581 2972 4889 6388 7499 8972

## రాజ్యాంగ నిర్మాతకు రాష్ట్రపతి, ప్రధాని నివాళి



అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా న్యూఢిల్లీలో ఆయన విగ్రహం వద్ద నివాళులర్పించిన రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ప్రధాని మోడీ తదితరులు

**న్యూఢిల్లీ, డిసెంబరు6:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 64వ వర్ధంతిని దేశవ్యాప్తంగా మహా పరినిర్వాన్ దివస్‌గా నిర్వహిస్తున్నారు. ఆయన దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు గుర్తు చేసుకున్నారు. పార్లమెంట్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్, ప్రధాని మోడీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తదితరులు నివాళులు అర్పించారు. మహాపరినిర్వాన్ దివస్ సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు నివాళులర్పించారు.ఆయన లక్షలమందిలో ఆశలుచిగురించేందుకు శ్రమించారు. భారత్‌ఎన్నటికీ మరిచిపోలేని ఆదర్శ ప్రాయమైన రాజ్యాంగాన్ని అందించేందుకు కృషి చేశారు అని ప్రధాని మోడీ ట్విటర్‌లో పేర్కొన్నారు. స్పీకర్ ఓం బిర్లా కూడా అంబేద్కర్‌కు నివాళులర్పిస్తూ ట్వీట్ చేశారు. సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ ఉండేలా ప్రజాస్వామ్య సాధికారతకు అవసరమైన అమూల్య రాజ్యాంగాన్ని అందించారు అని పేర్కొన్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులు కూడా పార్లమెంట్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు సోనియాగాంధీ, మల్లిఖార్జున్ ఖర్గే, అధిర్‌రంజన్ తదితరులు పాల్గొన్నారు.

## 33 వారాల గర్భిణికి అబార్షన్

≫ విచ్ఛిత్తికి హైకోర్టు అనుమతి ఇచ్చింది. బాధిత మహిళతోపాటు ఆమె భర్త, వైద్యుల అభ్యర్థనతో ఢిల్లీ హైకోర్టు మంగళవారం ఈ తీర్పు వెల్లడించింది. ప్రస్తుత గర్భ విచ్ఛిత్తి చట్టం(ఎంటిపి యాక్ట్) ప్రకారం తల్లి, బిడ్డ ఆరోగ్య పరిస్థితి సరిగ్గా లేనపుడు 24 వారాల వరకూ అనుమతి ఉంది. ఆ తర్వాత చట్టం అనుమతించదు. బాధితురాలు, ఆమె కుటుంబసభ్యులతో కలిసి గర్భ విచ్ఛిత్తి కోసం ఓ ఆస్పత్రికి వెళ్లగా వైద్యులు అందుకు నిరాకరించారు. చట్ట పరిమితుల్ని బాధితురాలి కుటుంబసభ్యులకు వివరించారు. దాంతో, వారం రోజుల క్రితం బాధితురాలు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా మంగళవారం తీర్పు వెల్లడించింది. గర్భ విచ్ఛిత్తికి తల్లి సమ్మతి తీసుకొని ఆమె కోరిన విధంగా అది నిర్వహించవచ్చునని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసును విచారించిన జస్టిస్ ప్రతిభా ఎం సింగ్..తీర్పు సందర్భంగా పలు వ్యాఖ్యలు చేశారు. బిడ్డను కనే తల్లికి గర్భ విచ్ఛిత్తి విషయంలో నిర్ణయం తీసుకునే హక్కు ఉంటుందని తెలిపారు. పుట్టబోయే బిడ్డ కూడా గౌరవప్రదంగా జీవించే అవకాశం లేదని భావించినపుడు గర్భవిచ్ఛిత్తికి అనుమతి ఇవ్వవచ్చునని తెలిపారు. గర్భ విచ్ఛిత్తి (గర్భస్రావం) విషయంలో మహిళలకు ఉండే హక్కులపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతన్నదని జస్టిస్ ప్రతిభాసింగ్‌గుర్తుచేశారు. బిడ్డకుజన్మనుఇవ్వాలా..? వద్దా..? అనే విషయంలో నిర్ణయాధికారం తల్లికే ఇవ్వాలని ప్రపంచంలోని పలు దేశాలు భావిస్తున్నాయని, అందులో భారత్ కూడా ఒకటని ఆమె పేర్కొన్నారు.



మంగళవారం హైదరాబాద్‌లో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

## కీలక అసెంబ్లీ?

≫ వనరుల వినియోగం, తద్వారా సంపద సృష్టించుకుని ఆర్థిక వనరులు మెరుగుపరుచుకునే విధానంపై ముఖ్యమంత్రి తనదైన శైలిలో కలెక్టర్లకు వివరించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. పట్టణీకరణ నేపథ్యంలో వచ్చే రెండు దశాబ్దాల నాటి అవసరాలు తీర్చేందుకు ఇప్పటి నుంచే నిర్దిష్టమైన శాశ్వత కార్యాచరణ ప్రణాళికలను అమలు చేసే అంశంపైనా సిఎం కెసిఆర్ సమాలోచనలు జరపనున్నారు.
పాలనాపరమైన విధానాల్లో మార్పులు,అధికార యంత్రాంగం అధికారాలు,బాధ్యతల పెంపుపై కలెక్టర్ల అభిప్రాయాలు తెలుసుకోనున్నారు. కొత్త పంచాయతీరాజ్ చట్టం, కొత్త మున్సిపల్ చట్టాలను నిర్దిష్టంగా అమలు చేసి పౌరసేవలు మరింత విస్తరించే దిశగా ప్రభుత్వం నిర్దేశించుకున్న ప్రణాళికలను కూడాఆ ఈ సందర్భంగా వెల్లడించే అవకాశాలు ఉన్నాయి. ధరణి సమస్యల నివారణకు తీసుకున్న చర్యలు, భూ సమస్యలు లేని రెవెన్యూ విధానం సాధించేందుకు లక్ష్యాలను కూడా వివరించనున్నారు. ఆర్థిక మాంద్యాన్ని అధిగమించే క్రమంలో జిల్లా పరిపాలనాధికారులుగా కలెక్టర్ల పాత్ర,ప్రాధన్యతా రంగాల్లో నిధులు ఖర్చు చేసే క్రమంలో పర్యవేక్షణ,సాగునీటి ప్రాజెక్టులు,డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు, సంక్షేమ ఆశ్రమ పాఠశాలల నిర్మాణాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ నాణ్యతా ప్రమాణాలు పాటించే విధంగా చేయాలన్న అంశంపై కూడా సిఎం కెసిఆర్ కలెక్టర్లతో చర్చించనున్నారు.
సంక్షేమ పథకాల అమలు క్రమంలో ఏ ఒక్క లబ్ధిదారుడు కూడా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఉండేందుకు వందశాతం ఆన్‌లైన్ సేవలను అందించాలని, ఆ దిశగా ప్రభుత్వం ప్రతిపాదించిన విధానాన్ని కలెక్టర్లకు వెల్లడించి మరింత మెరుగైన పౌర సేవలను విస్తరింపజేసే అంశంపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మున్సిపాలిటీ ప్రాంతాల్లో మరో 55 పౌర సేవలను ఆన్‌లైన్ విధానంలోనే అమలు చేస్తూ వచ్చే ఆర్థిక సంవత్సరం మొదలుకొని మీ-సేవ కేంద్రాలను పటిష్టం చేసే కార్యాచరణపైనా ముఖ్యమంత్రి చర్చించనున్నారు. పాలనా వ్యవస్థను మరింత పటిష్టం చేసి అన్ని రంగాలు సమాన స్థాయిలో అభివృద్ధి లక్ష్యాలను చేరుకునేలా కలెక్టర్ల సదస్సు అనంతరం మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో సామాజిక వెనకబాటు తనాన్ని అధిగమించేందుకు బడ్జెట్‌లో ఇవ్వాల్సి న ప్రాధాన్యతలు,ప్రత్యేక నిధుల కేటాయింపులపైనా కలెక్టర్లతో సిఎం కెసిఆర్ చర్చించనున్నారు.

## వైద్య, ఆరోగ్య శాఖలో 1147 పోస్టుల భర్తీ

≫ ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఈ నెల 20 నుంచి స్వీకరించనున్నారు. జనవరి 5 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్టు మెంబర్ సెక్రటరీ ప్రకటనలో పేర్కొన్నారు. 117 జనరల్ సర్జరీ, 111 జనరల్ మెడిసిన్, 155 అనస్థీషియా, 142 గైనకాలజీ, 77 పిడియాట్రిక్ విభాగాల్లో ఉన్న మొత్తం 1147 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను జారీ చేసింది.

## వారం - వర్జ్యం

7-12-2022 బుధవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తి జ్యేష్ఠ
చతుర్దశి ఉ.06-51; కృత్తిక ఉ.10-03
వర్జ్యం తె.03-04 ల 04-46
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. క్రయ-విక్రయాలు సామాన్యంగా వుంటాయి.

**వృషభం:** కుటుంబ బాధ్యతలు తీరుతాయి. వృత్తి విద్యాకోర్సుల్లో చేరతారు.

**మిథునం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. చిరు వ్యాపారులకు యథాతథం.

**కర్కాటకం:** సొంతింటి కల నెరవేరుతుంది. ముఖ్యమైన నిర్ణయం అమలు.

**సింహం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి.

**కన్య:** దేవాలయాలు సందర్శిస్తారు. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

**తుల:** ఆధ్యాత్మిక చింతన అలవడుతుంది. హోల్ సేల్ వ్యాపారులకు స్వల్ప నష్టం.

**వృశ్చికం:** క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది. శత్రువులు మిత్రులవుతారు.

**ధనుస్సు:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. అనాథలకు ఆశ్రయం కల్పిస్తారు.

**మకరం:** కోర్టు వ్యవహారాలు అనుకూలం. సాహిత్య సభల్లో పాల్గొంటారు.

**కుంభం:** వ్యవసాయదారులకు బాగుంటుంది. ఆలోచనలు ఫలించే అవకాశం.

**మీనం:** నూతన వ్యక్తులతో పరిచయం. కళాకారులకు సన్మాన యోగం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## 6,200 కోట్లు

≫ మాట్లాడుతూ భారత దేశంలో వేగంగా అభివృద్ది చెందుతున్న డేటా సెంటర్ మార్కెట్‌లో హైదరాబాద్ ఒకటన్నారు. మానవ భవ ష్యత్తును మరింత మెరుగుపరచడంలో డేటానే కీలక పాత్ర పోషించబోతుందని తెలిపారు. తెలంగాణలో క్యాపిటల్యాండ్ భారీ ఎత్తున పెట్టుబడులు పడుతున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. హైదరాబాద్‌లో రోజురోజుకు డవలప్ అవుతున్న ఐటీ పరిశ్రమ అవసరాలు ఈ డేటా సెంటర్‌తో తీరుతాయన్నారు. ఇతర ఐటీ,ఐటీఈఎస్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల విషయంలోనూ క్యాపిటల్యాండ్‌తో కలిసి తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఆసియా,యూరప్‌లలో ఉన్న 25 డేటా సెంటర్‌లతో గత కొన్ని సంవత్సరాలుగా డేటా సెంటర్ డిజైన్, అభివృద్ధి నిర్వహణలో తాము మిగతా వారి కంటే ఎంతో ముందున్నామని క్యాపిటల్యాండ్ ప్రైవేట్ ఈక్విటీ ఆల్టర్నేటివ్ అసెట్స్, రియల్ అసెట్స్ సీఈఓ పాట్రిక్ బురాక్ తెలిపారు.
ఈ ఎంఒయు కార్య క్రమంలో పరిశ్రమలు,ఐటీ ముఖ్యకార్యదర్శి జయేశ్ రంజన్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పార్లమెంటు

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** పార్లమెంటు శీతాకాలసమావేశాలు బుధవారంనుంచి ప్రారంభం అవుతుండటంతో విపక్షాలు అస్త్రశస్త్రాలు సిద్ధంచేసుకుంటున్నాయి. కాంగ్రెస్ పార్టీ అయితే ఎన్నికల కమిషనర్ నియామకాలపైనే చర్చకు జరపాలని పార్లమెంటులో అధికారపక్షాన్ని నిలదీయాలని చూస్తోంది. మరోపక్క అధికారపక్షం కూడా ఇటీవల దేశంలో చోటుచేసుకున్న పరిణామాలు, విపక్షాల వైఖరి ప్రతిపక్షాలు అనుసరించిన విధానాలతో ఉక్కిరిబిక్కిరిచేయాలనిచూస్తోంది. మొత్తంగాచూస్తే శీతాకాలసమావేశాల్లో 16 బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదింపచేసుకోవాలని అధికారపక్షం చూస్తోంది. అంతేకాకుండా గతంలో ప్రవేశపెట్టిన బిల్లులు దిగువసభలో ఆమోదం పొంది ఎగువసభలో నిలిచి పార్లమెంటరీ స్థాయి సంఘాలకు వెళ్లిన వాటిని కూడా ప్రవేశ పెట్టి ఆమోదింపచేయాలని అధికారపక్షం చూస్తోంది. అన్నింటికంటే కీలకమైన ట్రేడ్‌మార్క్ 2022 బిల్లు ఈ సమావేశాల్లోనే ముందుకువస్తోంది. జిఐ చట్టాన్ని అంటే జియోగ్రాఫికల్ ఇండికేషన్స్ ఆఫ్ గూడ్స్‌బిల్ 2022కు సవరణలు తీసుకు వచ్చేందుకునిర్ణయించింది. వీటితోపాటే మరికొన్ని బిల్లులు సభముందుకు వస్తున్నాయి. కీలకమైన జిఐ బిల్లుఆ, ట్రేడ్ మార్క్ సవరణ బిల్లులేకాకుండా బహుళరాష్ట్రాల సహకార సొసైటీల సవరణబిల్లు, కళాక్షేత్ర ఫౌండేషన్ సవరణబిల్లు, కంటోన్మెంట్ బిల్లు, పాతగ్రాంట్‌క్రమబద్దీకరణబిల్లు, జాతీయ దంతవైద్య కమిషన్ బిల్లు, నేషనల్ నర్సింగ్, మిడ్‌వైఫరీ బిల్లు,ఈశాన్య జలాలనిర్వహణ అథారిటీబిల్లు, కోస్తాతీరంలో అక్వాకల్చర్ అథారిటీ సవరణ బిల్లులుకూడా ప్రవేశపెడుతోంది.



ప్రారంభానికి ముస్తాబైన కలెక్టర్ కార్యాలయ సముదాయం

# నేడు సిఎం కెసిఆర్ జగిత్యాల రాక

## జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయం ప్రారంభం మెడికల్ కళాశాల భవనానికి భూమి పూజ

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు బుధవారం జగిత్యాలలో సుడిగాలి పర్యాటన చేయనున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని కరీంనగర్ రోడ్డులోగల దరూర్ క్యాంపులో నిర్మించిన జిల్లా కాలెక్టర్ కార్యాలయ సముదాయ భవనాన్ని ప్రారంభిం చడంతోపాటు, దరూర్ క్యాంపులో నిర్మించిన టిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. అలాగే దరూర్ క్యాంపులో నిర్మించనున్న మెడికల్ కళాశాల భవనానికి భూమి పూజ చేయనున్నారు. అనంతరం జగిత్యాల అర్బన్ మండలంలోని మోతె రోడ్డులో 40 ఎకరాల్లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగసభకు హాజరు కానున్నారు.

**సిఎం కెసిఆర్ పర్యటన వివరాలు..**

మధ్యాహ్నం 12 గంటలకు వ్యవసాయ క్షేత్రం ఎర్రవెల్లి నుండి హెలికాప్టర్ ద్వారా పర్యటన ప్రారంభం.

12.30 గంటలకు జగిత్యాల కలెక్టరేట్ కార్యాలయ సముదాయం పక్కన ఉన్న హెలిప్యాడ్‌కు చేరిక.

12.35కు హెలికాప్టర్‌లో జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయానికి రాక

12.40కి టిఆర్ఎస్ పార్టీ జిల్లా నూతన భవనాన్ని ప్రారంభిస్తారు.

12.55కు టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి ప్రయాణం

1.00కు దరూర్ క్యాంపులో ఏర్పాటు చేస్తున్న మెడికల్ కళశాలకు భూమి పూజ

1.15కు నూతనంగా నిర్మించిన జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయ భవనాన్ని ప్రారంభిస్తారు.

3.00 గంటలకు కలెక్టర్ కార్యాలయ సమాదాయ భవనం నుండి ప్రయాణం

3.10కి మోతె గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారు.

4.00లకు బహిరంగ సభ స్థలం నుండి బయలుదేరుతారు.

4.10కి సమీకృత జిల్లా కార్యాలయం భవనం సమీపంలో ఉన్న హెలిప్యాడ్ వద్దకు రాక

4.15కు హెలికాప్టర్‌లో జగిత్యాల నుండి తిరుగుప్రయాణం

4.45కు ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రానికి చేరుకుంటారు.

# శ్రీచైతన్య విద్యార్థికి కరాటేలో బంగారు పతకం



**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాత వార్త:** బంగారు పతకాలు తయారయ్యేది బంగారంతో కాదు.. నిరంతరమైన కృషి పట్టుదలతోనూ తయారవుతాయి అన్ని నానుడిని నిజం చేస్తూ శ్రీచైతన్య స్కూల్ సేలం తమిళనాడు బ్రాంచి యొక్క విద్యార్థి యశ్వంత్ శ్రీలంకలో నవంబర్ 2022లో జరిగిన సౌత్ ఆసియన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో అండర్ 6కాండెట్ జూనియర్ కేటగిరిలో బంగారు పతకం సాధించాడు. ఈ పోటీల్లో పాల్గొన్న మిగిలిన శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ మరియు భూటాన్‌ల నుంచి వచ్చిన పోటీదారులను అధిగమించి ఈ బంగారు పతకాన్ని సాధించాడు. శ్రీచైతన్య స్కూల్ డైరక్టర్ సీమ మాట్లాడుతూ తమ స్కూల్‌లోని పిల్లలు ఒక్క అకడమిక్స్‌లో మాత్రమే కాక క్రీడల్లోనూ మరియు ఇతర అన్ని రంగాల్లో కూడా రాణిస్తున్నారని తెలిపారు. యశ్వంత్ మరియు అతని తల్లిదండ్రులను శ్రీచైతన్య వ్యవస్థాపక చైర్మన్ బీఎస్‌రావు సన్మానించి అభినందించారు.

# సివిల్స్ మెయిన్స్ ఫలితాలు విడుదల

## 2,592 మంది ఇంటర్వ్యూలకు అర్హత

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** దేశంలో అత్యున్నత స్థాయి ఉద్యోగాలైన ఐఏఎస్, ఐపీఎస్ వంటి సివిల్ సర్వీసెస్ ఉద్యోగాల భర్తీ కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్‌సీ) నిర్వహించిన సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షా ఫలితాలు వెలువడ్డాయి. ఫలితాలను యూపీఎస్‌సీ మంగళవారం విడుదల చేసింది. మెయిన్స్ ద్వారా ఇంటర్వ్యూలకు 2592 మంది ఎంపికయ్యారు. దేశ వ్యాప్తంగా సెప్టెంబర్ 16 నుంచి 25 వరకు మెయిన్స్ పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన దాదాపు 15 వేల మంది దేశ వ్యాప్తంగా మెయిన్స్ పరీక్షలకు హాజరయ్యారు. వారిలో తెలుగు రాష్ట్రాల నుంచి 700 మంది ఉన్నారు. మెయిన్స్ పరీక్ష రాసిన వారిలో ఒక పోస్టుకు 1 నిష్పత్తి 2.5గా ఇంటర్వ్యూల్యకు ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 100 మంది ఇంటర్వ్యూకు వెళ్లనున్నారు. దేశవ్యాప్తంగా 1044 సివిల్ సర్వీసెస్ పోస్టులు భర్తీ చేయడానికి యూపీఎస్‌సీ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. మెయిన్స్‌లో అర్హత సాధించిన 2592 మందికి జనవరి రెండో వారంలో ఇంటర్వ్యూలను నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అర్హత సాధించిన అభ్యర్థులు ఈ నెల 8 నుంచి 14 వరకు డిటెయిల్డ్ అప్లికేషన్ ఫారమ్-2నను పూర్తి చేయాలని యూపీఎస్‌సీ సూచించింది.

# చెత్తపై ఇల్లెందు చైర్మన్ సమరశంఖం

- మాటలతో కాకుండా చేతలతో అవగాహన కల్పిస్తున్న దమ్మాలపాటి
- రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా పనితీరు
- వార్డుల్లో చెత్త ఎత్తుతూ.. సేకరిస్తూ.. వాహనాన్ని నడుపుతూ.. పారిశుద్ధ్య కార్మికుడి అవతారమెత్తిన చైర్మన్
- చైర్మన్‌కు ఏమాత్రం తీసిపోకుండా కమిషనర్ ముందడుగు



స్వయంగా చెత్తను ఎత్తుతున్న చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, కమిషనర్ అంకుశ్‌షావలి

**ఇల్లెందు టౌన్, ప్రభావార్త:** 'ప్రార్థించే పెదవుల కన్నా.. సాయం చేసే చేతులు మిన్న' అన్న నానుడి.. మాటలు చెప్పడం కాదు చేతల్లో చేసి చూపించాలి అనే మాటలకు.. అవగాహన కల్పించడమే కాకుండా ఆచరణలో చేసి చూపించాలనే దృఢ నిశ్చయంతో ఇల్లెందు పురపాలకాన్ని రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే నెం.1 మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు. ఇప్పటికే ఇల్లెందు పురపాలకం మూడు దఫాలుగా ఉత్తమ మున్సిపాలిటీగా అవార్డులను అందుకోవడంతోపాటు జాతీయ స్థాయిలో ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులో 18వ స్థానంలో నిలిచిన విషయం అందరికీ తెలిసిందే..అదే స్ఫూర్తితో అదే అకుంటిత దీక్షతో స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే ఇల్లెందు మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలనే ఆశయంతో స్వయంగా ఇల్లెందు మున్సిపల్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, మున్సిపల్ కమిషనర్ పురవీధుల్లో, ప్రధాన రహదారుల్లో అనునిత్యం పారిశుధ్య కార్మికులకు ఏ మాత్రం తీసిపోకుండా వారితోపాటు వార్డులోని చెత్తను ఎత్తుతూ.. ఇళ్ల నుంచి చెత్తను సేక రిస్తూ.. చెత్త వాహనాన్ని నడుపుతూ చెత్తను స్వయంగా మున్సిపల్ చెత్త వాహనాల్లో వేయడం చెప్పుకోదగ్గ విషయమనే చెప్పొచ్చు.

స్వయంగా ఇల్లెందు ప్రథమ పౌరుడు, మున్సిపల్ చైర్మన్ ఉదయాన్నే వార్డుల్లో పర్యటిస్తూ స్వయంగా ఇళ్ల ముందుకు నేరుగా చెత్త వాహనాన్ని నడుపుతూ వార్డుల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడంతోపాటు ప్రధాన రహదారులు, దుకాణాల ఎదుట పడిఉన్న చెత్తను స్వయంగా తానే తీసి చెత్తబుట్టల్లో వేస్తుండటంతో అవగాహన ఏమో కానీ నేరుగా ప్రజలకు తమ విధులను, బాధ్యతలను చెప్పకనే చెబుతుండటం పట్ల ప్రజలను సైతం ఆలోచింప చేస్తుందనే చెప్పొచ్చు.

ఇప్పటికే ప్రతి వార్డుతోపాటు, ప్రధాన రహదారులకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించిన నేపథ్యంలో ఇక తడి, పొడి చెత్త సేకరణతో పాటు జీరో వేస్టేజ్ పురపాలకంగా తీర్చిదిద్దాలనే సదుద్దేశం పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన చెత్తరహిత పురపాలకంగా అందించాలన్న ధ్యేయంగా నిత్యం పారిశుధ్య కార్మికులతో ముందుకు సాగుతూ ఆ కార్మికులతో సమానంగా డ్రెస్‌కోడ్‌తో విధుల్లో పాల్గొంటుండటంతో ప్రజల్లో తడి, పొడి చెత్తపై బలమైన చైతన్యాన్నే తీసుకొస్తున్నారనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఇదే పద్ధతిలో ఇల్లెందు పురపాలక ప్రజలు సైతం పాలకులకు, పురపాలక సిబ్బందికి చేయూత నందిస్తే ఇల్లెందులో జీరో వేస్టేజ్‌తోపాటు, చెత్త అనేదే కనుమరగయ్యే అవకాశం లేకపోలేదు. గత 20 రోజులుగా నిత్యం వార్డుల్లో పర్యటిస్తూ మున్సిపల్ చైర్మన్, కమిషనర్ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా చేస్తున్న పనుల తీరుతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పురపాలక పాలకులు, అధికారులకు ఆదర్శంగా నిలుస్తుండటంతోపాటు మార్గదర్శకులుగా నిలుస్తున్నారనే మాటలు బహిరంగంగా వినబడుతున్నాయి. ఏదో ఒకరోజు, లేదా రెండు రోజులు మాత్రమే కార్యక్రమ ప్రారంభాల్లో పాల్గొని అనంతరం చేతులు దులుపుకునే పాలకులకు ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు ఒక రోల్‌మోడల్‌గా నిలుస్తారని పుర ప్రజలు పేర్కొంటున్నారు.

ఏది ఏమైనా ఇల్లెందు పురపాలకానికి స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అగ్రస్థానంలో నిలవాలంటే పాలకులు, పురపాలక సిబ్బంది మాత్రమే కాకుండా సంపూర్ణ సహకారాలు ప్రజలు అందిస్తేనే అది సాధ్యమవుతుందని చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, కమిషనర్ అంకుశ్‌షావలి పేర్కొంటున్నారు.

# పార్లమెంటు సమావేశాల నిర్వహణపై అఖిలపక్ష భేటీ

- హాజరైన కేంద్రమంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, ప్రహ్లాద్‌జోషి, కాంగ్రెస్ నేత అధీర్‌రంజన్ తదితరులు



**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** బుధవారం నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరగనున్న నేపథ్యంలో మంగళవారం కేంద్ర ప్రభుత్వం అఃఖలపక్ష సమావేశం నిర్వహించింది. పార్లమెంట్ లైబ్రరీ భవన్‌లో ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశానికి ప్రధాని మోడీ హాజరు కాలేదు. రక్షణశాఖమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, పార్ల మెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషి, కాంగ్రెస్ నేత అధీర్ రంజన్‌చౌధురి, టిఎంసి నేత డెరెక్ ఒబ్రెయిన్, డిఎంకె ఎంపి టిఆర్ బాలు, ఇంకా ఇతర పార్టీల నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. డిసెంబర్ 29 వరకు జరిగే ఈ సమావేశాల్లో పార్లమెంట్‌లో 16 బిల్లుల్ని కేంద్రం ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ శీతాకాల సమావేశాల్లో మొత్తం 17 రోజులపాటు కార్యకలాపాలు జరగనున్నాయి. రాజ్యాంగ సంస్థలను మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం బలహీనపరుస్తోందని ఆరోపిస్తున్న కాంగ్రెస్..పలు అంశాలపై అధికార పక్షాన్ని నిలదీసేందుకు సిద్ధమవుతోంది. దేశ ఆర్థిక పరిస్థితి, ధరల పెరుగుదల, భారత్, చైనా సరిహద్దుల్లో ఇరు దేశాల సైన్యం మధ్య నెలకొన్న ప్రతిష్టంభనలాంటి అంశాలపై కేంద్రాన్ని కాంగ్రెస్‌తోపాటు ప్రతిపక్షాలు నిలదీయనున్నట్లు భావిస్తున్నారు. అఃఖలపక్ష సమావేశం అనంతరం కాంగ్రెస్ నేత అధీర్‌రంజన్ మీడియాతో మాట్లాడ్తూ..దేశం ముందు అనేక సమస్యలున్నాయి. నిరు ద్యోగం, ధరల పెరుగుదలలాంటి అంశాలపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాల్సి ఉన్నదన్నారు, ప్రతిపక్షాలకు సరైన సమాధానాలివ్వడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమవుతోందని ఆయన అన్నారు. సమస్యలపై చర్చకు తాము డిమాండ్ చేస్తామని ఆయన తెలిపారు. కాశ్మీరీ పండిట్ల హత్యలపైనా కేంద్రం సమాధానమివ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

# 29న యాదాద్రి క్షేత్రానికి రాష్ట్రపతి రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 6:** రాష్ట్రంలో ప్రఖ్యాతి గాంచిన శ్రీయాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శనానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 29న రానున్నారు. రాష్ట్రపతి పర్యటన ఖరారైనందున రాష్ట్ర ప్రభుత్వం తగు ఏర్పాట్లపై యోచిస్తోంది. పూర్వం ఈ క్షేత్రాన్ని నలుగురు రాష్ట్రపతులు సందర్శించారు. ప్రస్తుతం ఆమె రాకతో ఈ క్షేత్రానికి వచ్చిన 5వ రాష్ట్రపతిగా ముర్ము నిలవనున్నారు. ముర్ము కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తూ... ఏర్పాట్లను ముమ్మరం చేసేందుకు ప్రభుత్వం కసరత్తులు చేస్తుంది. రాష్ట్రపతి రాకతో యాదాద్రి పుణ్యక్షేత్రం విశిష్టత, ఖ్యాతిని నలుదిశలా వ్యాప్తింపచేస్తుందని యాదాద్రి దేవాలయ అభివృద్ధి వైఎస్ చైర్మన్ కిషన్‌రావు తెలిపారు. మొదటి, రెండవ రాష్ట్రపతులు స్వర్గీయ డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, డాక్టర్ శంకర్ దయాళ్‌శర్మ, ప్రణబ్ ముఖర్జీ సందర్శించి ఈ క్షేత్ర ఖ్యాతిని మరింత పెంచారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఈ క్షేత్రాభివృద్ధి పనులకు ముందస్తుగా 2015 జూలై 5న అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ విస్తరణకు పూర్వం నాటి పంచనారసింహుల ఆలయాన్ని సందర్శించి దైవదర్శనం చేసుకున్నారు. సిఎం కెసిఆర్ ఈ క్షేత్రాభివృద్ధి గూర్చి వివరించి, రూపొందనున్న దేవాలయం నమూనాలు చూపించి, కితాబు పొందారు.


**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II**
**AT : TRIVENI COMPLEX, 1ST FLOOR, ABIDS, HYDERABAD**

OA No. 441 of 2022

Between :
HDFC Bank Ltd ...Applicant
AND
Mrs. Kousar Jahan Begum & Ors ... Defendant/s

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
1.Mrs. Kousar Jahan Begum, R/o. H. No 5-9-59/1, Flat No.1203, 12th Floor, Minar Apts., Deccan Towers, Beside Tibarumal Jewellers Basheerbagh, Hyderabad - 500001
Also at: Mrs. Kousar Jahan Begum, R/o. H No. 4-3-183, Ananthagiri Road, Vikarabad District - 501101 (Defendant No.1)
2. Mr. Aslam Feroz, R/o. H. No 5-9-59/1, Flat No.1203, 12th Floor, Minar Apts., Deccan Towers, Beside Tibarumal Jewellers, Basheerbagh, Hyderabad - 500001
Also at: Mr. Aslam Feroz, R/o. H No. 4-3-183, Ananthagiri Road, Vikarabad District - 501101 (Defendant No.2) ...Defendant/s

Please take the summons in the above O.A. No. 441/2022 filed by the applicant for recovery of money of Rs.33,84,500.39/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily newspaper and posted the matter to 09/01/2023.

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such specified by application under serial number 3A of the original application, pending hearing and disposal of the application for the attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(V) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on 09/01/2023 at 10.30 a.m. at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take Notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this day 23rd of November, 2022.
(By order of the Court)

Signature of the Officer Authorised to issue Summons


# రాష్ట్రంలో సమతుల్యమైన అభివృద్ధి, సంక్షేమం

## ముక్తిఘాట్‌ను ప్రారంభించిన మంత్రి కెటిఆర్





సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్ చిత్రంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), డిసెంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సమతుల్యమైన అభివృద్ధి, సంక్షేమం జోడిఎద్దుల మాదిరిగా అమలు చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్ ఫతుర్లగూడాలో మంగళవారం రూ.55కోట్ల వ్యయంతో చేపట్టిన ఎస్ఎన్‌డిపి ద్వారా బండ్లగూడ చెరువు నుండి నాగోల్ చెరువు వరకు రూ.7.26కోట్లతో నాలా, ఫతుల్లగూడ సెంట్రల్ గ్రౌండ్‌వాటర్ మహవీర్‌హరణి వనస్థలి నేషనల్ పార్కు మీదుగా పిర్జాదీగూడ వరకు రూ.26.50కోట్ల వ్యయంతో చేపట్టిన పీర్జాదీగూడ లింక్‌రోడ్డు, రూ.84లక్షల వ్యయంతో పెంపుడు జంతువుల స్మశానవాటిక, రూ.16.25కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన హిందూ, క్రిస్టియన్, ముస్లిం స్మశానవాటికలు, వనస్థలిపురంలో స్విమ్మింగ్‌పూల్‌ను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అధ్యక్షతన మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ పేదల ముఖాల్లో చిరునవ్వు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వ పథకాలు అందేలా సంక్షేమ కార్యక్రమాలకు రూపకల్పన చేశామన్నారు. కల్యాణలక్ష్మి, ఆసరాపథకం, కేసీఆర్ కిట్ వంద రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ అన్నారు. అభివృద్ధి కొత్త నమూనాను ఆవిష్కరిస్తూ పట్టణ, పల్లె అభివృద్ధి, పరిశ్రమలు, పర్యావరణం, వ్యవసాయం, ఐటీ సమతుల్యమైన కొత్త ఇంటిగ్రేటెడ్ హెలిస్టిక్ మోడల్‌ను భారతదేశం ముందు ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రవేశపెట్టిందన్నారు. బతికి ఉనన్ని రోజులు కులం, మతం, భాష, ప్రాంతం పేరుమీద కొట్టుకూనే ఉంటామన్న కేటీఆర్ చివరకు చనిపోయిన తర్వాత మంచిగుండాలనే చెప్పి హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మతాల ఆచారాలు, ధర్మాలకు అనుగుణంగా శ్మశానవాటిక ఏర్పాటు చేశామన్నారు. ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఆటోనగర్ ఖాళీ స్థలంలో ఫ్లవర్ గార్డెన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఫతుల్లగుడలో హిందూ, క్రిస్టియన్ స్మశాన వాటిక, ముస్లిం ఖబర్స్తాన్‌లో విదేశాలలో ఉన్న బంధువులు కూడా అంతిమ దహన సంస్కారాలు ఇక్కడ నుండే తిలకించేందుకు వెసులుబాటు ఉందన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా పెంపుడు కుక్కల స్మశాన వాటిక ఏర్పాటు చేయడం గర్వంగా ఉందన్నారు.

# ప్రజల సమస్యలపై పోరాటం చేస్తున్నా

- ఒక్క అవకాశం బిజెపికి ఇవ్వండి
- మోడీ ఆదేశాల మేరకే ఈ పాదయాత్ర
- కెసిఆర్ కుటుంబం విదేశాల్లోనూ పెట్టుబడులు పెట్టింది
- 9వ రోజు మామడ మండలంలో కొనసాగిన బండి సంజయ్ పాదయాత్ర



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** 9వ రోజు ప్రజాసంగ్రామ యాత్రలో భాగంగా మంగళవారం రోజు మామడ మండలంలోని దిమ్మదుర్తి, రాజురా గేట్, ఇక్బాల్‌పూర్ మీదుగా ఖానాపూర్ వరకు పాదయాత్ర కొనసాగింది. దిమ్మదుర్తిలో ప్రజలు బండి సంజయ్‌కు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులు, పూలవర్షం కురిపించారు. ఇక్కడ బండిసంజయ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రజలు, రైతన్నల సమస్యలను, తెలుసుకుంటూ పాదయాత్ర ముందుకు సాగింది. మీ సమస్యలు పరిష్కరిస్తామని భరోసాను కల్పించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. హైదరాబాద్, బెంగుళూరు డ్రగ్స్ కేసును రీ ఓపెన్ చేయాల్సిందేనని, డ్రగ్స్ దందాలో కేసీఆర్ కుటుంబం మొత్తానికి లింకు ఉందన్నారు. దోషులను సిబిఐ త్వరలో పట్టుకుంటారన్నారు. సీబీఐ విచారణకు కేసీఆర్ బిడ్డ నిరాకరిస్తుందని, కవితను అరెస్ట్ చేస్తారేమోనని భయం పట్టుకుందన్నారు. అందుకే విచారణకు వెళ్లకుండా కొత్త డ్రామాలకు కేసీఆర్ స్కెచ్ వేస్తున్నాడన్నారు. కేసీఆర్ బిడ్డను అరెస్ట్ చేస్తే మీరెందుకు ధర్నాలు చేయాలే అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని బీజేపీ కూల్చే ప్రయత్నం చేస్తుందని ప్రధాని నరేంద్రమోడీపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై బండి సంజయ్ మండిపడ్డారు. ... కేంద్ర ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వాన్ని కూల్చాలని చూస్తోందా? కేసీఆర్ ఎం మాట్లాడుతున్నాడో ఆయనకే తెలియడం లేదన్నారు. కేసీఆర్ బిడ్డ సారా దందా చేసిందని, లక్ష కోట్లు పెట్టి ఢిల్లీకి పోయి దొంగసారా దందా చేశారన్నారు. దొంగ దందాలు చేసిన వాళ్లని జైల్లో పెట్టాలా వద్దా అని మండిపడ్డారు. దమ్ముంటే డ్రగ్స్, క్యాసినో, లిక్కర్ దందాల్లో విచారణకు హాజరై తమ నిజాయితీ ఏంటో నిరూపించుకోవాలని అన్నారు. కేసీఆర్ అవినీతి, అరాచకాలు, మంత్రి, టీఆర్ఎస్ నాయకుల భూ కబ్జాలను బయటపెట్టి జైలుకు పంపుతామన్నారు. కేసీఆర్ పాలనలో దళితుల పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారైందన్నారు. హామీలిస్తూ మోసాలకు పాల్పడుతున్నాడని పేర్కొన్నారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానన్న హామీ ఏమైందని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానన్న మాట ఏమైందని కేసీఆర్‌పై విరుచుకుపడ్డారు. హుజురాబాద్ ఎలక్షన్‌ల కోసం దళితబంధు తీసుకువచ్చిన మహా మోసగాడు కేసీఆర్ అని అన్నారు. బాబాసాహెబ్ రచించి అంబేద్కర్ రాజ్యాంగాన్ని కేసీఆర్ మారుస్తామని అంటుంటే బిజెపి తప్ప ఎవరూ ఏమీ చప్పుడు చేయలేదన్నారు. 12 మంది ఎస్సీ ఎంపీలను కేంద్ర మంత్రులుగా చేసిన ఘనత భారతీయ జనతా పార్టీదేనని అన్నారు. ఎస్సీ ముద్దుబిడ్డ రామ్‌నాథ్ కోవింద్‌ను రాష్ట్రపతిగా చేసిన ఘనత బిజెపిదేనని, ఇంతమంది ఎస్సీలను గౌరవప్రదమైన స్థానంలో ఉంచిన బిజెపి దళిత వ్యతిరేకా ? అని ప్రశ్నించారు. నేను తంబాకు తింటానని పచ్చి అబద్దాలు చెప్పినవ్ కదా, నేను నా శరీరంలోని ఏభాగం నుండైనా పరీక్షలకు ఇచ్చేస్తా.. మరి నీకు రక్త, వెంట్రుక నమూనాలు ఇచ్చే దమ్ముందా అని సవాల్ విసిరారు. జీ 20 నిర్వహణ సమావేశానికి కేసీఆర్ వెళ్లకపోవడం సిగ్గుచేటన్నారు. దేశంలోని అన్ని పార్టీలు, అందరూ సీఎంలు వెళ్లినా కేసీఆర్ ఎందుకు వెళ్లలేదో సమాధానమివ్వాలన్నారు. అంబేద్కర్ జయంతి, వర్ధంతిలకు హాజరుకాని మూర్ఖుడు కేసీఆర్ అని ఫైర్ అయ్యారు. కేసీఆర్ కొడుకు ట్విట్టర్ టిల్లు డ్రగ్స్ వాడుతాడని, తన బండారం భయటపడుతుందని డ్రగ్స్ కేసులను మూసివేయించారని అన్నారు. తక్షణమే ఆ కేసులను రీ ఓపెన్ చేయించి విచారణ చేపట్టాని దర్యాప్తు సంస్థలను కోరారు. అంబేద్కర్ జయంతిన, వర్ధంతిలకు టీఆర్ఎస్ పార్టీ ఒక గంట సమయం కూడా కేటాయించలేదన్నారు. అంబేద్కర్ చరిత్రను తెలియజేయాల్సిన అవసరం మనపై ఉందన్నారు. మోడీ ప్రధాని అయ్యాకే పేదోళ్లకు న్యాయం జరుగుతుందన్నారు. పార్లమెంట్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టింది బీజేపీ పార్టీయే నని అన్నారకు. ఎంతోమంది ఎస్సీలను గవర్నర్లుగా, ముఖ్యమంత్రులుగా చేసిన ఘనత బిజెపిదేనని అన్నారు. జీ20 దేశాల్లో భారతదేశానికి అధ్యక్షత వహించే అవకాశం రావడం మనందరికి గర్వకారణమన్నారు. జీ20 సదస్సులో అందరి సూచనలను తీసుకునేందుకు అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను, పార్టీ అధ్యక్షులను మోదీ ఆహ్వానిస్తే కేసీఆర్ ఎందుకు గైర్హాజరయ్యారన్నారు. 1400 మంది ఆత్మబలిదానాలతోనే ఈ రోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. కేసీఆర్ పాలనలో రైతులు, నిరుద్యోగులు, పేదోళ్ల ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి పైసలు లేవు కాని దండుకోవడానికి మాత్రం పైసలు ఉన్నాయని ఎద్దేవచేశారు. లంగ దందాలు, దొంగ దందాలు చేస్తే ఊరుకుంటామా? అవినీతిపరులు జైలుకు వెల్లక తప్పదన్నారు. మునుగోడులో దొంగ ఓట్లు రాయించుకుని టీఆర్ఎస్ గెలిచింది. అది గెలుపే కాదు, పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లుకు బిజెపి మద్దతు ఇచ్చినందుకే ఈ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఈ పాదయాత్రలో ఎంపి సోయంబాపురావు, బండి సంజయ్ పాదయాత్ర ప్రముఖ్‌డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి, బీసీ, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆలె భాస్కర్, గీతా మూర్తి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు భాష, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి, నాయకులు దరువుల ఎల్లన్న, రావుల రాంనాథ్, అయ్యన్నగారి భూమయ్య, అప్పాల గణేష్ చక్రవర్తి, డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


**FORM NO. 3**
**[See Regulations-I5 (1)(a)]/16(3)**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT-II)**
**1st Floor, Triveni Complex, Abids, Hyderabad**
**Case No. OA(TA). 5 OF 2021**

Summons under sub section (4) of section 19 of the Act, read with sub rule(2A) of rule 5 of the Debt Recovery Tribunal(Procedure) Rules 1993.

Union Bank of India
MG Road Branch .......Applicant Bank
VS
M/s. YINSOL & 3 Others ...Defendant

Between
UNION BANK OF INDIA (Erst. While Corporation Bank) M G Road Branch, Rep. by GPA. Holder, Sri. P Venkata Atmaram, Aged 56 Years S/o. PS. Narayana, Occ. AGM, R/o. Hyderabad .... Applicant Bank
AND
1. M/s. YINSOL (Borrower), Rep. by its Partner G Suryanarayana S/o. G. Dhanumjaya Rao, Aged 38 Years & Occ. Business, 4th Floor, Doyan Galaxy, Srinagar Colony, Hyderabad - 500 073. TS.
2. G. Suryanarayana (Partner) S/o. G Dhanumjaya Rao, Aged 38 Years & Occ. Business, D. No.9-85/2, 1st Cross, 6th Lane, Sri Ramnagar, Eluru, West Godavari (Dist.) AP - 534 003
3. Smt. Akkineni Saroja D/o. A Ranga Rao, Aged 35 Years, Occ. Business, R/o.6th Road, Sri Ramnagar, Eluru, West Godavari (Dist.) AP-534 003
4. Smt. P Mounika D/o. V Narayana, Aged 27 Years, R/o. 4-80, Sri Ramnagar, Bahadurpally, K V Ranga Reddy (Dist.). TS -500 043 ...Defendants

SUMMONS

WHEREAS, OA (TA). 5 / 2021 was listed before Hon'ble Registrar/PO on 30/11/2022 (Date of filing/Last date of Hearing).
WHEREAS this Hon'ble Tribunal it pleased to issue Summons/ Notice on the said Application under Section 19(4) of the Act.(0A) filed against you for Recovery of debts. of Rs.24,78,505.39 Paisa (Application along with Copies of documents etc. Annexed)
In accordance with sub section (4) of section 19 of the Act. you, the defendants are directed as Under.
(i) to show cause within Thirty days of the Service of Summons as to why relief prayed for Should not be granted.
(ii) to disclose particulars of Properties or assets other than properties and assets specified by the applicant under serial Number 3A of the Original Application.
(iii) you are Restrained from dealing with or disposing of Secured Assets or such other Assets and properties disclosed under Serial Number 3A of the Original Application, pending hearing and disposal of the Application for attachment of Properties.
(iv) you shall not transfer by way of Sale, Lease or Otherwise, except in the Ordinary Course of his business of the assets over which Security interest is Created and/ or other Assets and Properties specified or disclosed under serial Number 3A of the Original Application without the prior approval of the Tribunal.
(v) you shall be liable to account for the Sale Proceeds realised by Sale of Secured Assets or other assets and properties in the ordinary Course of business and deposit such Sale proceeds in the Account maintained with the bank or financial institutions holding Security Interest over such Assets.
You are also directed to file the Written Statement with a Copy thereof furnished to the Applicant and to appear before PO/Registrar on 9/12/2022 at 10.30 AM. failing which the Application shall be heard and decided in your Absence.
Given under my hand and the Seal of this Tribunal On this date 30/11/2022

Order by Registrar
Counsel For the Petitioner/ Applicant Bank
Dr. Shaik Faheemullah, M.Com., M.A., LL.B., Ph.D (Osm), ADVOCATE,
Hyd. Office: 10.2.347/B/13, Asif Nagar, Hyderabad-28, Cell No.9703957861

వార్త

లోకజ్ఞానంతో కూడిన అనుభవమే అదృష్టం.

–జాన్ లాసెటర్

–మాథ్యూ గ్రీన్

# అరుదైన వృక్షసంపదను కాపాడుకోలేమా?

ఎన్ని చట్టాలు చేసినా, ఎంత మంది అధికారులను నియమించినా, మరెన్ని సార్లు హెచ్చరించినా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎర్రచందనం తరలిపోతూనే ఉంది. పట్టుబడిన స్మగ్లర్లపై కేసులు నమోదు చేస్తూనే ఉన్నారు. జైళ్లకు పంపుతున్నారు. కొన్ని సందర్భాల్లో కాల్పులకు కూడా వెనుకాడడం లేదు. అయినా ఇవేమీ ఈ స్మగ్లింగ్‌ను ఆపలేకపోతున్నాయి. అరుదైన ఎర్రచందనం, వృక్ష సంపదను కాపాడేందుకు ఏకంగా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. అవసరమైన హంగులు కొన్ని కల్పించారు. ప్రాణాలకు తెగించి ఆ సిబ్బంది రాత్రింబవళ్లు శక్తిమేరకు కృషి చేస్తూనే ఉన్నారు. ఏకంగా పదుల సంఖ్యలో స్మగ్లర్లు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది చేతిలో మరణించినా ఏమాత్రం వెరవడం లేదు. అప్పుడప్పుడు తాత్కాలికంగా ఇది ఆగినట్లు కన్పించినా ఇటీవలదాడుల్లో బయటపడుతున్న ఎర్రచందనం దుంగలు, పట్టుబడుతున్న స్మగ్లర్లు ఈ విషయం చెప్పకనే చెబుతున్నాయి. కొన్ని సందర్భాల్లో స్మగ్లర్ల వద్ద తుపాకులు లాంటి మారణాయుధాలు కూడా అధికారులు స్వాధీనం చేసుకుంటున్నారు. గతవారంలో చిత్తూరు జిల్లాలో పోలీసులు పటిష్టమైన వలపన్ని వెంటాడి కీలకమైన ఇద్దరు స్మగ్లర్లను పట్టుకోవడంతోపాటు వాహనాలు, కోట్లాది విలువైన ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. పాత్రధారులే తప్ప సూత్రధారులను పట్టుకోలేకపోతున్నారు. కూలికోసం వచ్చి ఎర్రచందనం చెట్లను కూలగొడుతున్న తమిళనాడుకు చెందిన కూలీలు ఎప్పుడూ పట్టుబడుతున్నారే తప్ప వీరిని ఈ పనిలోకి దింపుతున్న అసలు పెద్దలను బయటకు తేలేకపోతున్నారు. ఆయా ప్రాంతాల్లో ఎవరిని అడిగినా ఈ ఎర్రచందనం స్మగ్లింగ్ వెనుక పాత్ర ఎవరిది ఉందో కథలుకథలుగా చెప్పుకుంటున్నారు. అయినా పాలకపెద్దలు ఆవైపు దృష్టిసారించకుండా మూలాల్లోకి వెళ్లకుండా అక్రమ స్మగ్లింగ్‌ను నిరోధించేందుకు ప్రయత్నం చేయడం ప్రయోజనం లేకుండాపోతున్నది. ఈ ఎర్ర చందనానికి సుదీర్ఘ చరిత్ర ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని కడప, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో మాత్రమే ఈ ఎర్రచందనం వృక్షాలు విస్తరించి ఉన్నాయి. వీటిని 1973లో అరుదైన వృక్షజాతుల జాబితాలో సైట్స్( కన్వెన్షన్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఇన్ ఎన్‌డేంజర్డ్ స్పెసీస్)లోకి చేర్చారు. దీనివల్ల ఎర్రచందనం దుంగల ఎగుమతిపై నిషేధం అమలులోకి వచ్చింది. కొన్ని ప్రాంతాల్లో పరిమితంగా ఉన్న ఈ వృక్షాలను సంరక్షించేందుకు వెసులుబాటు కల్పించారు. వాస్తవంగా చూస్తే ఈ ఎర్ర చందనానికి మనదేశంలో పెద్దగా గిరాకీ లేదు. మార్కెట్ కూడా లేదని చెప్పొచ్చు. కానీ చైనా, జపాన్ దేశాల్లో మాత్రం ఊహించని రీతిలో డిమాండ్ ఉంది. అది అంత కంతకు పెరుగుతుండడంతో, కోట్లాది రూపాయల ఆదాయం వస్తుండడంతో ఎర్రచందనం దుంగల స్మగ్లర్లు అక్రమంగా విదేశాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. సముద్ర మార్గాల ద్వారా దేశ సరిహద్దులు దాటించేందుకు ఎప్పటికప్పుడు కొత్త కొత్త వ్యూహాలను అనుసరిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో అయితే వ్యవసాయోత్పత్తుల పేరుతో బోగస్ అనుమతులు పొందుతున్నారు. చెన్నై, ముంబాయి, కొచ్చి తదితర రేవులద్వారా సరుకు రవాణా ఓడల ద్వారా తరలిపోతున్నది. రోడ్డు మార్గాన కూడా వదిలిపెట్టడం లేదు. ఢిల్లీ, ఛండీగడ్‌లోని గోదాముల్లో దాచిన సరుకును ఒకవ్యూహం ప్రకారం నేపాల్‌కు తరలిస్తున్నారు. అక్కడి నుంచి చైనాకు రవాణా అవుతున్నది. ఇదేకాదు మణిపూర్, మిజోరం రాష్ట్రాలనుంచి కూడా ఈ అక్రమ రవాణా జరుగుతున్నది. అధికార వర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో రైతుల ద్వారా ఎర్రచందనం మొక్కలను పెంచేకార్యక్రమం చేపడుతున్నా అవి ఆశించిన తీరులో నాణ్యతలేదని చెప్తున్నారు. ఈ చెట్లు శేషాచలం, వెలుగొండ అడవుల్లో మాత్రమే పెరగడానికి కారణాలు ఏమోఇప్పటికీ మన శాస్త్రజ్ఞులు కనుగొనలేకపోతున్నారు. కొన్నివందల సంవత్సరాలుగా శాస్త్రవేత్తలు పరిశోధనలు జరుపుతున్నా తెలియడం లేదు. 1700 సంవత్సరంలో బ్రిటిష్ శాస్త్రవేత్తలు ఎర్రచందనం చెట్లను దేశంలోని వివిధప్రాంతాలతో పాటు తమ దేశానికి కూడా తీసుకువెళ్లి పరీక్షలు చేశారు. అక్కడ కూడా సత్ఫలితాలు ఇవ్వలేదు. చెట్లు పెరగడం లేదు. పెరిగినా కావలసిన నాణ్యత లభించడం లేదు. ఇక ఈ చెట్లకు ఇంత విలువ ఎందుకు వస్తున్నది? ఎందుకు ఉపయోగిస్తున్నారు? అన్న విషయంలో ఇప్పటికీ స్పష్టతలేదు. సంగీత పరికరాలకు, ఆటంబాంబుల కోసం జపాన్ వీటిని కొంటున్నదనే ప్రచారం జరిగినా ఆ తర్వాత అది తప్పు అని తేలిపోయింది. అణుఇంధనం తయారీలోనూ, శృంగార సామర్థ్యం పెంచే మందుల్లోనూ వీటిని వాడుతున్నారని ఊహాగానాలు వెలువడుతున్నాయి. జపాన్ కానీ, ఇటు చైనాకానీ వీటినితాము ఎందుకు కొంటున్నామో? ఎందుకు ఉపయోగిస్తున్నామనేది మాత్రం బయటపడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. అంతర్జాతీయ బయో డైవర్సిటీ సంస్థ అధ్యయనం ప్రకారం ఒక టన్ను ఎర్రచందనం ఏడెనిమిది కోట్ల రూపాయల వరకు ఉంటుందంటున్నారు. అందుకే రాయలసీమలోని మాఫియాముఠాలు, కొందరు ఫ్యాక్షన్ నేతలు ఇంకొందరు రాజకీయవాదులు ఎర్రచందనం స్మగ్లింగ్‌ను తమ వ్యాపకంగా మార్చుకున్నారు. దీనికితోడు అటవీ, పోలీసు శాఖలో కొందరుసిబ్బంది స్మగ్లర్లతో కుమ్మక్కవుతున్నారు. చట్టంలోని లొసుగులు కూడా స్మగ్లర్ల పాలిట వరాలుగా మారుతున్నాయి. అధికశాతం కేసులు వీగిపోతున్నాయి. ఎర్ర చందనం అక్రమ రవాణాను నిరోధించడానికే ఏర్పాటు చేసిన ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ విభాగం రకరకాల సమస్యలతో కుదేలవుతున్నది. ఇప్పటికైనా పాలకులు ప్రపంచంలో ఎక్కడాలేని అరుదైన ఈ వృక్షసంపదను సంరక్షించేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.

క్రమశిక్షణ, సౌశీల్యం, అంతర్దృష్టి, మానవీయత, కరుణ మొదలైన గుణాలు లోపించిన నాయకుల చేతుల్లో రాజకీయాలు ఉండడం కంటే అసలు రాజకీయాలే లేకపోవడం ఎంతో మేలు.



రామ్ మనోహర్ లోహియా

సినీ నటులు ముఖానికి రంగు పూసుకుని అవసరమున్నప్పుడు మాత్రమే నటిస్తారు. కాని రాజకీయ నాయకులు ఎల్లవేళలా నటిస్తారు.



కోన ప్రభాకరరావు

## ప్రజావాక్కు



### పొగడ్తలతో సరి?

దేశప్రధాని, భారత రాష్ట్రపతి రాష్ట్రపర్యటనలకు వచ్చిన సందర్భాల్లో రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజల శక్తి సామర్థ్యాలను పొగుడుతూ ప్రసంగాలు చేస్తున్నారు. అయితే రాష్ట్రంఎనిమిది సంవత్సరాలు గడిచినా విభజన గాయాల నుంచి ఇంకా కోలుకోని పరిస్థితి ఉంది. విభజనలో తీరని అన్యాయంజరిగింది. ముఖ్యంగా రాష్ట్రానికి రాజధాని అంటూ లేకుండా విభజించి గాలికి వది లేశారు. ఇందుకు రాష్ట్రాన్ని ఏకపక్షంగా విభజించిన కేంద్రమే బాధ్యత వహించాలి. ప్రధాని అమరావతి రాజధానిగా శంకుస్థాపన చేశారు. రాష్ట్రపతి ఏకంగా అమరావతి జాతీయ వారసత్వ సంపద అని కీర్తించారు. మరిఈరోజు అమరావతి పరిస్థితి ఏమిటి? ఈ సమస్య అమరావతి రైతులదికాదు, రాష్ట్ర ప్రజలది. దేశానిది కూడా. అసంబద్ధ నిర్ణయాలతో లేని అధికారాలతో, దుర్బుద్ధితో రాష్ట్రపాలకుల ప్రజావ్యతిరేక నిర్ణయాలను కేంద్రంకట్టడి చేయకుండా రాజకీయప్రయోజనాలే ముఖ్యంగా చోద్యం చూస్తోంది. ఇందుకు కేంద్రపాలకులు పూర్తి బాధ్యత వహించాలి. అమరావతేరాజధాని అంటున్న బిజెపినేతలు అమ రావతిలో కేంద్ర కార్యాలయాల నిర్మాణం ఎందుకు చేపట్టడం లేదు?

-జి.కృష్ణ, ఏలూరు జిల్లా

### ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో బూతులా?

తెలంగాణలో పీపుల్ ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు లక్ష్యంగా పని చేస్తున్నామనిపోలీసుశాఖ ఉన్నతాధికారులు చెప్తున్నారు. అయినా కొందరు తీరుతో అదివిమర్శలకు దారితీస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీ సులు వాహనదారులు, ప్రజలతో దురుసుగా ప్రవర్తిస్తున్నారు. ఇష్టంవచ్చినట్లు బూతులు తిడుతున్నారు. వాహనదారుల నుంచి బండ్ల తాళాలు లాక్కుంటున్నారు. ఆ అధికారం మాకుంది అని కరాకండిగావ్యవహరిస్తున్నారు. సిఐ, ఎస్సై స్థాయిఅధికారులు మంచిగా మాట్లాడుతున్నా కిందిస్థాయి వారితో ఇబ్బందిగా ఉంది.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### విద్యార్థులూ తరలిపోతారు?

రాష్ట్రంలో ప్రభుత్వసభలకు, ముఖ్యమంత్రి పర్యటనలకు, గర్జనలకు బలవంతంగా పాఠశాలలను మూయిస్తున్నారు. మరో వైపు ఉపాధ్యాయులు పాలకుల వ్యాఖ్యలకు నిరంకుశ విధానాలకు మనోవేదనకు లోనవుతున్నారు. మధ్యాహ్నభోజనం నాసిరకం వంటలతో అనారోగ్యం పాలవుతున్నారు. పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పరిశ్రమలతో పాటు విద్యార్థులు కూడా ఇతరరాష్ట్రాలకు పోవాల్సిన దుస్థితి తీసుకు వచ్చారు మన ఘనాపాటి పాలకులు.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఫుట్‌బాల్‌లో మనమెక్కడ?

ప్రపంచ దేశాలన్నీ ఫుట్‌బాల్ జ్వరంతో ఊగిపోతున్నాయి. కానీ జనాభాలో ప్రపంచంలోనే రెండోస్థానంలో ఉన్న ఇండియాకు మాత్రం ఫుట్‌బాల్ టోర్నమెంటులో ప్రాతినిధ్యం లేకపోవడం బాధాకరం. ఈదుస్థితికి కారణం మనదేశంలో ఫుట్‌బాల్‌కు సరైన ప్రోత్సాహం లేకపోవడమే. ఫుట్‌బాల్ క్రీడకు కానీ, ప్లేయర్లకు కానీ సరైన ఆదరణ లభించడం లేదు. ప్రస్తుతం ఖతర్ దేశంలో జరుగుతున్న ప్రపంచకప్ ఫుట్‌బాల్ టోర్నమెంటులో భారత దేశంకన్నా చిన్నవైన చాలా దేశాలు పాల్గొంటున్నాయి. జనాభా పరంగా ఆర్థికవృద్ధిపరంగా చాలా దేశాల కంటె ఎంతో ముందంజలో ఉన్న మనం పట్టుమని పదిమంది గట్టి ఫుట్‌బాల్ ఆటగాళ్లను తయారు చేయలేకపోతున్నాం. ఫుట్‌బాల్ ఆడగలిగిన ప్రతిభా నైపుణ్యాలు ఉన్న ఆటగాళ్లు మన దేశంలో లేరనుకోవడానికి వీలు లేదు. కాకపోతే అటువంటివారిని గుర్తించి తగిన శిక్షణ ఇచ్చి అంతర్జాతీయ స్థాయి ఆటగాళ్లుగా తయారు చేయడంపై మన ప్రభుత్వ ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదు.

- జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

### అతితెలివి ఢిల్లీలో చూపండి!

చంద్రబాబుకు కర్నూలులో హైకోర్టు ఇష్టం ఉందా లేదా? అని మంత్రి బుగ్గన అడగడం హాస్యాస్పదంగా ఉంది. ప్రజలు అధికారం మీకుఇచ్చారు. చంద్రబాబుకు ఇవ్వలేదు. హైకోర్టు నిర్ణయం చంద్రబాబు పరిధిలో లేదు. రాష్ట్ర లోకాయుక్త కార్యాలయం కర్నూల్‌లో పెట్టారు. చంద్రబాబుని అడిగి, ఆయన ఆమోదంతో పెట్టారా? విభజన హామీలు సాధించడంలో పూర్తిగా విఫలమై ఇలా వెకిలి చేష్టలకు వ్యర్థ ప్రేలాపనలకు దిగారు. మీ ప్రతాపం ఢిల్లీలో చూపాలి. ఆ గర్జన సభలు ఢిల్లీలో జరిపితే మీ బండారం మరింత బయటపడుతుంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### మహిళలకు రక్షణ కల్పించాలి

ఇటీవలి కాలంలో మహిళలపై దాడులు పెరిగిపోయాయి. పని చేసే ప్రదేశాలలో, ఉద్యోగాలకు వెళ్లే మహిళలకు, కళాశాలల్లో చదివే విద్యార్థినులకు రక్షణ లేకుండా ఉంది. మహిళలు, బాలికలకు ప్రమాదకరపరిస్థితులుఎదురైతే ఏవిధంగాతమను తాము రక్షించుకోవాలో అవగాహన కల్పించాలి. అదే విధంగా మహిళలపై దాడులుచేస్తే విధించే శిక్షణలను విస్తృతంగా ప్రచారం చేయాలి. పనిచేసే ప్రదేశాలలో మహిళలపై ఇతర ఉద్యోగులు, పై అధికారుల నుండి వేధింపులు జరగకుండా చూడాలి. పని చేసే కార్యాలయాల్లో మహిళా ఉద్యోగులకు రక్షణ కమిటీలు ఏర్పాటు చేసి వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి.

-తోట యోగేందర్, నల్గొండజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ధన రాజకీయ నిర్మూలనే అవినీతి అంతానికి మార్గం!

**ప్రభుత్వాలు అనుకుంటే అవినీతిని రూపుమాప లేవా! కానీ అసలైన అవినీతి రూపం ఇక్కడే రాజకీయ ముసుగు ధరించింది. అటువంటి రాకీయాలు సాగినప్పుడు అవినీతి అంతం అయ్యేదెలా? ధన రాజకీయాలతో హోదాను అనుభవించాలని కోట్లకు కోట్లు ఖర్చుపెట్టే ధన రాజకీయాలు సాగుతుంటే ఇక నీతికి స్థానం ఎక్కడుంటుంది. నాయకత్వం అనేది కొనుక్కుంటేనో, అమ్ముడుపోతేనో పార్టీలు ఫిరాయిస్తేనో వచ్చే హోదా కాదు. రాజకీయ నాయకత్వం వహించే వారు ప్రజలకు కల్పించాల్సిన భరోసా నాయకత్వం ఓ గొప్ప బాధ్యత సమాజాన్ని తనవారుగా ప్రేమిస్తూ ఈ సమాజ స్థితిని ఉన్నతంగా మార్చే అవకాశం. నేటి స్వార్థ రాజకీయాలలో ఈ సమాజం ఎటు పోతున్నా పట్టించుకో కుండా స్వార్థ రాజకీయాలు చేసే మానవత్వం లేని తాత్కాలిక లాటరీల మాదిరిగా పదవులు కొనుగోలు చేసే నాయకత్వం వల్ల ప్రజల స్థితి ఏమాత్రం మారలేకపోతుంది. ప్రజల చుట్టూ తిరిగే వారే నిజమైన నాయకులు.**

సంపత్ గడ్డం

అవినీతి నేడు అనేక రూపాల్లో బుసలు కొడుతూ సామాన్య, మధ్యతరగతి ప్రజల చావుల మీద, వారి శ్రమతో కూడిన చెమట చుక్కల ధార మీద అందమైన భవంతిలా నిర్మాణమైన నన్నెవ్వరూ ఏం చేయలేరు అన్నట్లుగా దర్జాగా కూర్చుంది. ప్రభుత్వ పథకాలు అందాలంటే లంచం, మన భూమి మన పేరు మీదకు మార్చాలంటే లంచం. ఇలా ఒక్కటేంటి లంచానికి అనేక రూపాలు ఉన్నాయి. ఆ లంచమే నేడు పేద, సామాన్య ప్రజల బతుకుల పీకనొక్కుతూ ఊపిరితీస్తున్నాయి. లంచానికి బలైపోయిన వాళ్లతోపాటు, లంచం ఇవ్వలేక అధికారులపై దాడి చేసిన సంఘటనలు ఉన్నాయి. అవినీతికి పాల్పడడంలో వారూ వీరూ అని ఏం స్పష్టంగా చెప్పలేం. నేటి సమాజంలో అటెండర్ నుంచి పై స్థాయి అధికారుల దాకా లంచాలకు రుచి మరిగినవారే. అడ్డదారిలో ఎలాగైనా సరే మన పని అయిపోతే చాలు అనుకునే పౌరుల అత్యుత్సాహం కూడా అవినీతి పెరిగిపోవడానికి మరింత కారణమని చెప్పవచ్చు. ప్రభుత్వాల చేత పనిచేయించుకోవడం ప్రజల బాధ్యత. కానీ నేడు ఆ ప్రజల హక్కుకు లంచాల రూపంలో ఫీజు చెల్లించనిదే పనులు కాని దుర్భర పరిస్థితిలో ఉన్నాం. అయితే అవినీతిని నిర్మూలించడానికి అనేక సంస్థలు పనిచేస్తున్నప్పటికీ నీతి మాత్రం గెలవడం లేదు. ఎప్పుడూ ఓడిపోతూనే ఉంది. ప్రభుత్వాలు అనుకుంటే అవినీతి అంతం కాదా? వాస్తవానికి ప్రభుత్వాల్లో పనిచేసే ఉన్నతాధికారులే లంచాలకు రుచి మరిగారనడానికి సందేహం లేదు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం వచ్చిన తరువాత లంచాలు విపరీతంగా పెరిగిపోయాయి. కొన్ని బహిరంగంగా తెలిసినా, మరికొన్ని అంతర్గతంగా నిత్యం జరుగుతున్నాయి. దర్యాప్తు సంస్థల్లో పని చేసిన వారు సైతం గతంలో అవినీతి ఊబిలో పట్టుబడిన సంఘటనలు ఉన్నాయి. ప్రభుత్వాలు అనుకుంటే అవినీతిని రూపుమాప లేవా! కానీ అసలైన అవినీతి రూపం ఇక్కడే రాజకీయ ముసుగు ధరించింది. అటువంటి రాకీయాలు సాగినప్పుడు అవినీతి అంతం అయ్యేదెలా? ధన రాజకీయాలతో హోదాను అనుభవించాలని కోట్లకు కోట్లు ఖర్చుపెట్టే ధన రాజకీయాలు సాగుతుంటే ఇక నీతికి స్థానం ఎక్కడుంటుంది. నాయకత్వం అనేది కొనుక్కుంటేనో, అమ్ముడుపోతేనో పార్టీలు ఫిరాయిస్తేనో వచ్చే హోదా కాదు. రాజకీయ నాయకత్వం వహించే వారు ప్రజలకు కల్పించాల్సిన భరోసా నాయకత్వం ఓ గొప్ప బాధ్యత సమాజాన్ని తనవారుగా ప్రేమిస్తూ ఈ సమాజ స్థితిని ఉన్నతంగా మార్చే అవకాశం. నేటి స్వార్థ రాజకీయాలలో ఈ సమాజం ఎటు పోతున్నా పట్టించుకోకుండా స్వార్థ రాజకీయాలు చేసే మానవత్వం లేని తాత్కాలిక లాటరీల మాదిరిగా పదవులు కొనుగోలు చేసే నాయకత్వం వల్ల



ప్రజల స్థితి ఏమాత్రం మారలేకపోతుంది. ప్రజల చుట్టూ తిరిగే వారే నిజమైన నాయకులు. సుదీర్ఘకాలం ప్రజాక్షేత్రంలో పనిచేసే వారికే ప్రజాసమస్యలు, బాధ్యతలపై స్పష్టమైన అవగాహన ఉంటుంది. వారు ఎక్కడ ఉన్న ప్రజలకు ఉపయోగపడుతూనే ఉంటారు. పదవుల్లో ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన ఈ సమాజం పక్షాన బాధ్యతగా ఉంటారు. ప్రస్తుతం నేటి ప్రస్తుత పరిస్థితులలో రాజకీయ సామాజిక బాధ్యత అన్న సంగతిని అటు పాలకులు, ఇటు పార్టీల అధినేతలు మరిచిపోయారనిపిస్తోంది. ప్రజాస్వామ్య విలువలు తెలిసిన నాయకుల కంటే సూట్ కేసుల్లో డబ్బులు అప్పచెప్పి టికెట్లు తెచ్చుకొని రెడీమేడ్ నాయకులు రోజురోజుకు తయారవుతున్నారు. జనంలో నుంచి జనం కోసం పుట్టిన నాయకులు కాకుండా ధనం నుంచే ధనం ఉంటే చాలు అధికారం దక్కించుకోవచ్చనే నాయకుల వల్ల రోజురోజుకు ప్రజాస్వామ్య విలువలు దెబ్బతింటున్నాయి. ఒకప్పుడు ప్రజాసేవ కోసం రాజకీయాలు చేస్తే అది కాస్త నేడు రాజకీయ హోదా అనుభవించడానికే ఎక్కువ మంది అభ్యర్థులు ఆసక్తి చూపుతున్నారు. ఎన్నికల సమయానికి రెడీమేడ్‌గా సూట్‌కేసులతో అధినేతలను ప్రసన్నం చేసుకొని పార్టీ టికెట్ సంపాదించి రాజకీయ హోదాను అనుభవిస్తున్నారు. ప్రజాసేవ చేయాలనే సదుద్దేశంతో ఉన్న సామాన్య, మధ్యతరగతి వారు కనీసం సర్పంచిగా కూడా పోటీ చేయాలంటే భయపడేలా స్వచ్ఛమైన నాయకత్వం, జనాదరణ ఉన్న నాయకులు ధన రాకీయాల ముందు వంచనకు గురవుతున్నారు. రాజకీయం పెత్తనం చెలాయించడానికో హోదా అనుభవించడానికి మాత్రమే కాదు. రాజకీయం అంటే ఉద్యోగం కాదు. నిస్వార్థ సేవ. అటువంటి సేవ రాజకీయాలు నేడు ఖరీదైపోయాయి. నాయకుల కనుసన్నల్లో మెదిలినోళ్లకే సంక్షేమ పథకాల్లో ముందు వరుసలో అవకాశాలు ఇవ్వడం లాంటి వివక్షను ఆయా రాజకీయ నాయకులు నాయకత్వం వహించే చోట పక్షపాత ధోరణిని అవలంభిస్తున్నారు. ఇదంతా సామాజిక బాధ్యతను విస్మరించే నాయకుల పరిస్థితి. ఏళ్ల తరబడి జెండాలు మోసిన కార్యకర్తలు, అలాగే రెడీమేడ్ నాయకులను భుజాన మోస్తూ బలవుతున్నారు. అటువంటి స్వార్థ వారసత్వ రాజకీయాలను మార్చి గుణాత్మక విలువలతో కూడిన రాజకీయ నాయకత్వాన్ని ఏర్పాటు చేయడంలో యువత చైతన్యం కావాల్సిన అవసరం ఉంది. అలాగే యువతకు రాజకీయాలలో అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రతీ రాజకీయ పార్టీ తీసుకోవాల్సిన అవసరం ఉంది. అలా కాకుండా ధనబలం, కలిగిన రెడీమేడ్ నాయకులకు ప్రాధాన్యం ఇవ్వడం వల్లనే నేడు స్వాతంత్ర్య భారతదేశం ఇంకా అభివృద్ధిలో అంతంత మాత్రంగానే. ఇతర దేశాలతో పోల్చిచూస్తే కన్పిస్తుంది. ధనం ఉన్నోళ్లకు కాకుండా ప్రజల పట్ల విశ్వాసంగా ఉన్న వారికి రాజకీయాల్లో భాగస్వాములను చేసినప్పుడే మానవత్వపు సేవ నాయకత్వం ఏర్పడుతుంది. రాజకీయాలను అడ్డం పెట్టుకొని కోట్లకు పడగలెత్తుతూ కోట్ల రూపాయల ధనం వెదజల్లుతూ రాజకీయాల్లో లబ్ధి పొందాలని చూసే ధన రాజకీయాలను ఓడించినప్పుడే అవినీతిని అంతం చేయగలుగుతాం. ఆ దిశగా ప్రతీ పౌరుడు ముందుగా బాధ్యతగా సాగాల్సిన అవసరం ఉంది. ●

# రోడ్డు భద్రత పాటిస్తేనే మనుగడ



ఐ.ప్రసాదరావు

రోడ్డు భద్రతతోనే జీవుల మనుగడ ముడిపడి ఉంది. రోడ్ల పరిశుభ్రత, చెట్ల పెంపకం, రక్షణ సౌకర్యాలు వంటివి పరిసరాలను కాపాడుతాయి. పటిష్టమైన సిగ్నల్ వ్యవస్థ, వేగ నియంత్రణ ద్వారా పలు ప్రాణాలను కాపాడగలం. 2021 లెక్కల ప్రకారం 4,03,116రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఇవి అన్నీ మానవ, జంతు మరణాలకు కారణమవుతున్నాయి. పర్యావరణానికి, కాలుష్యానికి కారణమవుతోంది. కొన్ని వాహనాలద్వారా టాక్సిక్ మెటల్స్ అనగా సీసం, మెర్క్యూరీ, కాడ్మియం, హైక్సా యాలెంట్ క్రోమియం వంటివి ఉండుట వల్ల పర్యావరణానికి కీడు కలుగుతుంది. ప్రమాదాల మూలంగా కొన్ని రసాయనాలు, ఫ్లూయిడ్స్ ఈ ప్రమాదాల్లో రోడ్ల మీద ప్రవహించడం ద్వారా భూఉపరితం, భూగర్భజలాలు కలుషితం అవుతున్నాయి. భారీ ప్రమాదాలు జరిగినప్పుడు వాహనాలను రోడ్డు పక్కన వదిలి వేయడం వల్ల వ్యర్థాలుగా మారి పర్యావరణ కాలుష్యం పెరుగు తుంది. అలాగే కాలం చెల్లిన వాహనాలు కూడా పలురకాల ప్రమాదాలు తెచ్చి పెడుతున్నాయి. 2025నాటికి మనదేశంలో 22.5మిలియన్ల వాహనాలు ఆయుష్షు తీరేవిగా అనగా కాలం చెల్లినవిగా ఉండబోతున్నాయి. తేలిక, భార రహిత వాహనాలకు భారత్ నిలయంగా మారుతోంది. 2021లో జాతీయ ఆటో మొబైల్ స్కేపేజీ పాలసీ అమలులోకి వచ్చినా, నేటికీ అనేక బాలారిష్టాలు ఎదుర్కొంటున్నది. ప్రమాదాలకు గురైన వాహనాలను సరైన పద్ధతిలో రీసైక్లింగ్ చేయడం లేదు. రోడ్డు పక్కన వదిలివేయడం ఆనవాయితీగా వస్తోంది. అన్ సైంటిఫిక్ మెథడ్ ద్వారా ధ్వంసం చేస్తున్నారు. ముఖ్యంగా ఆయిల్స్, కూలెంట్స్, పగిలిన గాజు వ్యర్థాలు, వాహనాలు, పలుభాగాలు భూ ఉపరితలాన్ని కమ్మేస్తూ, కాలుష్యం పెరుగుతుంది. ముఖ్యంగా భూగర్భజలాలు కలుషితం అవుతున్నాయి. రోడ్డు ప్రమాదాలు, పర్యావరణ పరిరక్షణ



రెండింటికీ అవిభాజ్య సంబంధంఉందని గుర్తించాలి. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం 'అతివేగం' 2020లో జరిగిన ప్రమాదాల్లో సుమారు 91,239ప్రమాదాలు అతివేగం కారణంగా జరిగాయి అనితెలిపారు. 69.3శాతం మరణాలు సంభవించాయి. గత ఐదు సంవత్సరాలుగా రోడ్డుప్రమాదాలను పరిశీలిస్తే సుమారు 60శాతం ప్రమాదాలు అతివేగం కారణంగా జరిగాయి. గంటకు 10 కి.మీ వేగం తగ్గించి వాహనాలు నడిపితే సుమారు 12 నుంచి 18 శాతం ఇంధన ఆదా చేయవచ్చు అని నివేదికలు చెబుతున్నాయి. కర్బన్ ఉద్గారాలు, నైట్రోజన్ ఆక్సైడ్, పర్టిక్యులేట్ మేటర్ (పి.ఎమ్) తగ్గుతుంది. ఈ అంశంపై ఇటీవల అమస్టర్డామ్‌లో సర్వేచేయగా 100కి.మీనుంచి 80కి.మీ వాహన వేగం తగ్గించగలిగితే సుమారు 15 శాతం వాయుకాలుష్యం తగ్గుతుంది అని తెలిపారు. 120 కి.మీ వేగంతో జాతీయ రహదారిపై ప్రయాణం చేయడంద్వారా గాలికి వ్యతిరేకదిశలో ప్రయాణం చేయడంవల్ల ఇంధనం ఎక్కువగా ఖర్చుచేస్తున్నారు. అందుచేతనే 96.5కి.మీ వేగంతో ప్రయాణిస్తే 25శాతం ఇంధన ఆదా చేయవచ్చు. కావున ఇటీవల ప్రపంచ దేశాలు వాహన వేగం నియంత్రణకు ప్రయత్నాలు ముమ్మరంచేశారు. 'వేల్స్' ప్రభుత్వం 80కి.మీ వేగానికి వాహనాలను నియంత్రణ చేసింది. ఇక మన దేశంలో 'సేవ్ లైఫ్ ఫౌండేషన్' పరిసరాల రక్షణకు, వేగ నియంత్రణకు ప్రయత్నాలు చేస్తున్నారు. 'జీరో ఫెటలిటీ కారిడార్' ముంబై మార్గంలో అమలుచేయడం ద్వారా 52శాతం మరణాలు తగ్గాయి. ఇక ఇటీవల ప్రభుత్వాలు గ్రీన్ కారిడార్ పేరిట అడవుల్లో కూడా రహదారులు నిర్మించడం వల్ల పర్యావరణానికి ప్రమాదం పొంచి ఉంది. అభివృద్ధి పేరిట అడవుల్లో జంతువులు జనావా సాలకు వచ్చి, చాలా మంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు కోకొల్లలుగా చూస్తున్నాం. పులులు, చిరుత, ఏనుగులు, వ్యవసాయ భూముల్లో సంచరిస్తూ ఇటీవల ప్రాణ, ఆస్తి నష్టం కలుగచేస్తున్నాయి. రోడ్డు నిర్మాణం సమయంలో సిగ్నల్ వ్యవస్థలో అప్పుడప్పుడు ఆసెబెస్టాస్ వాడుతున్నారు. ఇదీ పర్యావరణ కాలుష్యం పెరగడానికి కారణం అవుతుంది. దీనికి ప్రత్యామ్నాయంగా అల్యూమినియం కాంపోజిట్ ప్యానెల్స్ వాడటానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ విధంగా పర్యావరణ పరిరక్షణలో పలు విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పౌరులు, ప్రభుత్వాలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ●

# అట్టడుగు వర్గాల ఆవిష్కరణలకు పెద్దపీట వేయాలి

అలేఖ్య

నేటి అంతర్జాల యుగంలో శాస్త్ర సాంకేతిక రంగాలలో మునుపెన్నడూ చూడని పురోగతిని నేటి తరం చూస్తోంది. కృత్రిమ మేధ, యంత్ర అభ్యాసన ఐఓటి, రాబోట్లు, బిగ్ డేటా వంటి అనేక అంశాలను నేటితరం నేర్చుకుంటోంది. ఈ ఆధునిక శాస్త్రాల ఆధారంగా రూపొందించబడిన, అనేక ఆధునిక వస్తువులు, ఆధునిక సేవలు, ఆధునిక ఆవిష్కరణలను ధనిక వర్గం ఈపాటికే వినియోగించుకుంటూ ఉండగా సగటు మనిషి మాత్రం వీటికి దూరంగానే ఉంటున్నాడు అన్నది నిజం. మన దేశం ప్రపంచంలోనే అత్యధిక జనాభాగల దేశం మాత్రమే కాదు, అత్యధిక సమస్యలున్న దేశం కూడా మనదే కావడం అత్యంత విచారకం. ఇప్పటికీ మన దేశంలో ఎంతోమంది పేదవాళ్లు కూడు, గుడ్డ, ఆవాసం, ఆరోగ్యం రక్షిత మంచినీరు, కాలుష్యం లేని వాతావరణం వంటి ప్రాథమిక అవసరాలు కూడా అందుబాటులో లేక బాధపడుతూ ఉన్నారు. వీటన్నిటినీ పరిష్కరించడానికి సరైన పరిష్కారాలు మన దగ్గర లేవా అంటే ఉన్నాయని సమాధానం వస్తుంది. శాస్త్రసాంకేతిక రంగాలలో నేడు లభ్యమవుతున్న ఆధునిక అంశాలను వీటి పరిష్కారానికి ఉపయోగించుకున్నట్లయితే వీటికి తేలికగానే మనం పరిష్కార మార్గాలు చూపవచ్చు. కానీ వీటికి పరిష్కారాలు చూపే ఆధునిక సేవలు, ఆధునిక పద్ధతులను ఎంతో మంది మన దేశంలోని పేదవాళ్లకు అందుబాటులో ఉన్నాయి అనేదే ఇక్కడ ప్రశ్న. మన దేశంలోని అనేక సమస్యలకు అత్యంత చవకైన, అవసరమైన, నమ్మదగిన పరిష్కార మార్గాలు కూడా అనేకమంది అట్టడుగు వర్గాలకు చెందినవారి నుండి సాధ్యమవ్వటం చూస్తూ ఉంటే మనకు ఆశ్చర్యం వేయక మానదు. వీరందరూ పెద్ద పెద్ద చదువులు చదివి పరిశోధనలు చేసే శాస్త్రవేత్తలు కాదు. వీరు కేవలం తమకు వారసత్వంగా వచ్చిన విషయపరిజ్ఞానం ద్వారా ప్రకృతిలో లభ్యమయ్యే వనరుల సహాయంతో తమ చుట్టూ అలుముకున్న అనేక సమస్యలకు పరిష్కార మార్గాలు చూపుతున్నారు. కాశ్మీర్‌కి చెందిన ముస్తక్ అహ్మద్ రూపొందించిన మడత పెట్టగల గ్యాస్‌సిలిండర్లను మోసుకెళ్లగల వాహనం, ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ధరంవీర్ కాంభోజు రూపంలో ఉపయోగకారి అయిన ఆహార శుద్ధి యంత్రం, మిట్టి కూల్ అనబడే మట్టితో రూపొందించిన రిఫ్రిజిరేటర్ వంటివన్నీ కూడా అట్టడుగు వర్గాలకు చెందిన వ్యక్తులు రూపొందించినవే ఒకప్పుడు ధరంవీర్ ఢిల్లీలో రిక్షా నడుపుకునే కార్మికుడు. కానీ ఇప్పుడు తన ఆహార శుద్ధి యంత్రాన్ని ఎంతో మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అమ్మడం ద్వారా ఎంతో మందికి ఉపాధి కల్పించడమే కాకుండా కోట్ల రూపాయలను ప్రతి ఏడాది ఆర్జించడానికి సహాయపడుతున్నాడు. అంతేకాకుండా అతను రూపొందించిన ఆహార శుద్ధి యంత్రం నేడు అనేక దేశాలకు ఎగుమతి చేయబడుతోంది. ఏదైనా ఒక ఆవిష్కరణ సాధ్యం కావాలన్నా, ఆ ఆవిష్కరణ వాస్తవ రూపం దాల్చి వాణిజ్యపరంగా విజయవంతమై మార్కెట్లో అమ్ముడు పోవాలన్నా మన సాంకేతిక శాస్త్రవేత్తలు ఓ పెద్ద విధానాన్నివివరిస్తారు. సాంకేతిక సంస్థలు ఇంకుబేటర్లు స్టార్టపులు సహాయం చేసే బ్యాంకులు మార్కెట్లో వస్తువుకు ప్రచారం వంటి అనేక అంశాలు ఈ విధానంలో ఇమిడి ఉన్నాయి. కానీ వీటన్నిటికీ అతీతంగా గ్రామీణ ప్రాంతంలో ప్రాథమిక విద్యకు కూడా నోచుకోని సామా



జికంగా ఆర్థికంగా వెనకబడిన అట్టడుగు వర్గాల నుండి కొత్త కొత్త ఆవిష్కరణలు సాధ్యమవుతూ సమాజంలోని సామాన్యులకు ఇవి అందుబాటులోకి రావటం చూస్తూ ఉంటే మన శాస్త్రవేత్తల విధానాలను వీళ్లు సవాలు చేస్తున్నాట్లు కనపడుతుంది. కనీసం పాఠశాల విద్య కూడా లేనివీరు తయారు చేసిన అనేక ఆవిష్కరణలను చూసి పెద్ద పెద్ద మేధావులు శాస్త్రవేత్తలు సైతం ఆశ్చర్యపోతున్నారు. కాకపోతే వీడి ఆవిష్కరణకు ఆ సాంకేతికత జోడైతే మరింత నాణ్యమైన సమర్థవంతమైన వస్తువులు సామాన్య మానవులకు అందుబాటులోకి రాగలవు. సమాజానికి అవసరమైన ఆవిష్కరణలను కనుగొనటం నేడు కొత్తేమీ కాదు. 70వ దశకంలోనే శాస్త్రవేత్తలు విజ్ఞాన శాస్త్ర ఫలాలు గ్రామీణ ప్రాంతాల్లోని అక్కడి వర్గాలకు చేరటం లేదని గుర్తించారు. గ్రామీణ ప్రాంతాల్లోనివారి అవసరాలు ప్రత్యామ్నాయ సాంకేతిక అవసరాన్ని వీరు గుర్తించారు. భారతీయ విజ్ఞాన సంస్థకు చెందిన ఏకేయన్ రెడ్డి అస్త్ర అనే సంస్థను స్థాపించి, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల అవసరాలు తీర్చడానికి శాస్త్ర సాంకేతిక రంగాలను ఆ దిశగా మళ్లించే ప్రయత్నం ప్రారంభించారు. ఆయన రూపొందించిన అత్యధిక సామర్థ్యంతో తక్కువ ఇంధనంతో పనిచేసే వంటపొయ్యిని ఇప్పటికీ కర్ణాటకలోని మారుమూల ప్రాంతాల్లో ఎంతోమంది ఉపయోగిస్తున్నారు. అదేవిధంగా 80వ దశకంలో రాజీవ్‌గాంధీ మార్గదర్శకత్వంలో రైల్వే రిజర్వేషన్ కంప్యూటరీకరణ, గ్రామీణ ప్రాంతాలకు టెలిఫోన్ సౌకర్యం, వాతావరణ పరిశోధనకు సూపర్ కంప్యూటర్ వినియోగం వంటివి విజయవంతంగా అమలుపరచడం జరిగింది. మన దేశంలోని సి డాట్ రూపొందించిన డిజిటల్ టెలిఫోన్ ఎక్స్ఛేంజిలు అత్యధిక జనాభాగల భారతదేశం అంటే వాటి అవసరాలు చేపట్టగలుగుతోంది. అప్పటివరకు విదేశాల నుండి దిగుమతి చేసుకున్న టెలిఫోన్ ఎక్స్ఛేంజీలు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల అవసరాలను తీర్చలేకపోయాయి. దీనికి ముఖ్యకారణం అత్యధిక వేడిని తట్టుకోలేకపోవడం. అదేవిధంగా ఒకేసారి ఎక్కువ మంది ఫోన్లు చేయడం వల్ల నెట్‌వర్క్ ఆగిపోవడం వంటి సమస్యలకు అవి పరిష్కారం చూపలేకపోయాయి. అక్షయతకు విద్యుత్తును అవి వాడటం వల్ల పరిసరాలు త్వరగా వేడెక్కి పాడైపోవడం వల్ల వాటిని వినియోగించడానికి ఎయిర్ కండిషనర్లు వంటి అదనపు పరికరాలు అవసరమయ్యాయి. కానీ దేశీయంగా సిడాట్ రూపొందించిన డిజిటల్ ఎక్స్ఛేంజిలు అతి తక్కువ విద్యుత్తును ఉపయోగించడం వల్ల 50 డిగ్రీల ఉష్ణోగ్రత వరకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పని చేయటం ప్రారంభించాయి. మన దేశ గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ ఎంతోమంది చదువుకొని మేధావులు తమ మెదడులకు పదును పెట్టి కొత్త కొత్త ఆవిష్కరణలను కనుగొంటూనే వున్నారు. కాకపోతే వీరెవరూ వెలుగులోకి రావట్లేదు. ఇటువంటి వారిని వెలుగులోకి తీసుకొచ్చి, వారి ఆవిష్కరణలకు శాస్త్ర సాంకేతిక రంగాల మద్దతును ఇచ్చి వారిని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. 90వ దశకంలోనే ఐఐయం అహ్మదాబాద్‌కు చెందిన అనిల్‌గుప్తా ఈ బృహత్తర కార్యక్రమానికి పూనుకున్నారు. గ్రామీణ ప్రాంతంలో వున్న నిజమైన ఆవిష్కర్తలను గుర్తించి వారి ఆలోచనలకు ఒక రూపాన్ని ఇచ్చి వారిని పారిశ్రామికులుగా తీర్చిదిద్దడం మొదలు పెట్టారు. భారత ప్రభుత్వ సహాయంతో అనిల్ గుప్తా గ్యాన్ అనే పేరుతో అట్టడుగు వర్గాల ఆవిష్కర్తల సమూహాన్ని ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంత అవసరం తీర్చడానికి పూనుకున్నారు. మన దేశంలోనే అంతర్జాతీయంగా పేరుపడ్డ శాస్త్ర సాంకేతిక సంస్థలు పరిశోధనా సంస్థలు అక్కడి వర్గాల ఆవిష్కర్తలకు తమ సంస్థల్లో చోటు కల్పించి వీరి ఆలోచనలకు మరింత పదును పెట్టగలిగితే వీరి నుంచి సమాజానికి అవసరమైన మరెన్నో కొత్త కొత్త ఆవిష్కరణలు సాధ్యమవుతాయి అనటంలో ఏ సందేహం లేదు. ●

## సైబర్ హ్యాకర్లు ఐసిఎంఆర్‌పై ఆరువేలసార్లు దాడులు



**న్యూఢిల్లీ, డిసెంబరు6:** దేశ రాజధానిలోని ప్రఖ్యాత ఆసుపత్రి ఎయిమ్స్‌పై సైబర్ దాడి జరిగి సర్వర్లు డౌన్ అయిన విషయం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. రెండు వారాలు గడుస్తున్నా పూర్తిస్థాయిలో సర్వర్లు పని చేయడం లేదు. ఇప్పుడు మరో సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. దేశంలోని అత్యున్నత వైద్య వ్యవస్థలే లక్ష్యంగా దుండగులు సైబర్ దాడులకు పాల్పడుతున్నట్లు తెలిసింది. ఎయిమ్స్ తర్వాత భారతీయ వైద్య పరిశోధన మండలి పై సైబర్ దాడికి యత్నించారు హాకర్స్. ఐసిఎంఆర్ వెబ్‌సైట్‌పై సుమారు 6 వేల సార్లు దాడి చేశారని అధికార వర్గాలు వెల్లడించాయి. ఐపి అడ్రస్ ద్వారా ఆన్‌లైన్‌లో ట్రేస్ చేయగా బ్లాక్‌లిస్ట్‌లో ఉన్న హాంకాంగ్‌కు చెందిన ఐపిగా తేలిం దన్నారు అధికారులు. అయితే అప్డేటెడ్ ఫైర్‌వాల్, పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవటం ద్వారా ఐసిఎంఆర్ వెబ్‌సైట్ హ్యాకింగ్‌కు గురికాలేదని స్పష్టం చేశారు అధికారులు. హ్యాకర్స్ 6 వేల సార్లు ప్రయత్నించినా వారి దుశ్చర్య ఫలించ లేదన్నారు. మరోవైపు ఢిల్లీ ఎయిమ్స్ ముందు ఉన్న సఫ్దార్ గంజ్ ఆసుపత్రిపై డిసెంబర్ 4న సైబర్ దాడి జరిగింది. అయితే ఎయిమ్స్‌తో పోలిస్తే నష్టం తక్కువే నని అధికారులు తెలిపారు. ఒక రోజంతా తమ సర్వర్ పని చేయలేదని ఆసుపత్రి వైద్యులు బిఎల్ శెర్వాల్ తెలిపారు. ఎన్ఐసి కొన్ని గంటల్లోనే సేవలను పునరుద్ధరించినట్లు చెప్పారు.

## ఆందోళనలకు దారితీసిన కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దు వివాదం

### మహారాష్ట్ర నంబర్ ప్లేట్లు ఉన్న వాహనాలే లక్ష్యంగా దాడులు



**బెంగళూరు, డిసెంబరు6:** కర్ణాటక, మహారాష్ట్రల మధ్య సరిహద్దు వివాదం మరింత ముదిరింది. సరిహద్దు ప్రాంతం బెళగావిలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కర్ణాటక రక్షణ వేదిక ఆధ్వర్యంలో బెళగావిలో ఆందోళనలు చేపట్టారు. ఈ క్రమంలో మహారాష్ట్ర నంబర్ ప్లేట్స్ ఉన్న వాహనాలే లక్ష్యంగా దాడులు చేపట్టారు ఆందోళనకారులు. ఓ లారీ అద్దాలు పగులగొట్టిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్య మాల్లో చక్కర్లు కొడుతోంది. పోలీసులు రంగంలోకి దిగి ఆందోళనకారులను చెదరగొట్టే ప్రయత్నం చేశారు. కర్ణాటక రక్షణ వేదిక్‌కు చెందిన ఆందోళనకారులు సుమారు 400 మంది కర్ణాటక జెండాలు పట్టుకుని ధార్వాడ్ జిల్లా నుంచి బెళగావికి వెళ్లి నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలోనే మహా రాష్ట్ర వాహనాలపై రాళ్లు రువ్వారు. పుణె నుంచి బెంగళూరు వెళుతున్న ఓ లారీ విండ్‌షీల్డ్, అద్దం ధ్వంస మైంది. ఈ క్రమంలో భారీగా బలగాలను మోహరించింది ప్రభుత్వం. అయినప్పటికీ పోలీసుల మాట పట్టించుకోకుండా రోడ్లపై బైఠాయించారు. మహారాష్ట్ర, కర్ణాటక మధ్య 21 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. సరిహద్దు గ్రామాల వద్ద వెయ్యి మందికి పైగా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు 1960లో భాష ఆధారంగా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా మరాఠీ మెజారిటీ ప్రాంతాన్ని కర్ణాటకకు తప్పుగా ఇచ్చారని మహారాష్ట్ర వాదిస్తోంది. దీనిపై సుప్రీంకోర్టుకు వెళ్లింది మహారాష్ట్ర. ప్రస్తుతం రెండు రాష్ట్రాల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఇదిలా ఉంటే మహారాష్ట్రలో తమకు చెందిన కొన్ని గ్రామాలు ఉన్నాయని కర్ణాటక ఇటీవల పేర్కొంది. దీంతో వివాదం మరింత ముదిరింది. మహారాష్ట్రకు చెందిన మంత్రులు చంద్రకాంత్ పాటిల్, శంభురాజ్ దేశాయ్‌లు బెళగావిలో పర్యటించేందుకు సిద్ధమయ్యారు. అయితే వారి పర్యటన శాంతిభద్రల సమస్య తలెత్తేలా చేస్తుందని కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై హెచ్చరించటంతో తమ పర్యటనను రద్దు చేసు కున్నారు. సరిహద్దు వివాదంపై ఈ ఇరువురు మంత్రులను కోఆర్డినేటర్లుగా నియమించింది మహారాష్ట్ర. వారం క్రితం సైతం బెళగావిలో ఓ కళాశాల ఉత్సా వాల్లో సరిహద్దు వివాదం తెరపైకి వచ్చింది. ఓ విద్యార్థి కర్ణాటక జెండాను ప్రదర్శించడంతో మరాఠీ విద్యార్థులు అతడిపై దాడి చేశారు.

## ప్రపంచంలో 65.06 కోట్ల మందికి కరోనా 66.48 లక్షలకు పెరిగిన మృతులు

**జెనీవా, డిసెంబరు 6:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. మంగళవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 65.06 కోట్లమందికికరోనాసోకి వారిలో 66.48 లక్షలమంది చనిపోయారు. మరో 37,125 మంది పరిస్థితి విషమించింది. రికవరీలు 62.74 కోట్లవరకూ నమోదుకాగా మరో 1.65కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. యూరోప్‌దేశాల్లో 23.93 కోట్లమందికి వైరస్‌సోకి 19.64 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 23.35 కోట్లవరకూ నమోదుకాగా మరో 38.73లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 11.95 కోట్లమందికి కరోనాసోకి 15.66 లక్షలమందిచనిపోయారు. మరో 8698 మంది పరిస్థితి విషమించింది. రికవరీలు 11.48 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.15 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియాదేశాల్లో మొత్తం 20.04కోట్లమందికి కరోనాసోకి వారిలో 15 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 20 కోట్లవరకూ ఉన్నాయి. మరో 79.05 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికాలో మొత్తం 6.54 కోట్లమందికిపైగా కరోనా కేసులునమోదుకాగా 13.37 లక్షల మంది చనిపోయారు.

రికవరీలు 6.32కోట్లకు పైగా నమోదుకాగా మరో 8,36,930 మంది పరిస్థితి విషమించింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,125 మంది చని పోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,35,854 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. ఇక 19 ద్వీపకల్ప దేశాలపరంగా చూస్తే మొత్తం 1.31కోట్లవరకూ కరోనా బాధితులున్నారు.

## అఫ్ఘానిస్థాన్‌లో బస్సుపై బాంబుపేలుడు ఏడుగురు చమురు కార్మికులు మృత్యువాత

**కాబూల్, డిసెంబరు 6:** ఉత్తర అఫ్ఘానిస్థాన్‌కు చమురు కార్మికులను తీసుకెళ్తున్న ఓ వాహనం వద్ద మంగళవారం సంభవించిన బాంబు పేలుడు కారణంగా ఏడుగురు వ్యక్తులు మృత్యువాత పడ్డారని పోలీసులు తెలిపారు. బల్ఖ్ ప్రాంతానికి చెందిన ఓ బస్సు చమురు కార్మికులను హైరతన్‌కు తరలిస్తుండగా మంగళవారం ఉదయం 7 గంటలకు ఈ పేలుడు సంభవించిందని ఉత్తర బల్ఖ్ ప్రాంతానికి చెందిన పోలీసు అధికార ప్రతినిధి మహమ్మద్ అసిఫ్ వజేరీ తెలిపారు. కాగా మరోచోట మజారే షరీఫ్ వద్ద జరిగిన మరో పేలుడులో ఆరుగురు వ్యక్తులు గాయపడ్డారని ఆయన అన్నారు. బాంబు పేలుడుకు సంబంధించిన కారణాలు వెంటనే తెలియరాలేదని, ఈ పేలుడు ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని, బాంబుపేలుడు ఘటనకు బాధ్యుడైన వ్యక్తి కోసం పోలీసులు గాలిస్తున్నారని పోలీసు ప్రతినిధి వజేరీ తెలిపారు. హైరతన్ పట్టణంలోని అఫ్ఘానిస్థాన్ ప్రధాన రద్దీ ప్రాంతాల్లో బల్ఖ్ ప్రాంతం ఒకటని, ఈ ప్రాంతం ఉజ్బెకిస్థాన్ సరిహద్దుల్లో ఉంటుంది. ఈ ప్రాంతం నుంచి మధ్య ఆసియాకు రైలు, రోడ్డు మార్గాలు అనుసంధానమై ఉన్నాయి.

## సామాజిక అసమానత్వం డిజిటల్‌లోనూ ఉంది: ఆక్స్‌ఫామ్ నివేదిక

**న్యూఢిల్లీ, డిసెంబర్ 6:** కులం, మతం,లింగం,ప్రాంతం కారణంగా దేశంలో నెలకొన్న అసమానతలు డిజిటల్ సాంకేతికత లభ్యతలోనూ ఆందోళనకరంగా కనిపిస్తున్నాయని ఆక్స్‌ఫామ్ ఇండియా తాజా నివేదికలో వెల్లడైంది. ఇండియా ఇన్‌ఈక్వాలిటీ రిపోర్ట్ 2022:డిజిటల్ డివైడ్ పేరుతో ఈ నివేదికను వెల్లడించారు. దీని ప్రకారం... 2021లో దేశంలో ఫోన్లు ఉన్న పురుషులు 61 శాతం కాగా, మహిళలు 31 శాతం మాత్రమే. డిజిటల్ లభ్యతను పరిశీలించినపుడు మహిళలకన్నా పురుషులకు అధికంగా ఉంది. పట్టణవాసులు, ఉన్నత కులాలు, వర్గాలవారికి అధికంగా లభ్యమవుతోంది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ(సిఎంఐఇ) 2018 జనవరి నుంచి 2021 డిసెంబర్ వరకు నిర్వహించిన ఇంటింటి సర్వే ప్రాథమిక సమాచారాన్ని ఈ నివేదిక విశ్లేషించింది. ముఖ్యంగా ఇంటర్నెట్ యాక్సెస్, మొబైల్, కంప్యూటర్, తదితర అంశాలపై సేకరించిన గణాంకాలను పరిగణనలోకి తీసుకుంది. దీంతోపాటు జాతీయ నమూనా సర్వే(ఎన్ఎస్ఎస్) వివరాలనూ ఈ నివేదిక కోసం తీసుకున్నారు. సామాజిక వర్గాల్లో చూస్తే..జనరల్ కేటగిరీలో 8 శాతం మందికి కంప్యూటర్, ల్యాప్‌టాప్ అందుబాటులో ఉంది. ఎస్‌టిల్లో ఒక్క శాతం, ఎస్‌సిల్లో రెండు శాతం మందికి అందుబాటులో ఉంది. వేతనజీవులైన శాశ్వత ఉద్యోగుల్లో 95 శాతంమంది వద్ద ఫోన్ ఉండగా, నిరుద్యోగులు, ఉద్యోగాన్వేషణలో ఉన్నవారిలో 50 శాతంమంది వద్దే ఫోన్ ఉంది. గ్రామీణ జనాభాలో కరోనాకు ముందు 3 శాతం మంది వద్దే కంప్యూటర్ ఉండగా, ఆ తర్వాత అది ఒక్క శాతానికి తగ్గింది. పట్టణాల్లో 8 శాతంమంది వద్ద కంప్యూటర్ ఉంది. మొబైల్ ఇంటర్‌నెట్‌ను వినియోగిస్తున్న పురుషుల కన్నా మహిళలు 33 శాతం తక్కువగా ఉన్నట్లు పేర్కొంది. జిఎస్ఎంఎ మొబైల్ జెండర్ గ్యాప్ నివేదిక 2021ని ఆక్స్‌ఫామ్ ఉటంకించింది.



## పిల్‌కక్షిదారునికి సుప్రీం రూ.లక్ష జరిమానా

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలుచేసి కోర్టు సమయం వృధాచేసారన్న అభియోగాలపై ఒక కక్షిదారునికి సుప్రీంకోర్టు లక్షరూపాయలు జరిమానా ఖర్చులుకింద చెల్లించాలని ఆదేశించింది. ఒక నాయకుడిని మతాధిపతిగాను, లేదా పరమాత్మగాను ప్రకటించాలని కక్షిదారుడు ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలుచేసారు. పిటిషనర్‌స్వయంగా కోర్టుకు హాజరయి శ్రీశ్రీ అనుకుల్ చంద్రను ఆధ్యాత్మిక గురువుగా పౌరులు ఆమోదించేవిధంగా మార్గదర్శకాలు జారీచేయాలని కోరారు. రాజ్యాంగంలోని 32వ అధికరణం కింద ఆయన కోర్టులో పిటిషన్‌వేసారు. ఈఅధికరణం వ్యక్తులు, పౌరుల ప్రాథమిక హక్కులను పరిరక్షించేందుకు పొందుపరిచిందని తెలిసిందే. భారత్ ఒక లౌకికవాద దేశమని, భారత పౌరులు దేనినైనా విశ్వసించవచ్చని, వారిని ఒత్తిడిచేసి ఫలానా మత నాయకుడినే విశ్వసించాలని చెప్పకూడదని, ఆయన్ను పరమాత్మ అని అత్యున్నత ఆధ్యాత్మిక గురువు అని ఎలా చెప్పగరని, మీకు నమ్మకం ఉంటే మీరు విశ్వసించవచ్చని సుప్రీం చురకలువేసింది. అయితే ఇతరులను ఆయన్నే నమ్మాలని ఒత్తిడిచేయడం వీలుపడదని, ఇతరులను మీ భావాల్లో పాల్గొనాలనకూడదని జస్టిస్ ఎంఆర్‌షా పిటిషనర్‌కు చీవాట్లు పెట్టారు. పిటిషనర్ తన పిటిషన్‌ను చదివి వినిపించేందుకు సిద్ధం అవుతుండటంతో జస్టిస్ షా జోక్యంచేసుకుని కోర్టుఉన్నది ప్రసంగాలు వినేందుకు కాదని ఆగ్రహించారు. మేం మీపై ఖర్చులు విధిస్తున్నాం. ఇలాంటిప్రజా ప్రయోజన వ్యాజ్యాలతో ఇతరులు కూడా ఇకపైవచ్చేందుకు సంకోచిస్తారని అందువల్ల పిటిషనర్ లక్ష రూపాయలు ఖర్చులకింద నాలుగువారాల్లోపు చెల్లించాలని బెంచ్ ఆదేశించింది.

పిటిషనం క్షమాపణలను కూడా పరిగణనలోనికి తీసుకోలేదు.



## చట్టాలపై అమెరికా సర్కారుకు 'మెటా' హెచ్చరిక

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** ఫేస్‌బుక్, ఇన్‌స్టా, వాట్సాప్‌ల మాతృసంస్థ మెటా ఓ చట్టం విషయంలో అమెరికా ప్రభుత్వానికే హెచ్చరికలు జారి చేసింది. ఈ చట్టం అమల్లోకి వస్తే అక్కడి మీడియా సంస్థలు ఫేస్‌బుక్‌లో షేర్ చేసే కంటెంట్ ఫీజు విషయంలో బలంగా బేరమాడే అవకాశం లభిస్తుంది. ఈ నేపథ్యంలో తాము వార్తా సంస్థలకు ట్రాఫిక్‌పెంచేందుకు సహకరిస్తున్నా మని మెటా చెబుతోంది. ఫేస్‌బుక్‌లో కంటెంట్ పోస్టు చేయడం వాటి ప్రయోజనాలకు అనుకూలంగా ఉంటుందని పేర్కొంది. గతంలో ఇలాంటి చట్టాన్ని ఆస్ట్రేలియా కూడా ప్రవేశపెట్టింది. అప్పట్లో ఆస్ట్రేలియా మీడియా సంస్థల వార్తలను ఫేస్‌బుక్ కొన్నాళ్లు సస్పెండ్ చేసింది. తాజాగా ఇటువంటి చట్టాన్నే అమెరికాలో పరిశీలిస్తున్నారు. దీనిని జెసిపిఎ పేరిట మిన్నెసోటా సెనెటర్ యామీ క్లోబౌషెర్ కాంగ్రెస్‌లో ప్రవేశపెట్టారు. ఈ బిల్లుకు అన్ని విభాగాల నుంచి మద్దతు లభించింది. సోషల్ మీడియా సంస్థలకు ఫీజు విషయంలో సమష్టిగా డిమాండ్ చేయడానికి ఈ చట్టం వార్తా సంస్థలకు అవకాశం కల్పిస్తుంది. సోషల్ మీడియా సంస్థలకు వచ్చే వాణిజ్య ప్రకటనల ఆదాయంలో వార్తా సంస్థలు భారీ వాటా కోరే అవకాశం ఉంది. ఇప్పటికే వార్తల నుంచి ఫేస్‌బుక్ భారీ ఎత్తున ఆదాయాన్ని పొందుతోందని మీడియా కంపెనీలు ఆరోపిస్తున్నాయి. కరోనా సమయంలో వార్తా సంస్థలు ఆదాయం లేక ఇబ్బంది పడుతుంటే మెటా మాత్రం భారీగా ఆర్జించింది. మరోవైపు మెటా వాదనలు దీనికి భిన్నంగా ఉన్నాయి. ఇప్పటికే వార్తా సంస్థల వీక్షకుల సంఖ్యను తాము గణనీయంగా పెంచుతున్నట్లు చెబుతోంది. మెటా ప్రతినిధి ఆండీ స్టోన్ మాట్లాడుతూ జాతీయ భద్రతా చట్టంలో భాగంగా అసమగ్రంగా పరిశీలించిన జర్నలిజం బిల్లును కాంగ్రెస్ ఆమోదిస్తే గనుక మా వేదికపై నుంచి అమెరికాకు సంబంధించిన వార్తలను తొలగించే విషయాన్ని పరిశీలించాల్సి వస్తుంది అని హెచ్చరించింది. ఫేస్‌బుక్‌లో మొత్తం షేర్ చేసే వార్తల నుంచి లభించే ఆదాయం అతి స్వల్పమని మెటా వెల్లడించింది. తాజాగా అమెరికాలో పెద్ద టెక్ కంపెనీల ఆధిపత్యాన్ని కట్టడి చేసేందుకు ప్రభుత్వం చేస్తున్న చాలా చట్టాల్లో ఇది కూడా ఒకటి. అమెరికన్ ఎకనామిక్ లిబర్టీస్ ప్రాజెక్టు పరిశోధకుడు మాట్ స్టోలర్ స్పందిస్తూ మీడియా సంస్థలకు మెటా సజీవంగానే తినేస్తోందని వ్యాఖ్యానించారు.

ఏకచత్రాధిపత్యం ప్రజాస్వామ్యాలకు ఎంత ప్రమాదకరమో అమెరికా కాంగ్రెస్‌ను బెదిరించేందుకు మెటా చేస్తున్న యత్నాలు తెలియజేస్తున్నాయి అని పేర్కొన్నారు.



## జాల్వార్ నుంచి భారత్‌జోడో యాత్ర పునఃప్రారంభం

**ఝాల్వార్, డిసెంబరు 6:** రాజస్థాన్‌లోప్రవేశించిన రాహుల్ గాంధీ భారత్‌జోడోయాత్ర ఝాల్వార్ సమీపంలోనిఖేల్‌సంకుల్‌నుంచి ప్రారంభం అయింది. రాజస్థాన్ మాజీ డిప్యూటిసిఎం సచిన్‌పైలట్ అనేక మంది మంత్రులు, ఎమ్మెల్యేలు ఈయాత్రలో రాహుల్‌గాంధీకి తోడుగా పాదయాత్రలో పాల్గొన్నారు. రాజస్థాన్‌లోప్రవేశించిన సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ ఏర్పాటుచేసిన స్వాగత వేదికపై రాహుల్‌తోపాటు గెహ్లోత్, సచిన్‌పైలట్‌లు కలిసి గిరిజన కళాకారులతో నృత్యంచేయడం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. అనంతరం జాల్వార్‌లో గాంధీ మాట్లాడుతూ బిజెపి ఆర్ఎస్ఎస్‌లను తూర్పారబట్టారు. కాంగ్రెస్ అనేది మహాత్మాస్థాపించిన పార్టీ అని అంతేకానీ సావర్కర్; నాథూరామ్ గాడ్సేలు స్థాపించిన పార్టీ కాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మహాత్మాగాంధీ పార్టీ అని నొక్కిచెప్పారు. ఎలా కష్టపడిపనిచేయాలో మాకు పూర్తిగా తెలుసునని చెప్పారు. ఆదివారం ఉదయమే కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పాదయాత్ర రాజస్థాన్‌కు చేరింది. ఈసందర్భంగానే గెహ్లాత్, పైలట్ వర్గీయులమధ్య పోస్టర్‌వార్ పతాకస్థాయికి నడిచింది. ముఖ్యమంత్రి వర్గీయులు పైలట్ వర్గీయులు ఏర్పాటుచేసిన పోస్టర్లస్థానంలో తమవి ఏర్పాటుచేసేందుకు ఉపక్రమించడంతో ఘర్షణ మొదలయింది. ఇప్పటికే పాదయాత్రను రాజస్థాన్‌లో విజయవంతంచేసేందుకు ఎఐసిసి నేత కెసివేణుగోపాల్ పార్టీశ్రేణులతోసమావేశం నిర్వహించారు. ఆయనపర్యటన జరిగిన వెనువెంటనే ఈ ఘర్షణ నమోదుకావడం గమనార్హం. గెహ్లోత్; పైలట్‌లు చేయిచేయి కలిపి పార్టీశ్రేణుల్లో తమమధ్య సమైక్యత ఉందన్న సంకేతాలు పంపించినా ఆదివారం నాటి పోస్టర్‌వార్ వారిమధ్యఅంతరాలు అలాగే కొనసాగుతున్నాయని తేలింది. ఈనెల3వ తేదీనే పైలట్ ఒక విడియోను విడుదలచేస్తూ పార్టీశ్రేణులు ప్రజలు విరివిగా రాహుల్ భారత్‌జోడోయాత్రలోపాల్గొనాలని పిలుపునిచ్చారు.

## తల్లి గర్భాన్ని సాగు భూమిగా చూడలేం

### బద్రుద్దీన్ అజ్మల్‌పై అసోం సిఎం ఆగ్రహం

**డిస్పూర్, డిసెంబరు 6:** హిందూ పురుషులు అక్రమ సంబంధాలు పెట్టుకుని, 40 యేళ్లు దాటిన తర్వాత పెళ్లి చేసుకుంటారని, అందుకే హిందూ జనాభా పెరగడం లేదని అస్సాం ఎంపీ ఆల్ ఇండియా యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్ చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్ వ్యాఖ్యానించిన విషయం విదితమే. ముస్లిం పురుషులు 21 యేళ్లు దాటగానే పెళ్లి చేసుకుంటారని, హిందువులు కూడా ఇదే అనుసరించాలని హితవు పలికారు. సారవంతమైన భూమిలో విత్తనాలను నాటితే మంచి ఫలితాలను ఆశించవచ్చని చెప్పారు. ఈ వ్యాఖ్యలపై అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లి గర్భాన్ని వ్యవసాయ క్షేత్రంగా చూడలేమని హిమంత అన్నారు. ఎక్కువ మంది పిల్లలను కనాలని చెప్పడం మహిళలను అవమానించడమేనని చెప్పారు. ఓ బహిరంగసభలో హిమంత మాట్లాడుతూ, ముస్లింల ఓట్లు తనకు అవసరం లేదని, కానీ అజ్మల్ చెపుతున్న మాట వినొద్దని మీకు సూచిస్తున్నానని అన్నారు. ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలను కనొద్దని హితవు పలికారు. అప్పుడే మీ పిల్లలను మంచి క్రీడాకారులుగా, డాక్టర్లుగా, ఇంజినీర్లుగా ఉన్నతమైన వ్యక్తులుగా పెంచవచ్చని చెప్పారు. మహిళలు పిల్లలను కనే కర్మాగారాలు అని నమ్మించడానికి అజ్మల్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. హిందూ మహిళలు ఎంత మంది పిల్లలను కనాలి అని చెప్పే హక్కు అజ్మల్‌కు లేదని అన్నారు. పిల్లలను పెంచేందుకు అజ్మల్ డబ్బు చెల్లించేందుకు సిద్ధంగా ఉంటే తాను కూడా 10 మంది పిల్లలను కంటానని చెప్పారు.



## పుట్టబోయే పిల్లలకు బాంబు,గన్, శాటిలైట్‌పేర్లు

### ఉత్తర కొరియా ప్రజలకు అధ్యక్షుడు కిమ్ తాజా ఆదేశాలు

**ప్యోంగ్యాంగ్,(ఉత్తరకొరియా),డిసెంబరు 6:** నియంతపోకడలతో నిత్యం ప్రపంచదేశాల దృష్టిలో పడుతున్న ఉత్తరకొరియా నియంత అధ్యక్షుడు కిమ్‌జాంగ్ ఉన్ తాజాగా ప్రజలు తమకు పుట్టబోయే పిల్లలకు కూడా గన్, బాంబ్, క్షిపణి వంటిపేర్లు పెట్టాలని ఆదేశాలు జారీచేసారు. ఎలాంటి బట్టలు వేసుకోవాలి, ఎలా జీవించాలి ఏం తినాలి అనేది కూడా ఇక్కడ కిమ్ ప్రభుత్వమే నిర్ణయిస్తోంది. బాంబులు తుపాకులపై తనకు ఉన్న అతిప్రేమను దేశప్రజలపై రుద్దుతున్న కిమ్ తాజాగా తమకు పుట్టే పిల్లలకు బాంబు,గన్, శాటిలైట్ వంటి దేశభక్తికలిగిన పేర్లనుపెట్టాలని తల్లితండ్రులను ఆదేశించారు. ఈ ఆదేశాలు పాటించకపోతే తీవ్రపరిణామాలు ఎదుర్కొనాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇదేసమయంలో ఇప్పటికేపెట్టిన పేర్లను కూడా మార్చాలని తల్లితండ్రులను అధికారులు ఒత్తిడిచేస్తున్నారు. తల్లితండ్రులు తమ పిల్లలకు దేశభక్తితో సైద్ధాంతికంగాపేర్లుపెట్టాలని స్పష్టంచేసారు. అంతకుముందు దక్షిణకొరియాలో ఉపయోగించినపేర్లను పోలి ఉండే ఎరీ అంటే లవ్డ్‌వన్, సుమి అంటే సూపర్‌బ్యూటీ వంటివి ఉత్తరకొరియాలో కూడా అనుమతించారు. తాజాగా పిల్లల పేర్లు మార్చకపోతే ప్రజలు జరిమానాలు చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నియమాన్ని పాటించడంలో వైఫల్యాన్ని సోషలిస్టు వ్యతిరేకంగాపరిగణించి జరిమానా విధించేందుకు కిమ్‌నిర్ణయించినట్లు అంతర్జాతీయ పత్రికలు కథనాలుప్రచురించాయి. పోక్2 అంటే బాంబు, చుంగ్‌సిమ్ అంటే విధేయత, యూసాంగ్ అంటే ఉపగ్రహం వంటిపేర్లను పిల్లలకు పెట్టాలని తల్లితండ్రులను ఆదేశించారు. ఉత్తర,దక్షిణకొరియాలమధ్య ఉద్రిక్తతలనేపథ్యంలో ఈ ఆదేశాలు జారీచేసారు. గత ఏడాది దివంగత ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జోంగ్ ఇల్ పదో వర్ధంతి సందర్భంగా 11 రోజులసంతాపదినాలుప్రకటించారు. ఇందులోభాగంగా నవ్వడం, షాపింగ్‌చేయడం, మద్యపానం నిషేధించినట్లు నివేదికలు వచ్చాయి. మద్యపానం, పుట్టినరోజులు జరుపుకోకూడదు. బహిరంగంగా నవ్వడం, ఏడవడం కూడా వీల్లేదు. ఎలాంటి వేడుకలు నిర్వహించకూడదని, వాటిలో పాల్గొనకూడదని ఆదేశాలుజారీ అయ్యాయి. చివరికి ఇంట్లో ఎవ్వరైనాచనిపోయినా కన్నీళ్లు రాకూడదని హుకుంజారీచేసారు. అంతేకాకుండా తాజాగా దక్షిణకొరియాకు చెందిన ఒక చలనచిత్రం చూసారని ఇద్దరు పిల్లల్ని తాజాగా ఉత్తర కొరియాలో కాల్చి చంపేయడం కింగ్ నియంతృత్వానికి పరాకాష్ట అని చెప్పుకోవచ్చు.



## ఒక్కరోజులో కరోనా కేసులు 163, మృతి ఒక్కరు

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,73,783

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్6:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 163 కేసులు నమోదయ్యాయి. ఒక్కరు మృతి. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,73,783 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,38,805 మంది కోలుకోగా 4345 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,633కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,35,999కి చేరగా,79,87,314 మంది వరకు కోలుకున్నారు. 1,48,407మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,26,737కి చేరింది. అందులో 67,53,662 మంది కోలుకున్నారు. 71,504మంది మరణించారు.

## ఆశిష్‌మిశ్రా సహా 13 మందిపై అభియోగాల విచారణ

### 16వ తేదీ విచారిస్తామని లఖింపూర్ కోర్టు వెల్లడి



**లఃంపూర్, డిసెంబరు 6:** రాష్ట్రంలోని లఃంపూర్‌ఖేరిలో రైతులపైకి తన కాన్వాయిని పోనివ్వడంద్వారా రైతులు ఇతరుల మరణాలకు కారకుడుగా అభియోగాలు నమోదుచేసిన కేంద్ర మంత్రి కుమారుడు ఆశిష్‌మిశ్రా మరో 13 మందిపై కోర్టు విచారణకు సమ్మతించడంతోపాటు వారిపై అభియోగాలను కూడా నమోదుచేసింది. గత ఏడాది 2021 అక్టోబరులో లఃంపూర్‌ఖేరిలోని టికునియాలో జరిగిన సంఘటనలో నలుగురు రైతులు చనిపోయారు. కేంద్రహోంశాఖ సహాయ మంత్రి అజయ్‌కుమార్‌మిశ్రా కుమారుడు ఆశిష్‌మిశ్రా ఈసంఘటనలో ప్రధాన నిందితుడుగా తేల్చారు. జిల్లా ప్రభుత్వ కౌన్సెల్ అరవింద్‌త్రిపాఠి మాట్లాడుతూ కోర్టు అదనపు జిల్లాజడ్జి సునీల్‌కుమార్‌వర్మ ఈనెల 16వ తేదీ విచారణకు నిర్ణయించినట్లు తెలిపారు. హత్య, హత్యాయత్నం, దాడులు, ఆయుధ చట్టం ఇతరత్రా కేసులు వీరిపై నమోదయ్యాయి. మిశ్రాతోపాటుమ రో 13 మందిపై కేసులు నమోదు చేసారు. నలు గురు రైతులు, ఒక జర్నలిస్టు ఈ సంఘటనలో చని పోయారు. మంత్రి కాన్వాయ్‌ని వేగంగా పోనీయడమే ఇందుకు కారణం అయింది. అశిష్ మిశ్రా, నందన్‌సింగ్ బిస్త్ మరికొందరిని ఎంవి చట్టం, ఐపిసి, ఆయుధ చట్టాలకింద కేసులునమోదుచేసారు. ఖర్రి జిల్లాకోర్టు ఈనెల ఐదవ తేదీ మిశ్రా దాఖలుచేసిన డిశ్చార్జి పిటిషన్‌ను కొట్టివేసింది. సుప్రీం కోర్టు బెంచ్ జస్టిస్ బిఆర్‌గవాయి, బివి నాగరత్న గతనెల11వతేదీ దాఖలయిన విచారణచేపట్టి బెయిల్ దరఖాస్తుపై విచారణను ఉపసంహారించుకున్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



● కలెక్టర్లు, డిఎంహెచ్‌ఒలతో మంత్రి హరీశ్‌రావు వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జనవరి 18 నుంచి ప్రారంభించనున్న కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు జిల్లా కలెక్టర్లు, జిలాలన వైద్యాధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ అధికారులతో సమన్వ యం చేసుకోవాలని సూచించారు. కంటి వెలుగు కార్యక్రమం విజయవం కోసం జిల్లా కలెక్టర్లు, డీఎంహెచ్‌వోలతో మంత్రి హరీశ్‌రావు మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ నుంచి విడియోకాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా నుంచి కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి, డైరక్టర్ పబ్లిక్‌హెల్త్ డాక్టర్ శ్రీనివాసరావు పాల్గొనగా.. హైదరాబాద్ నుంచి వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు కంటి సమస్యలు దూరం చేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు జనవరి 18 నుంచి ప్రారంభించనున్న రెండో దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమంలో అందరు ప్రజాప్రతినిధుల భాగస్వా మ్యంతో ముందుకు వెళ్లాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు ఎంతో మేలుచేసే ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల్లోని అధికారులు ఉత్సాహంగా పాల్గొనాలని, ఎక్కడా నిర్లక్ష్యం వహించకూడదన్నారు. మొదటి విడత కంటి వెలుగు 8 నెలలు జరిగిందని.. కానీ రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం 100 పనిదినాల్లో పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం కంటివెలుగు కార్యక్రమంలో పాల్గొనే టీమ్‌ల సంఖ్యను పెంచినట్టు మంత్రి హరీష్ స్పష్టం చేశారు. మొదటి విడతలో 827 బృందాలు పనిచేయగా.. ఇప్పుడు 1500 టీమ్‌లను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. రాష్ట్రంలోని ప్రజలకు పరీక్షలను నిర్వహించి 30 లక్షల రీడింగ్ గ్లాసెస్, 25 లక్షల ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ ఉంటాయన్నారు. పరీక్షలు చేసిన నెల రోజుల్లోనే ప్రిస్క్రిప్షన్ అద్దాలను పంపిణీ చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కంటి వెలుగు కార్యక్రమం కోసం ప్రభుత్వం రూ. 200 కోట్లు మంజూరు చేసిందన్నారు. రోజువారీ వైద్య సేవలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కంటి వెలుగుకు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ అధికారులతో చర్చించి ప్లాన్ చేసుకోవాలని మంత్రి హరీశ్‌రావు సూచించారు. జిల్లాలో మైక్రోప్లానింగ్ పూర్తి చేసుకోవాలన్నారు. ఏ రోజు ఎక్కడా క్యాంపు నిర్వహించాలో పకడ్బందీగా కార్యా చరణను సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాలో 5 శాతం బఫర్ టీమ్స్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాష్ట్రస్థాయిలో 10 క్వాలిటీ కంట్రోల్ టీమ్‌లు, జిల్లాల్లో ఒక క్వాలిటీ కంట్రోల్ టీమ్ ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రి స్పష్టం చేశారు. 960 మంది వైద్యులను వారం రోజుల్లోగా నియామకం చేయనున్నట్టు మంత్రి తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమంపై విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు.

భూగర్భ జలశాఖలోని నాన్‌గెజిటెడ్ పోస్టులకు

## నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

టిఎస్‌పిఎస్‌సి కార్యదర్శి అనితారామచంద్రన్

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని భూగర్భ జల శాఖలోని నాన్ గెజిటెడ్ పోస్టుల కోసం నేటి(బుధవారం) నుంచి అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఈ నెల 28 సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించనున్నట్టు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) కార్యదర్శి అనితా రామచంద్రన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూగర్భ జల శాఖలోని గెజిటెడ్, నాన్‌గెజిటెడ్ పోస్టుల భర్తీ కోసం టీఎస్‌పీఎస్‌సీ నవంబర్ 29న రెండు నోటిఫికేషన్లను జారీ చేసిన విషయం తెలిసిందే. అందులో 25 నాన్ గెజిటెడ్ పోస్టులకు సంబంధించి నోటిఫికేషన్ నంబర్ 18/2022ను జారీ చేశారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను ఈ నెల 7 నుంచి 28 వరకు స్వీకరించ నున్నారు. నోటిఫికేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలను కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపర్చామని.. అభ్యర్థులు నోటిఫికేషన్‌ను చూసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## రీడింగ్ జాప్యంలో అదనపు శ్లాబ్ రేటు పడదు

విద్యుత్ పంపిణీ సంస్థ ఎస్పీడిసిఎల్ సిఎండి రఘుమారెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త :** మీటరు రీడింగ్ తీయడంలో జాప్యం జరిగి యూనిట్లు పెరిగినా అదనపు స్లాబ్ చార్జీలు పడవని విద్యుత్ పంపిణీ సంస్థ ఎస్పీడీసీఎల్ స్పష్టం చేసింది. ఈ మేరకు ఎస్పీడీసీఎల్ సిఎండి జి రఘుమారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో రీడింగ్ తీయడంలో జాప్యం చేస్తూ పెరిగిన యూనిట్లకు అధిక స్లాబ్ రేటు ప్రకారం చార్జీలు వసూలు చేస్తున్నట్లు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై వివరణ ఇచ్చారు. ఇది తప్పుడు ప్రచారమని, దురుద్దేశ పూరితంగా చేస్తున్న వీటిని నమ్మవద్దన్నారు. పబ్లిక్ సెలవులు, విద్యుత్ వైఫల్యాలు, లోడ్ రిలీఫ్‌ల కారణంగా మాత్రమే కొంత మంది వినియోగదారుల విషయంలో నెలవారీ మీటరు రీడింగ్‌లు ఆలస్యంగా తీసుకోబడతాయని పేర్కొన్నారు. బిల్లింగ్ జాప్యం జరిగినప్పుడు తగిన బిల్లు మొత్తాన్ని నిర్ధారించడానికి అత్యంత హేతు బద్ధమైన, న్యాయబద్ధమైన విధానాన్ని అవలంబస్తామని వెల్లడించారు. మీటర్ రీడింగ్‌లను వివిధ తేదీల్లో అంటే ఆలస్యంగా తీసుకోవడం వల్ల గృహ వినియోగదారులపై అదనపు బిల్లింగ్ భారాన్ని నివారించడానికి నెల మొత్తం రోజులకు వాస్తవ వినియోగాన్ని విభజించడం ద్వారా బిల్లు వస్తుందని తెలిపారు.

## సింగరేణి ఎన్నికలు ఇప్పట్లో సాధ్యం కాదు

లేబర్ కమిషనర్ వద్ద సంస్థ అధికారుల స్పష్టీకరణ

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త :** సింగరేణి కాలరీస్‌లో గుర్తింపు సంఘానికి ఎన్నికలు జరిపే విషయమై ఇప్పట్లో సాధ్యం కాదని ఆ సంస్థ అధికారులు స్పష్టం చేశారు. ఇప్పుడు ఎన్నికలు నిర్వహించినట్లయితే బొగ్గు ఉత్పత్తికి తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో హైదరాబాద్‌లోని కేంద్ర కార్మిక శాఖ డిప్యూటీ చీఫ్ కమిషనర్ వద్ద సింగరేణి అధికారులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా బొగ్గు అవసరాలు అత్యవసరం కావడంతో అందుకు తగినట్లుగా ఉత్పత్తిపై దృష్టిసారించాల్సి ఉందని పేర్కొన్నారు. మరో మూడు నెలల్లో ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో ఎన్నికలు నిర్వహిస్తే బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల్లో వెనుకబడి పోతామని సింగరేణి అధికారులు తెలిపారు. ఇక మిగిలిన నాలుగు నెలలే బొగ్గు ఉత్పత్తికి కీలకమని వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసిన తదుపరి ఎన్నికలు నిర్వహించేందుకు తమకు ఎటువంటి అభ్యంతరం లేదని లేబర్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.

## రూ.6,800 కోట్లతో థర్మల్ ప్లాంట్‌కు టెండర్లు

సింగరేణి సిఎండి శ్రీధర్

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త :** సింగరేణి ఆధ్వర్యంలో 6,800 కోట్ల రూపాయలతో 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంటు ఏర్పాటుకు సంబంధించి టెండర్ ప్రక్రియ జరుగుతోందని ఆ సంస్థ సిఎండి శ్రీధర్ తెలిపారు. హైదరాబాద్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్లాంటు నిర్మాణం పనులు జనవరి నుండి ప్రారంభించాలని సూచించారు. ఇందుకు కార్యచరణ ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. ఈ ప్లాంట్‌ను జైపూర్ వద్దగల 1200 మెగావాట్ల ప్లాంటు ఆవరణలో నెలకొల్పబోతున్నట్లు చెప్పారు.

కాగా ఇప్పటికే నిర్మాణంలో ఉన్న 15 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంటను వచ్చే మార్చి నాటికి ప్రారంభించాలన్నారు. వీటిలో తొలి 5 మెగావాట్ల యూనిట్‌ను ఈ నెలాఖరుకే ఉత్పత్తి జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మూడో దశలో 66 మెగావాట్లను జూన్‌కు పూర్తి చేయాలని పేర్కొన్నారు. అలాగే పర్యావరణ హిత చర్యలో భాగంగా థర్మల్ ప్లాంట్‌లో 700 కోట్ల రూపాయలతో నిర్మించనున్న ఫ్లు గ్యాస్ డీసల్ఫరైజేషన్ యూనిట్ నిర్మాణం పనులు సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

## అంబేద్కర్ ఒక వ్యక్తి కాదు.. ఓ వ్యవస్థ

మాజీ ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** అంబేద్కర్ ఒక వ్యక్తి కాదు, ఆయన ఒక వ్యవస్థ అని మాజీ ఎంపి మల్లు రవి అన్నారు. మంగళవారం రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గాంధీభవన్‌లో నివాళులు అర్పించారు. టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్‌కుమార్, సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి, కుమార్‌రావు, అధికార ప్రతినిధి కల్వ సుజాత, అల్లం భాస్కర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లు రవి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా మాట్లాడేందుకు రాజ్యాంగ హక్కు కల్పించిందన్నారు. దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన నాయకులు అంబేద్కర్ దేశంలో మోడి ప్రజల హక్కులను హరిస్తున్నారు. దేశంలో వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వ రంగాలకు ప్రైవేటు పరం చేస్తూ రిజర్వేషన్స్ నీరు గారుస్తున్నారు. వీటిన్నింటినీ వ్యతిరేకిస్తూ రాహుల్‌గాంధీ భారత్ జోడో పాదయాత్ర చేపట్టారు. రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి ఒక్కరూ మోడి, కెసిఆర్ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఏకం కావాలన్నారు.

ప్రజాస్వామ్యం, రాజ్యాంగ హక్కులను పూర్తిస్థాయిలో పొందేందుకు ఐక్యం పోరాడాలన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తి పోరాటం జరపాలి. సిద్దిపేటలో డబుల్‌బెడ్ ఇల్లు రాలేదని ఒక ఎస్టీ యువకుడు ఆత్మహత్య చేసుకున్నారు. సెల్ఫీ వీడియోలో తనకు జరుగుతున్న అన్యాయం వివరిస్తూ ప్రాణాలు వదిలారు. డబుల్ బెడ్ రూం ఇల్లు మంజూరులో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్యంగా వల్లనే ఇలాంటి ఆత్మహత్యలు జరుగుతున్నాయి. కెసిఆర్ ఇప్పటికైనా డబులన బెడ్ రూం ఇళ్ల మంజూరులో అవతకవలపై సమీక్ష చేయాలి ఉద్యోగాలు రాక నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పోడు భూములకు ప్రభుత్వం గుంజుకుంటుందన్నారు. కెసిఆర్ జిల్లాలో కలెక్టర్ కార్యాలయంలో ఓపెనింగ్‌లకు వెళుతూ ఎన్నికలు ప్రచారం చేసుకుంటున్నారు.

నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ చైర్మన్ ఎస్సీ రిజర్వు అయినా నాన్ ఎస్సీనీ చైర్మన్ చేయడం సరికాదు. ఎస్సీ రిజర్వు స్థానంలో నాన్ ఎస్సీకి ఎలా పదవి ఇస్తారు. దీనిపై ప్రభుత్వం స్పందించకపోతే కాంగ్రెస్ పక్షాన ఆందోళన చేపడతామన్నారు.




ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న పద్మాచారి, సురేష్‌కుమార్, సయ్యద్ తదితరులు

## ప్రభుత్వ ఉద్యోగులపై ఉద్దేశపూర్వక వేధింపులు సరికాదు

తెలంగాణ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పద్మాచారి

**హైదరాబాద్, డిసెంబరు 6,ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగులపై అవినీతి నిరోధకశాఖ ఉద్దేశపూర్వకంగా వేధింపులకు గురిచేయడం సరికాదని తెలంగాణ ఉద్యోగుల సంఘం సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు పద్మాచారి అన్నారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ జల్పల్లి మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్, ఆయన కుటుంబసభ్యులపై ఏసీబీ అధికారులు తీరు అమానుషమని అన్నారు. ఈఏడాది జూలై మొదటి వారంలో జల్పల్లి మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్ ఇంటిపై ఏసిబి అధికారులు తనిఖీ చేపట్టారని, అక్రమంగా ప్రవీణ్‌కుమార్‌తోపాటు ఆయన భార్య ఇతర కుటుంబసభ్యులపై భౌతిక దాడులకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ పేరిట ఇలాంటి వేధింపులకు పాల్పడటం విచారకరమన్నారు. చట్టం పరిధిలో చర్యలు తీసుకోవాలి కానీ వ్యక్తిగత కక్షలతో వేధింపులకు పాల్పడమేంటని ప్రశ్నించారు. తనిఖీలు చేపట్టిన క్రమంలో ఆయన ఇంటిలో ఐదుకోట్లు దొరకాయంటూ తప్పుడు ప్రచారం చేశారని ఆరోపించారు. ప్రవీణ్ కుమార్‌పై చేసిన ఆరోపణలు ఇప్పటివరకు నిరూపించలేదని, నేటికి ఆకేసు తేలకపోవడంతో వేతనాలు లేక వారి కుటుంబసభ్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తనకు జరిగిన అన్యాయంపై పోలీసులను ఆశ్రయిస్తే ఫిర్యాదు కూడా తీసుకోలేదని ..దీంతో విధిలేని పరిస్థితుల్లో న్యాయస్థానాన్ని ఆశ్రయించారన్నారు. అవినీతికి పాల్పడే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటే తమకు అభ్యంతరం లేదని అదే సమయంలో ఉద్దేశ పూర్వకంగా వేధింపులకు పాల్పడితే ఉద్యోగుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసిన వారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సురేష్‌కుమార్, సయ్యద్, కృష్ణమూర్తి, డాక్టర్ త్రివిక్రం తదతరులు పాల్గొన్నారు.

## మంత్రి మల్లారెడ్డి ఏం మాట్లాడినా వివాదాస్పదమే

● ఆయనను వెంటనే మంత్రివర్గం నుంచి తొలగించాలి

● రెడ్డి జాగృతి, రెడ్డి ఉమెన్స్ అసోసియేషన్ డిమాండ్

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** మంత్రి మల్లారెడ్డి ఏం మాట్లాడినా వివాదా స్పదమే అవుతుందని, ఆయనకు మంత్రిగా కొనసాగే అర్హత లేదని వెంటనే ఆయన్ను మంత్రివర్గం నుంచి తొలగించాలని రెడ్డి జాగృతి, రెడ్డి ఉమెన్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్ట శ్రీనివాస్‌రెడ్డి, జాతీయ అధ్యక్షుడు కాంతల నారాయణరెడ్డి, ఉమెన్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు నూకల పద్మారెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లారెడ్డి ఇటీ వల మాట్లాడుతూ రెడ్డి అమ్మాయిలు కోడళ్లుగా వస్తే కిట్టీ పార్టీలు, పబ్‌లు, ఇతర పార్టీలంటూ తిరుగతారని, రెడ్డి అమ్మాయిలను కోడలిగా చేసుకోవద్దని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. ఇది కేవలం రెడ్డిల విషయమే కాదని.. హిందూ వ్యవస్థలోని కోడలు వ్యవస్థను కించపరిచారన్నారు. దీనిపై వెంటనే ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సిఎం కెసిఆర్ ఇటీవల మహబూబ్‌నగర్ మీటింగ్‌లో మల్లారెడ్డిని టైగర్ మల్లారెడ్డి అన్నారని ఆయన ప్రవర్తనలో ఎక్కడ టైగర్‌లా ఎక్కడ కనిపించిందో చెప్పాలన్నారు. మల్లారెడ్డి ప్రవర్తన వల్ల ఇతర రెడ్ల ప్రతిష్ట దెబ్బతింటుందన్నారు. భవిష్యత్‌లోనూ మల్లారెడ్డి వంటి వ్యక్తులను గెలిపించవద్దని రెడ్డి జాగృతి తరపున పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రెడ్డి జాగృతి మహిళా అధ్యక్షు రాలు మంజులారెడ్డి, గీతారెడ్డి, దేవిరెడ్డి విజితారెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి, పద్మారెడ్డి తదితరులు

## దేశవ్యాప్తంగా 10 వేల థియేటర్ల నిర్మాణం

కేంద్ర ప్రభుత్వ కీలక నిర్ణయం

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త :** ఎంటర్‌టైన్‌మెంట్ రంగాన్ని ప్రోత్సహించే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా దేశ వ్యాప్తంగా 10 వేల థియోటర్లను నిర్మించనుంది. కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆధ్వర్యంలోని సిఎస్‌సి ఇ గవర్నెన్స్ సర్వీసెస్ దేశంలోని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ థియోటర్లను ఏర్పాటు చేయనుంది. అక్టోబర్ సినిమాస్ సంస్థతో కలిసి 2024 సంవత్సరం చివరి నాటికి గ్రామీణ ప్రాంతాల్లో ఈ 10 వేల సినిమా థియోటర్లను ప్రారంభించాలని నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ, సిఎస్‌సి ఇ గవర్నెన్స్ దీనికి సంబధించి అక్టోబర్ సినిమాస్ సంస్థతో ఒప్పందం చేసుకున్నాయి. అతి తక్కువ ధరకే థియోటర్‌ను కట్టించేలా ఈ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంలో భాగంగా గ్రామీణ నప్రాంతాల్లో 100 నుండి 200 సీటింగ్ సామర్థ్యంతో ఉన్న చిన్న సినిమా థియోటర్లను ప్రారంభించాల్సి ఉంటుంది. 2023 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి 1,500 థియోటర్లు, 2024 సంవత్సరం చివరి నాటికి మరో 10 వేల థియోటర్లను నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యాలను నిర్ధారించింది. ఇందులో యువత, వ్యాపారవేత్తలతో పాటుగా, ఆసక్తి కలిగిన వారిని కూడా భాగస్వామ్యం చేయనుంది. ఈ మేరకు అక్టోబర్ సినిమాస్ సంస్థ ఒక ఆఫర్‌ను కూడా ప్రకటించింది. కేవలం 21 వేల రూపాయలు చెల్లించి ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, కేవలం 15 లక్షల రూపాయల్లో థియోటర్ కట్టిస్తామని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం సహాకారాన్ని అందించనుందని తెలిపింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం మంగళవారం ఒక ప్రకటనను కూడా విడుదల చేసింది. ఇప్పటికే దీనికి సంబంధించి 5 వేల మంది ఆసక్తి చూపిస్తూ రిజిస్టర్ చేసుకున్నారని వెల్లడించింది. మీలో ఎవరికన్నా థియోటర్ కట్టాలి అని ఆసక్తి ఉంటే వాళ్లు వెబ్ సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపింది.

## పిల్లలే దూరమైతే ఇక నా బతుకెందుకు?

భర్త వేధింపులు తట్టుకోలేక పుట్టింట్లో మహిళ ఆత్మహత్య

● భర్త ఇంటి ముందు బంధువుల ధర్నా

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 6, ప్రభాతవార్త:** 'పిల్లలే నాకు దూరమైతే నేనెం దుకు బతకాలి.. ఇంకెందుకు నా బతుకంటూ' బాగ్‌లింగంపల్లికి చెందిన గృహిణి పుట్టింట్లో ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం జరిగింది. భర్త వేధింపులు కారణంగానే ప్రాణాలను కోల్పోయిన విషయాన్ని మృతురాలు సూసైడ్ నోట్ ద్వారా తెలుసు కున్న బంధువులు, తల్లిదండ్రులు కూతురు మృతదేహంతో బాగ్‌లింగంపల్లిలోని సంజీవయ్యనగర్ బస్తీలో భర్త ఇంటి ముందుకు వచ్చి ఆందోళనకు దిగారు. 10 యేళ్ల కింద వివాహం జరిగి ఇద్దరు పిల్లలు కలిగినా, తరచూ శారీరకంగా, మానసికంగా వేధింపు లకు గురిచేస్తున్నారని, చివరకు బిడ్డలను సైతం దూరం చేయడంతో మాన సికంగా కుంగిపోయిన ఆ మహిళ తీవ్రమనోవేదకు గురై ఆత్మహత్యకు పాల్పడింది. వివరాలు ఇలా ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం అంతమ్మ గూడకు మల్లయ్య-సత్యమ్మ పెద్ద కుమార్తె శ్రీలత(30)కు పదేళ్ల కింద బాగ్‌లింగం పల్లికి చెందిన గడ్డం సాగర్‌తో వివాహమైంది. వీరికి చెర్రి(7), హనీ(6) ఇద్దరు పిల్లలు ఉన్నారు. డీజే సౌండ్ సిస్టమ్‌లో పనిచేసే సాగర్ బిజెపి నేత సతీష్‌కు స్వయానా అన్నయ్య. కొన్నేళ్లుగా భర్త సాగర్ మద్యానికి అలవాటుపడి భార్య శ్రీలతను శారీరకంగా మానసికంగా వేధిస్తున్నట్లు తెలుస్తోంది. అదనపు కట్నం తీసుకురావాలంటూ తీవ్ర ఇబ్బందులకు గురిచేసినట్లు బంధువులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా, అమ్మ వద్దకు వెళితే చనిపోతారనీ, అమ్మకు దెయ్యం పట్టిందంటూ పిల్లలను తండ్రి సాగర్ భయభ్రాంతులకు గురిచేసినట్టుగా తెలుస్తోంది. ఈ నేథ్యంలో ఇటీవల శ్రీలత పుట్టింటికి వెళగా.. పిల్లలను నా వద్దనే ఉంటారు, నీకు విడాకులు ఇస్తున్నా అంటూ ఓ న్యాయవాది నోటీసు పంపినట్టుగా సమాచారం. ఆ నోటీసును కోర్టు నుంచి వచ్చిన విడాకులుగా భావించిన శ్రీలత తీవ్రభయాందోళనకు గురైనట్టు తెలుస్తోంది. పిల్లల కోసమే ఇన్నాళ్ల బతికాను, ఇక పిల్లలే దూరమైతే నేనెందుకు బతకాలే... నా బతుకెందుకు అంటూ ఇంట్లో ఎవరూ లేని సమయంలో (పుట్టింట్లో) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. చిక్కడపల్లి ఏసిపి యాదగిరి, స్థానిక సిఐ ఎన్.సంజయ్‌కుమార్, ఎస్ఐ వెంకటరమణి, సిహెచ్.శ్రీనివాస్‌రెడ్డి, సిహెచ్.నాగరాజు, కిరణ్‌కుమార్, లలిత, ఎ.సందీప్‌రెడ్డి, అభిలాష, శశిపాల్‌రెడ్డితోపాటు భారీగా మహిళా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



గడ్డం శ్రీలత (ఫైల్)

**భర్త ఇంటి ముందు బంధువుల ఆందోళన**

మంగళవారం ఉదయం ఐదున్నర గంటల నుంచి ఆరు గంటల మధ్య ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న శ్రీలత మృతదేహానికి స్థానిక పోలీసులు భువనగిరి ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం శ్రీలత మృతదేహంతో బాగ్‌లింగంపల్లి సంజీవయ్య నగర్‌లోని గడ్డం సాగర్ నివాసం ముందు తల్లిదండ్రులు, బంధువులు సాయంత్రం4 గంటల నుంచి రాత్రి వరకు ఆందోళన చేస్తూనే ఉన్నారు. శ్రీలత మరణానికి కారకులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.



పంజాగుట్ట చౌరస్తాలో దీక్ష చేస్తున్న మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య

## పంజాగుట్ట సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహం పెట్టాల్సిందే

పునఃప్రతిష్ట కోసం చెన్నయ్య నిరాహారదీక్ష .. అడ్డుకున్న పోలీసులు

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** పంజాగుట్ట సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టేవరకు ఉద్యమాన్ని ఆపేది లేదని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని పంజాగుట్ట చౌరస్తాలోని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి విగ్రహా పునఃప్రతిష్టకోసం నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు అడ్డు కుని వారిని అరెస్ట్‌చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లా డుతూ తాము దీక్ష చేస్తుంటే పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిం చారు. మూడు సంవత్సరాల క్రితం అంబేద్కర్ విగ్రహాన్ని పోలీసులు, మున్సిపల్ అధికారులు కలిసి ధ్వంసంచేసి డంపింగ్ యార్డ్‌లో పడివేశారని అప్పటి నుంచి పంజా గుట్ట చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం పునఃప్రతిష్టకోసం ఎన్నో పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. అంబేద్కర్ విగ్రహం పునః ప్రతిష్టించే వరకు అన్ని సంఘాలను కలుపుకుని పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ దీక్షలో మాలమహానాడు రాష్ట్ర జనరల్ సెక్రటరీ మన్నే శ్రీధర్‌రావు, నల్గొండ జిల్లా అధ్యక్షుడు మధుబాబు, పంజాగుట్ట విగ్రహా కమిటీ అధ్యక్షుడు పుణ్య భానుప్రకాశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కాడల వినయ్‌కుమార్‌తోపాటు తెలంగాణ, ఎపి రాష్ట్రాలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలంటూ

# నేడు రాజ్‌భవన్ ముట్టడి

దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) దేశవ్యాప్తంగా ఉద్య మించనున్నట్టు సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు తెలిపారు. అందులో భాగంగా నేడు(బుధవారం) తెలంగాణ రాష్ట్రంలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం చేపడుతున్నట్టు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, ఎన్ బాల మల్లేష్, తక్కల్లపల్లి శ్రీనివాస్‌తో కలిసి మంగళవారం సీపీఐ రాష్ట్ర కార్యాలయం ముగ్దూమ్ భవన్‌లో మీడియాతో తెలిపారు.

గవర్నర్ వ్యవస్థతో ఏమాత్రం ఉపయోగం లేదన్నారు. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి చెందిన నాయకులను గవర్న ర్లుగా నియమించుకుని వారికి ఉపయోగపడేలాగా చేసుకుంటున్నారని విమర్శిం చారు. తెలంగాణ గవర్నర్‌గా కొనసాగుతున్న తమిళిసై సౌందరరాజన్ తమిళనాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉండగా.. గవర్నర్‌గా నియమించారని గుర్తు చేశారు. ఇలా పార్టీలకు చెందిన నేతలను గవర్నర్లుగా నియమించడంతో రాజ్యాంగ వ్యవస్థలు దెబ్బతింటున్నాయని అన్నారు.

రాజ్యాంగబద్ధంగా నియమితులైన గవర్నర్లు రాజ్యాం గాన్ని కాపాడటం కోసం పనిచేయకుండా.. వారు ఏ పార్టీ వారైతే ఆ పార్టీకి అను కూలంగా వ్యవహారిస్తున్నారని అన్నారు. గవర్నర్లతో ప్రభుత్వాలకు, న ప్రజలకు ఏ రకంగానూ ఉపయోగం లేదన్నారు. అందుకే గవర్నర్ల వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు(బుధవారం) రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమం చేపడుతున్నట్టు తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ నెల 19న నిర్వహించాలని పార్టీ నిర్ణయించినట్టు తెలిపారు. జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 3, 4 తేదీల్లో ఢిల్లీలో సీపీఐ జాతీయ కార్యవర్గ సమావేశాలు జరిగాయన్నారు. జాతీయ కార్యవర్గ సమావేశంలో గవర్నర్ల వ్యవస్థ రద్దు కోసం ఆందోళన కార్యాక్రమాలను నిర్వ హించాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఈ నెల 26న పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని నిర్ణయించినట్టు చెప్పారు. అలాగే జనవరి 26న రాజ్యాంగ పరిరక్షణ పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.

# ఫాంహౌస్ కుట్ర కేసు..హైకోర్టులో వాడివేడిగా వాదనలు

## ఇద్దరి లుకవుట్ నోటీసులు ఆపాలని న్యాయస్థానం ఆదేశం.. విచారణ నేటికి వాయిదా

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఫాం హౌస్ కుట్ర కేసుకు సంబంధించి హైకోర్టులో మంగళవారం మరోసారి వాడి వేడి గా వాదనలు జరిగాయి. ఈ కేసుకు సంబంధించి సిట్ తరఫున సుప్రీం కోర్టు న్యాయవాది దుశ్యంత్ దవే, సంతోష్ సహా మిగతా ఇద్దరి తరఫున డిఫెన్స్ న్యాయవాది గా మహేష్ జెట్మాలని కోర్టులో తమ వాదనలు వినిపించారు. ఈ కేసులో డిఫెన్స్ న్యాయవాదిగా వున్న మహేష్ జెట్మాలని తన వాదనలు వినిపిస్తూ ఫాం హౌస్ కుట్ర కేసు అంతా గందరగోళంగా వుందని దీనిపై సిట్ పోలీసుల విచారణ అడ్డగోలుగా వుందని, ఎవరినిపడితే వారిని అనుమానితులుగా, నిందితులుగా చూపుతున్నారని కోర్టుకు నివేదించారు. ఈ నేపథ్యంలో ఫాం హౌస్ కుట్ర కేసును రాష్ట్ర పోలీసు విభాగం నుంచి తప్పించి సిబిఐ లేదా స్వతంత్ర దర్యాప్తు సంస్థ ద్వారా విచారణకు ఆదేశిం చాలని ఆయన కోరారు. కేవలం రాజకీయ లబ్ది కోసమే ఈ కేసును నమోదు చేశారని ఆయన వాదించారు. ఈ కేసుతో ఎలాంటి సంబంధం లేని సంతోష్, జగ్గుస్వామి సహా ఇంకొందరి పేర్లను ఇందులో చేర్చడం వెనుక భారీ కుట్ర వుందని ఆయన కోర్టుకు తెలిపారు. అయితే డిఫెన్స్ న్యాయవాది మహేష్ జెట్మాలని వాదనలతో సిట్ త రఫున వాదించిన దుశ్యంత్ దవే విభేదించారు. డిఫెన్స్ న్యాయవాది చెబుతున్నదంతా అభూతకల్పనగా వుందని ఆయన అన్నారు. ముగ్గురు నిందితులు ఎంఎల్ఎలకు కొనుగోలు చేసేందుకు వచ్చి రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయారు. ఈ విషయం బహిరంగ రహస్యమేనని ఆయన కోర్టుకు వెల్లడించారు. తామ ఎంఎల్ఎలను కొనేందుకు వ చ్చాయని నిందితులే స్వయంగా వెల్లడించిన విషయాన్ని సిట్ పోలీసులు ఇప్పటికే కోర్టుకు నివేదించారని దుశ్యంత్ దవే తెలిపారు. దీంతో పాటు ఈ సందర్భంగా ము గ్గురు నిందితులు సంతోష్ సహా ఇతరులతో జరిపిన ఫోన్ సంభాషణలు, వాట్సాప్ చాటింగ్‌ల వివరాలను కూడా కోర్టుకు ఇవ్వడం జరిగిందని దవే తెలిపారు. ఈ కేసు లో పట్టుబడ్డ రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌లతో తమకు ఎలాంటి సంబంధాలు లేవంటూనే వారిని రక్షించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆ యన ఆరోపించారు. సిట్ విచారణలో అనేక సంచలన విషయాలు వెలుగు చూశాయని, ఈ క్రమంలోనే సంతోష్, జగ్గుస్వామి, తుషార్‌తో పాటు మరికొందరికి సిట్ నోటీసులు జారీ చేసిందని ఆయన కోర్టుకు వెల్లడించారు. ఈ కేసులో నిందితులు మాట్లాడిన విషయాలు రికార్డు అయ్యాయని, వీటిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపామని, త్వరలోనే వీటికి సంబంధించి నివేదిక కోర్టుకు సమర్పిస్తామని, అప్పుడు దొరలెవరో...? దొంగలెవరో...? తేలిపోతుందని దవే తెలిపారు. ఈ కేసుకు సంబంధించి డి విజన్ బెంచ్ ఆదేశాలు చాలా స్పష్టంగా వున్నాయని, ఈ తరుణంలో సిబిఐ విచారణ కోరడం ఎంతమాత్రం సరికాదని ఆయన అన్నారు. రెండు వైపుల వాదనలు విన్న హైకోర్టు ఈ కేసులో సిఆర్‌పిసి 41 కింద సంతోష్, జగ్గుస్వాయి, తుషార్‌లకు జారీ అయిన తాఖీదులపై చట్టబద్ధకు సంబంధించిన విషయాన్ని తాము విచారిస్తామని, అప్పటి వరకు వీరి పేరిట జారీఅయిన లుకవుట్ నోటీసులను నిలుపుదల చేయాలని హైకోర్టు సిట్‌ను ఆదేశించింది. దీని పై తదుపరి విచారణను బుధవారానికి వాయి దా వేసింది.

దక్షిణకొరియా సినిమాలు చూసినందుకు

## ఇద్దరు విద్యార్థులకు ఉత్తరకొరియాలో మరణశిక్ష

**సియోల్, డిసెంబరు 6:** రెండు నెలల క్రితం దక్షిణకొరియా సినిమాలు, వీడియోలు చూశారని..ఇద్దరు విద్యార్థులకు ఉత్తరకొరియా మరణశిక్ష విధించింది. ఉత్తర కొరియాలోని ర్యాంగాంగ్ ప్రావిన్స్ ప్రాంతం చైనా సరిహద్దులకు దగ్గరగా ఉంది. ఈ ప్రాంతానికి చెందిన ఇద్దరు హైస్కూల్ విద్యార్థులు అక్టోబర్ నెలలో దక్షిణకొరియా సినిమాలు, అమెరికన్ డ్రామాలు చూశారని ఉత్తరకొరియా అధికారులు వారిపై నేరారోపణ చేశారు. ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించినందుకు వారికి మరణశిక్ష విధించి బహిరంగంగా కాల్చి చంపినట్లు ది ఇండెపెండెంట్ వార్తా సంస్థ పేర్కొంది. ఉత్తరకొరియా చట్టాల ప్రకారం దక్షిణకొరియాతోపాటు మరికొన్ని దేశాలకు చెందిన సినిమాలు, డ్రామాలు, వీడియోలు చూడటం, పంపిణీ చేయడం నేరం. ఆ నేరానికి పాల్పడ్డవారు మైనర్లు అయినాసరే మరణశిక్ష విధిస్తారు.

దక్షిణకొరియాతో కొన్ని దశాబ్దాలుగా ఉత్తరకొరియాకు వైరం నెలకొంది. దాంతో, దక్షిణకొరియా అంటేనే ఆగ్రహంతో ఊగిపోతుంది. ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జోంగ్ ఉన్‌ది కరడుగట్టిన నియంత స్వభావం. ఇతర దేశాల సంస్కృతి ప్రభావం తమ దేశ పౌరులపై పడకుండా టివి, రేడియో ప్రసారాలపై ఆంక్షలు విధించారు. కూల్‌డ్రింక్స్, దుస్తులు, హెయిర్‌స్టైల్ లాంటివాటిపైనా ఆంక్షలు విధిస్తూ చట్టాలు తీసుకొచ్చారు. చట్టాలను ఉల్లంఘించినవారిపై కఠిన శిక్షలు అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

## నేడు మీడియాతో ప్రధాని ఇష్టాగోష్టి



**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** ప్రధాని నరేంద్రమోడీ బుధవారం మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించనున్నారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా మీడియా ప్రతినిధులతో మోడీ ముచ్చటిస్తారని లోక్‌సభ సెక్రటేరియట్ మంగళవారం వెల్లడించింది. సాధారణంగా బహిరంగసభలు, టివిలు, రేడియో ద్వారా ప్రసంగాలు చేసే ప్రధాని మోడీ.. ప్రెస్ కాన్ఫరెన్స్ ద్వారా మీడియా ప్రతినిధులతో మాట్లాడటం అరుదు. ఈ నేపథ్యంలో ప్రధాని ఇష్టాగోష్ఠి పట్ల ఆసక్తి నెలకొంది. బుధవారం నుంచి ఈ నెల 29 వరకు జరిగే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో అధికార, ప్రతిపక్షాలు తమ అస్త్ర, శస్త్రాలతో ఇప్పటికే సిద్ధమయ్యాయి. దేశంలో నిత్యావసరాల ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్యలాంటివాటిపై ప్రభుత్వాన్ని నిలదీయనున్నట్లు ప్రతిపక్షాలు ఇప్పటికే సంకేతాలిచ్చాయి. మహిళా రిజర్వేషన్ బిల్లును ఈ సమావేశాల్లోనే తీసుకురావాలని బిజూ జనతాదళ్ డిమాండ్ చేస్తోంది. జనాభా నియంత్రణ బిల్లును తీసుకురావాలని శివసేనకు చెందిన శిండే వర్గం కోరుతోంది. ఈ నేపథ్యంలో ప్రధాని మీడియా ముందు ఏ అంశాల్ని ప్రస్తావిస్తారు..? మీడియా ప్రతినిధులకు ప్రశ్నలు అడిగేందుకు ఏమేరకు అవకాశం కల్పిస్తారన్నదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది.

## పౌల్ట్రీలకు అందుబాటులో కోళ్ల దాణా

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త :** పౌల్ట్రీలకు అందుబాటులో కోళ్ల దాణాను సరఫరా చేసిన ప్రభుత్వం వాటిని ఆదుకోవడం జరిగింది. ఇందులో భాగంగా జూలై 2018లో టన్ను 12,180 రూపాయల చొప్పున టన్నుకు నిర్ణయించింది. టన్నుకు 12 వేల రూపాయల చొప్పున దాదాపు లక్ష టన్నులను కోళ్ల ఫారాలకు కేటాయించింది. ఇదే ఏడాది సెప్టెంబరులో క్లిష్ట పరిస్థితులను అధిగ మించేందుకు 2.09 లక్షల టన్నుల మొక్కజొన్నలను



టన్ను 14 వేల రూపాయల చొప్పున సరఫరా చేసింది. 2019 ఫిబ్రవరిలో కోళ్ల ఫారాలకు సుమారు 4.16 లక్షల టన్నుల మొక్కజొన్నలను టన్నుకు 18 వేల రూపాయలకు సరఫరా చేసింది. ఈ విధంగా ప్రభుత్వం సరఫరా చేసిన మొక్క జొన్నలను తెలంగాణలోని పౌల్ట్రీలకు సరఫరా చేసింది. అంతేకాకుండా గ్రాస్ వెయిట్ ఆధారిత కొనుగోలు, రవాణా ఖర్చులు, హమాలీలు, గోనె సంచుల వ్యయం తదతర వాటిని ప్రభుత్వం భరించింది. ఈ విధంగా మొత్తం మొక్కజొన్నల విలువ 1,161.92 కోట్ల రూపాయలుగా ఉంటుందని పౌల్ట్రీ పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. కాగా మొక్కజొన్న సరఫరా ప్రక్రియలో ప్రతీ సారి సుమారు 900 లేయర్ కోళ్ల ఫారాలు, 600 బ్రాయిలర్ ఫారాలు, బ్రీడర్స్‌కు సరఫరా చేయడం జరిగింది. కోళ్ల పరిమాణం ప్రకారం పౌల్ట్రీలకు మొక్కజొన్నలు ఇవ్వడం జరిగినట్లు వాటి నిర్వాహకులు వెల్లడించారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 11

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 6:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 11 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,148 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 5257 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,81,48,868 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,36,974మంది కోలుకోగా (99.50శాతం) మంగళవారం 9 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 63కు చేరింది. మంగళవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో9 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

ఫాంహౌస్ కుట్ర కేసు..

## ఎసిబి కోర్టులో పోలీసులకు షాక్..

## మెమో కొట్టివేత

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఫాం హౌస్ కుట్ర కేసులో పోలీసులకు మరో షాక్ తగిలింది. ఇప్పటికే ఈ కేసులో తాఖీదులు అందుకున్న బిజెపి సీనియర్ నేత బిఎల్ సంతోష్, కేరళకు చెందిన వైద్యుడు జగ్గుస్వామి, బిడిజెఎస్ అధ్యక్షుడు తుషార్‌లతో పాటు వారి అనుచరులు ముగ్గురు కోర్టులను ఆశ్రయించి స్టే పొందడం తెలిసిందే. తాజాగా ఇదే కేసులో మరో నలుగురిని నిందితులుగా చేరుస్తూ పోలీసులు దాఖలు చేసిన మెమోను ఎసిబి కోర్టు కొటి వే సింది. ఈ కేసులో అనుమానితులుగా వున్న బిఎల్ సంతోష్, తుషార్, జగ్గుస్వామి, న్యాయవాది శ్రీనివాస్‌లను నిందితులుగా చేరుస్తూ మొయినాబాద్ పోలీసులు ఎసిబి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గత నెల 22వ తేదీన దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై నాంపల్లిలోని ఎసిబి కోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా పోలీసుల తరపు న్యాయవాది, డిఫెన్స్ న్యాయవాది తమ తమ తరపున వాదనలు వినిపించారు. ఇరువర్గాల వాదనలు విన్న ఎసిబి కోర్టు పోలీసుల మెమోను కొటి వేసి ంది. పోలీసులు దాఖలు చేసిన మెమో సవ్యంగా లేదని ఆ సందర్భంగా ఎసిబి కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ కుట్ర కేసు వెలుగు చూసిన సమయంలో ఈ నలు గురు అక్కడ లేరని, ఈ క్రమంలో వారిని ఎలా నిందితులుగా చేరుస్తారని న్యాయస్థానం ప్రశ్నించింది.

**ఎసిబి కోర్టు తీర్పును హైకోర్టులో సవాల్ చేయాలని పోలీసుల నిర్ణయం**

ఇదిలావుండగా నలుగురు అనుమానితులను నిందితులుగా చేర్చడంపై ఎసిబి కోర్టు అసంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు దీనికి సంబంధించిన మెమోను కొట్టివేయడం పై సిట్ పోలీసులు హైకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించారని సమాచారం. గతంలో ఇదే కేసులో అరెస్టయిన రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌లను రిమాండుకు తరలించేందుకు ఎసిబి కోర్టు నిరాకరించడం తెలిసిందే. దీనిపై అప్పట్లో సైబరాబాద్ పోలీసులు హైకోర్టును ఆశ్రయించి రిమాండుకు తరలించడం విదితమే. తాజాగా ఎసిబి కోర్టు మెమోను కొట్టివేయడంపైనా ఇదే తరహాలో వ్యవహరించాలని సిట్ పోలీసులు నిర్ణయించారని తెలిసింది. దీనిపై రెండు మూడు రోజుల్లో హైకోర్టు లో పిటిషన్ దాఖలు చేసే వీలుందని సమాచారం

## రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పోలీసుల చర్యలు

● కీలక రహదారులపై రాత్రి వేళల్లో బారికేడ్ల ఏర్పాటు

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** జంట నగరాలలో పలు ప్రాంతాలలో రాత్రి 10 గంటల నుంచి తెల్లవారుజాము వరకు ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంతో వీటిని నివారించేందుకు సిటీ ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేబట్టారు. ఆయా ప్రాంతాలలో రాత్రి పది గంటల నుంచి తెల్లవారుజామున ఆరు గంటల వరకు ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు ట్రాఫిక్ పోలీసులు గుర్తించారు. ఈ మార్గాలలో ప్రమాదాలను నివారించేందుకు ఆయా ప్రాంతాల ట్రాఫిక్ పోలీసులకు బారికేడ్లను మంగళవారం పంపిణీ చేశారు. గోషామహల్‌లోని ట్రాఫిక్ శిక్షణా సంస్థలో జరిగిన ఓ కార్యక్రమంలో సిటీ ట్రాఫిక్ విభాగం ఇంఛార్జి చీఫ్ ఏ.ఆర్ శ్రీనివాస్ ట్రా ఫిక్ పోలీసులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏ.ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాత్రి వేళలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ట్రాఫిక్ పోలీసులు మరింత ని ఘా వుంచాలని, ముఖ్యంగా వేగంగా దూసుకువచ్చే వాహనాలపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. వేగంగా వచ్చే వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు కీలక చోట్ల బారికేడ్లను ఏర్పాటు చేయడం మంచి ఫలితాలను ఇస్తుందని ఆయన అన్నారు. గడచిన ఏడాది వ్యవధిలో రాత్రి పది గంట నుంచి తెల్లవారు జాము ఆరు గంటల వరకు జరిగిన ప్రమాదాలను చాలా వరకు తగ్గించామని ఆయన తెలిపారు. గత ఏడాది 121 ప్రమాదాలు జరగగా ఈ ఏడాది ఇప్పటి వరక 97కు తగ్గాయని ఆయన వెల్లడించారు. వచ్చే ఏడాది ఇవి మరింతగా తగ్గేలా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు ప్రకాష్ రెడ్డి, కరుణాకర్, అదనపు డిసిపి ప్రసాద్, రంగారా వు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాల్లో వాటిని నివారించేందుకు బారికేడ్లను పంపిణీ చేస్తున్న సిటీ ట్రాఫిక్ ఇంఛార్జి చీఫ్ ఏ.ఆర్ శ్రీనివాస్. చిత్రంలో డిసిపి కరుణాకర్, అదనపు డిసిపి ప్రసాద్ తదితరులు

## జి-20 సమావేశానికి హాజరైన రాజకీయ పార్టీల అధినేతలు, సిఎంలు

సిఎం కెసిఆర్ హాజరుకాకపోవడం తెలంగాణ ప్రజలను అవమానించడమే: తరుణ్‌చుగ్

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** జి-20 నాయకుల శిఖరాగ్ర సమావేశానికి భారతదేశం ఆతిథ్యం ఇస్తూ జి-20కి నాయకత్వం వహిస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రులు, రాజకీయ పార్టీల అధినేతల అభిప్రాయాలను సేకరించి నిమిత్తం ప్రధానమంత్రి నిర్వహించిన అఃలపక్ష సమావేశానికి తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ హాజరు కావడం విచారకరం అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి నాయకత్వంలో భారతదేశం సాధించిన ఈ అపూర్వ విజయం ప్రతి భారతీయుడికి గర్వకారణం అన్నారు. ఇది నిజంగా చారిత్రాత్మక ఘట్టం అన్నారు. విశ్వవ్యాప్తంగా ఉన్న భారతీయులు దీనిని వేడుకలు జరుపుకుంటున్నారు. సమాఖ్య స్ఫూర్తితో ప్రధాన మంత్రి నరేంద్రమోడి ఢిల్లీలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, రాష్ట్ర ముఖ్యమంత్రులు సమావేశాన్ని ఏర్పాడు చేశారన్నారు. సైద్ధాంతిక భావజాలలకు అతీతంగా రాజకీయ పార్టీల అధినేతలు, ముఖ్యమంత్రులు ఈ సమావేశాన్ని హాజరై తమ విలువైన సూచనలు ఇచ్చారు.

అయితే తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ మాత్రం ఈ సమావేశానికై గైర్హాజరై తెలంగాణ ప్రజలను అవమానించారన్నారు. కెసిఆర్ గురించి తెలిసిన వాళ్లకే ఇదేమీ పెద్దగా ఆశ్యర్యకరం కాదు. సిఎం కెసిఆర్‌కు రాజ్యాంగం పట్ల, దేశం పట్ల గౌరవం లేదన్నారు. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న ప్రధానమంత్రి తెలంగాణ రాష్ట్రానికి వచ్చినప్పుడు కనీసం మర్యాదపూర్వకంగా స్వాగతం పలికేందుకు కూడా కెసిఆర్ ముందుకు రాలేదన్నారు. ముఖ్యమంత్రి ఉన్న ఆయన ఎప్పుడూ ప్రతిపక్ష పార్టీలను సమావేశాలకు పిలవలేదన్నారు. కనీసం తన సొంత మంత్రివర్గ సహచరులను కూడా కలవరు అన్నారు. ఇది కెసిఆర్ పెత్తందారితనానికి నిదర్శనం అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనకు తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

ఆరోగ్యం బాగోలేదన్న వార్తల నేపథ్యంలో..

## క్రిమియా వంతెనను సందర్శించిన పుతిన్

**మాస్కో, డిసెంబరు 6:** ఇటీవల బాంబుదాడిలో దెబ్బతిన్న క్రిమియాలోని కెర్చ్ వంతెనను రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సందర్శించారు. పుతిన్ స్వయంగా మెర్సిడెస్ బెంజ్ కారును డ్రైవ్ చేస్తూ క్రిమియా వంతెనపై ప్రయాణించడాన్ని రష్యాలోని ఓ టివి ఛానల్ ప్రసారం చేసింది. ఆ సమయంలో పుతిన్ పక్కన డిప్యూటీ ప్రధాని మారాట్ ఖుసునులిన్ ఉన్నారు. ౕ వంతెన ఎడమవైపు దాడి జరిగింది. అది పనిచేసే స్థితిలోనే ఉందని అనుకొంటున్నాను. అయినప్పటికీ దాని మరమ్మతు పనులను పూర్తి చేయాలి. ఇప్పటికీ కొంత దెబ్బతిని ఉంది. దానిని తిరిగి సాధారణస్థితికి తీసుకురావాల్సి అని పుతిన్ పేర్కొన్నారు. దాదాపు 19 కిలోమీటర్ల పొడవైన ఈ వంతెనను 2018లో పుతిన్ ప్రారంభించారు. అప్పట్లో కూడా ఆయన స్వయంగా ట్రక్కుపై డ్రైవ్ చేస్తూ ప్రయాణించారు. టివి ప్రసారం చేసిన వీడియోలో వంతెన పరిస్థితిపై ఖుసునులిన్‌తో పుతిన్ సంభాషించడం కనిపిస్తుంది. 2023, జులై 1 వరకల్లా వంతెనకు మరమ్మతులు పూర్తి చేయాలని అక్టోబర్ 14న అధికారులను రష్యా ప్రభుత్వం ఆదేశించింది.

## వంశీరామ్ బిల్డర్స్‌లో ఐటి సోదాలు

≫ తనిఖీలు చేస్తున్నారు. మొత్తం హైదరాబాద్ నగర వ్యాప్తంగా 15 చోట్ల ఐటీ అధికారులు దాడులు చేస్తున్నారు. గత 25 సంవత్సరాలుగా వంశీరామ్ బిల్డర్స్ నిర్మాణ రంగంలో ఉంది. ఇప్పటికే వివిధ ప్రాంతాల్లో వంశీరామ్ బిల్డర్స్ 85 ప్రాజెక్టులు పూర్తి చేసింది. హైదరాబాద్‌లో ప్రస్తుతం ఏడు భారీ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతోంది. చేవెళ్లలో 250 ఎకరాల ఫామ్ లాండ్ విక్రయించింది. అలాగే ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్టుతో పాటు గతంలో పూర్తి చేసిన ప్రాజెక్టు వివరాలను కూడా అధికారులు సేకరిస్తున్నారు. ఇప్పటి వరకు వేల కోట్ల వ్యాపార లావాదేవీలు జరిపినట్లు గుర్తించారు. వంశీరామ్ బిల్డర్స్ భారీగా లాభాలు ఆర్జించినట్లు తెలుస్తోంది. లాభాలు తక్కువగా చూపి పన్ను ఎగవేతకు పాల్పడ్డారని ఐటీ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వచ్చిన లాభాలను తక్కువగా చూపి ఆ నిధులను ఇదర సంస్థల్లో పెట్టుబడులు పెట్టరాని భావిస్తోంది. ఇందులో భాగంగా ఉదయం ఆరున్నర గంటలకు 15 చోట్ల ఏకకాలంలో సోదాలు ప్రారంభించింది. ఇప్పటికే పలు కీలక డాక్యుమెంట్లను ఐటీ అధికారులు స్వాధీనం చేసుకన్నట్లు తెలుస్తోంది. గ్రీన్‌పార్క్ హోటల్ చైర్మన్ మల్లిఖార్జునరెడ్డి నివాసంలో ఐటీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఆవాస, గ్రీన్‌పార్క్ హోటళ్లకు చైర్మన్‌గా మల్లిఖార్జునరెడ్డి ఉన్నారు. మల్లిఖార్జునరెడ్డి బంధువుల నివాసాల్లోనూ ఐటీ అధికారులు సోదాలు చేస్తున్నారు.

# ఫోన్ నంబర్ లేని తెలంగాణ ఉన్నత విద్యా మండలి!

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉన్నత విద్యను పర్యవేక్షణ చేయడం కోసం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఉంది. ఉన్నత విద్య అంటే డిగ్రీ నుంచి పైస్థాయి విద్యతోపాటు ఇంజనీరింగ్, లా, బీఈడీ, ఎంబీఏ, ఎంసీయే వంటి ఇతర వృత్తివిద్య కోర్సులను పర్యవేక్షణను చేసే బాధ్యత ఉన్నత విద్యా మండలికి ఉంటుంది. ఇంతటి ప్రాధాన్యత ఉన్న ఉన్నత విద్యా మండలికి అధికారికంగా ఫోన్ నంబర్ లేదు. అధికారికంగా ఫోన్ నంబర్ లేకపోవడమేంటి అని ఆశ్చర్య పోవల్సిన అవసరం లేదు. నిజంగానే తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలికి అధికారిక ఫోన్ నంబర్ లేదు. ఉన్నత విద్యా మండలి నుంచి ఇటు రాష్ట్రం ప్రభుత్వంతో అలాగే.. కేంద్రంతో.. యూజీసీతోనూ అధికారికంగా ఉత్తర, ప్రత్యుత్తరాలు సాగించేది ఉన్నత విద్యా మండలి కార్యదర్శి. ఉన్నత విద్యా మండలి కార్యదర్శిగా ఉన్న వారే అధికారికంగా ఉన్నత విద్యా మండలి అధికారి. అటువంటి ఉన్నత విద్యా మండలి కార్యదర్శి పేషీకి అధికారిక ఫోన్ నంబర్ లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 8 సంవత్సరాల 6 నెలలు కావస్తోంది. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి కూడా ఇప్పటి వరకు అధికారిక ఫోన్ నంబర్ లేకుండానే కార్యదర్శి కార్యాలయం కొనసాగుతోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఉన్నత విద్యా మండలిగా కొనసాగింది. ఆ సమయంలో ఉన్నత విద్యా మండలి మండలి చైర్మన్ పేషీకి 040- 23311879 నంబర్ ఉండగా.. కార్యదర్శి పేషీకి 040-23311875 నంబర్ అధికారికంగా ఉన్నాయి. ఇవి కాకుండా ఉన్నత విద్యా మండలికి ప్రత్యేకంగా ఫ్యాక్స్ కూడా ఉండేది. 040-23311470 ఫ్యాక్స్ నంబర్‌గా కొనసాగింది. ఇవి కాకుండా ఉన్నత విద్యా మండలికి వైస్‌ఛైర్మన్లు ఇద్దరు ఉండేవారు. వారిలో వైస్‌ఛైర్మన్-1 పేషీకి 040-23311877 నంబర్ కొనసాగగా.. వైస్‌ఛైర్మన్-2 పేషీకి 04023311593 ఉండేది. 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికీ వెంటనే ఏపీ ఉన్నత విద్యా మండలి విడిపోలేదు. దాదాపు 2 నెలల తరువాత ఆగస్టు 5 తెలంగాణ స్టేట్ ఉన్నత విద్యా మండలిని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉన్నత విద్యా మండలి ఏర్పాటైన తరువాత సుమారు ఏడాదిపాటు ఏపీ ఉన్నత విద్యా మండలితో హైకోర్టులో కేసు కొనసాగింది. ఈ ఏడాది పాటు కూడా పైన చెప్పిన ఫోన్ నంబర్లు ఏపీ ఉన్నత విద్యా మండలి నంబర్లుగానే కొనసాగాయి. అనంతరం 2015 ఆగస్టు తరువాత తెలంగాణ ఉన్నత విద్యా మండలి. ఏపీ ఉన్నత విద్యా మండలి విడిపోయాయి. అప్పటి నుంచి తెలంగాణ ఉన్నత విద్యా మండలికి సంబంధించి కేవలం ఛైర్మన్ పేషకి సంబంధించిన ఫోన్ నంబర్ 040-23311879 మాత్రమే కొనసాగుతోంది. ఉన్నత విద్యా మండలి కార్యదర్శికి సంబంధించిన ఫోన్ నంబర్ 040-23311875 పనిచేయడం లేదు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ ఫోన్ నంబర్‌కు సంబంధించిన బిల్లును చెల్లించలేదు. ఉన్నత విద్యా మండలి కార్యదర్శే ప్రభుత్వానికి పంపాల్సిన వివరాలను పంపేది.. అలాగే ప్రభుత్వంతో రెగ్యుర్‌గా టచ్‌లో ఉండాల్సింది కూడా కార్యదర్శే. కానీ కార్యదర్శి పేషికి ఫోన్ నంబర్ లేకపోవడంతో విద్యా శాఖ మంత్రి కార్యాలయంతోపాటు.. విద్యా శాఖ కార్యదర్శి కార్యాలయం నుంచి కూడా ఉన్నత విద్యా మండలి కార్యదర్శితో మాట్లాడాలి అంటే నేరుగా ఆయన మొబైల్ ఫోన్‌కు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. సిగ్నల్ సమస్యతో ఒక్కోసారి మొబైల్ ఫోన్‌లో విషయం స్పష్టంగా తెలియకపోవడంతో.. నేరుగా ఆఫీస్‌కు రావల్సిన పరిస్థితులు కూడా కొన్ని సందర్భాల్లో ఏర్పడినట్టు విద్యా శాఖ కార్యదర్శి కార్యాలయం అధికారులు చెబుతున్నారు. అయితే ఉన్నత విద్యా మండలి కార్యదర్శి పేషి ఫోన్ నంబర్ కొనసాగితే ఎక్కువ కాల్స్ వస్తాయని.. వాటికి సమాధానం చెప్పాల్సి వస్తుందని.. ఫోన్ నంబర్ లేకపోతే కాల్స్ రావని చెబుతున్నారు. ఉన్నత విద్యా మండలి కార్యదర్శి పేషీలో ప్రస్తుతం రెగ్యులర్ ఉద్యోగులు కాకుండా కేవలం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్‌తో పనిచేసే వారే ఉన్నారు. కార్యదర్శి పేషీ సీక్రసిగా ఉండాల్సిన పేషీలో రెగ్యులర్ ఎంప్లాయీస్ లేకపోవడం ఏమిటో అర్థం కాని పరిస్థితి. ఇప్పటికైనా కనీసం ప్రభుత్వం అయిన స్పందించి ఉన్నత విద్యా మండలి కార్యదర్శి పేషీకి ఉన్న ఫోన్ నంబర్‌ను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలతోపాటు.. అధ్యాపక సంఘాలు, వివిధ కాలేజీల యాజమాన్యాలు కోరుతున్నాయి.

రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి మూగబోయిన
కార్యదర్శి పేషి నంబర్ 23311875
ప్రభుత్వంతో ఉత్తర, ప్రత్యుత్తరాలు జరిపేది ఆయనే

## రైతుబంధు సమితి చైర్మన్‌గా పల్లా రాజేశ్వర్‌రెడ్డి

### పదవీకాలం మరో రెండేళ్లు పొడిగింపు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 6:** టిఆర్ఎస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలంగాణ రైతుబంధు సమితి చైర్మన్, డైరెక్టర్‌గా మరో రెండేళ్ల పాటు కొనసాగనున్నారు. ఈ మేరకు ఆయన పదవీ కాలాన్ని రెండేళ్లపాటు పొడిగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ మంగళవారం సాయంత్రం ఉత్తుర్వులు చేశారు. ఆయన పదవీ కాలాన్ని పొడిగిస్తున్న నేపథ్యంలో ఈ మేరకు వ్యవసాయ, సహకార శాఖ తదుపరి ఏర్పాట్లు చేయాలని సిఎస్ సూచించారు.

## ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గేతో మహేష్‌కుమార్‌గౌడ్ భేటీ

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేతో టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్ భేటి అయ్యారు. మంగళవారం ఢిల్లీలో భేటి అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో తాజా పరిస్థితులు, పరిణామాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి చేపడుతున్నా వాటి గురించి మహేష్‌కుమార్ వివరించారు.

## ఎమ్మెల్యే రాజాసింగ్‌కు మరోసారి నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 6:** ఎమ్మెల్యే రాజాసింగ్‌కు మరోసారి పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఫేస్‌బుక్‌లో ఓ పోస్ట్‌కి రాజాసింగ్ కామెంట్ చేశారు. కోర్టు ఆదేశాలు పాటించకుండా... ఓ సామాజికవర్గంపై కామెంట్ చేశారంటూ నోటీసులు జారీ చేశారు. 2 రోజుల్లోగా రాజాసింగ్ వివరణ ఇవ్వాలని పోలీసులు ఆదేశించారు.

## తెలంగాణ ప్రజల దగ్గర జోలె పట్టయినా ఆ డబ్బును సమకూరుస్తారు

బిజెపి అధికార ప్రతినిధి రాణి రుద్రమ

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** ప్రాజెక్టుల కింద భూములను కోల్పోయిన భూనిర్వాసితులకు ఎకరానికి 15లక్షలు సరిపోవని అంటూ మంత్రి హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని బిజెపి అధికార ప్రతినిధి రాణి రుద్రమ అన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సిఎం కెసిఆర్ ఫాం హౌజ్ భూములను అదే రూ.15లక్షల చొప్పున కొనుగోలు చేస్తామని, వాటిని నిర్వాసితులకు పంచుతామన్నారు. తెలంగాణ ప్రజల దగ్గర జోల పట్టైనా డబ్బును సమకూరుస్తామన్నారు. భూ నిర్వాసితులకు 2013 చట్టం ప్రకారమే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రకటించాలి. వారి భూములకు మార్కెట్ రేటు మూడు రెట్లు డబ్బు చెల్లించాలి. కుటుంబానికి ఇల్లు, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలి. రాష్ట్రంలో గత ఎనిమిదేళ్లుగా ఎన్‌సిఆర్‌బి లెక్కల ప్రకారం 5943 రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. 19,000 మంది రైతులు కూలీలు ఆత్మహత్య చేసుకున్నారు

ఫాంహౌస్ కుట్ర కేసు..

## సింహయాజి బెయిలు పత్రాల సమర్పణ

నేడు చంచల్‌గూడ జైలు నుంచి విడుదల

**హైదరాబాద్, (సైదాబాద్) డిసెంబరు 6, ప్రభాతవార్త:** ఫాం హౌస్ కుట్ర కేసులో అరెస్టయి నెలన్నరగా చంచల్‌గూడ జైల్లో వున్న సింహయాజులుకు సంబంధించిన బె యిలు పత్రాలు ఎట్టకేలకు మంగళవారం సాయంత్రం జైలు అధికారులకు అందాయి. దీంతో ఇతని విడుదలకు మార్గం సుగమమయ్యింది. బుధవారం ఉదయం సింహ యాజులు జైలు నుంచి విడుదలకానున్నాడని చంచల్‌గూడ జైలు అధికారులు తెలిపారు. కాగా ఈ కేసులో సింహయాజులుతో పాటు అరెస్టయిన రామచంద్ర భారతి, నం దకుమార్‌కు వారం రోజుల క్రితం హైకోర్టు బెయిలు మంజూరు చేయడం తెలిసిందే. అయితే ఇందులో రామచంద్ర భారతి, నందకుమార్‌లపై బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో చీటింగ్ కేసులుండడం విదితమే. రామచంద్ర భారతిపై రెండు, నందకుమార్‌పై మూడు కేసులున్నాయి. రామచంద్ర భారతి నకిలీ పాస్‌పోర్టు, నకిలీ పాన్ కా ర్డు, నకిలీ ఆధార్ కార్డు కలిగివున్నట్లు కేసులుండగా నందకుమార్ ముగ్గురు వ్యక్తుల నుంచి కోటిన్నర వరకు డబ్బులు తీసుకుని మోసం చేసినట్లు కేసులున్నాయి. ఈ కే సులకు సంబంధించి నందకుమార్‌ను బంజారాహిల్స్ పోలీసులు రెండు రోజుల పాటు కస్టడీలోకి కూడా తీసుకుని విచారించారు. ఫాం హౌస్ కేసులో అరెస్టయిన తరు వాత వీరిపై కొత్తగా చీటింగ్ కేసులు నమోదవడంతో ఎంఎల్ఎలకు ఎరకేసులో విడుదలయితే చీటింగ్ కేసుల్లో అరెస్టు చేసేందుకు పోలీసులు రెడీ అవవడంతో దీనిపై స మాచారం అందుకున్న రామచంద్ర భారతి, నందకుమార్‌ల తరపు న్యాయవాదులు ఫాం హౌస్ కుట్ర కేసులో హైకోర్టు మంజూరు చేసిన బెయిలును ఆచరణలో అమలు చేసేందుకు ఆలస్యం చేయసాగారు. బెయిలుకు సంబంధించిన వ్యవహారాలను పూర్తిచేయకుండా తాత్సారం చేయసాగారు. అయితే నందకుమార్‌కు ఒక చీటింగ్ కేసులో బెయిలు మంజూరు కాగా మరో కేసులో ఇంకా వాదనలు సాగుతున్నాయి, రామచంద్ర భారతిపై నమోదైన కేసుల్లో కూడా వాదనలు కొనసాగుతున్నాయి. అయితే వీరితో పాటు అరెస్టయిన సింహయాజులుపై తెలంగాణలో ఎలాంటి కేసులు లేకపోవడంతో అతని బెయిలుకు సంబంధించిన ష్యూరిటీలను న్యాయవాదులు మంగళవారం పూర్తి చేశారు. అనంతరం దీనికి సంబంధించిన పత్రాలను సాయంత్రం వేళ చంచల్‌గూడ జైలు అధికారులకు అందజేశారు. అయితే అప్పటికే రిమాండ్ ఖైదీల విడుదల సమ యం ముగియడంతో బుధవారం ఉదయం సింహయాజులును విడుదల చేయాలని జైలు అధికారులు నిర్ణయించారు.

తెలంగాణ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగము
టెండరు ప్రకటన 03: తేది: 05.12.2022
XV ఫైనాన్స్ గ్రాంట్ల క్రింద మంజూరైన రూ.10.00 లక్షల అంచనా వ్యయంతో (01) పనికిగాను ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. టెండర్లు 09.12.2022 నుండి 17.12.2022 వరకు అప్‌లోడ్ చేయబడి ఉంటాయి. వివరముల కోసం https://tender.telangana.gov.in ను చూడగలరు. మరియు నెం. 9121135950 పై సంప్రదించవచ్చును.
సం/- జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరు, మహబూబ్‌నగర్
DIPR.No.2551-DP/CL/Advt/1/2022-23, తేది: 06.12.2022




విక్టరీ వెంకటేష్ బర్త్‌డే కానుకగా డిసెంబర్ 13న 'నారప్ప' సినిమాను రెండు తెలుగు రాష్ట్రాల్లోని థియేటర్లలో విడుదల చేస్తున్నారు. వెంకటేష్ హీరోగా సురేష్ ప్రొడక్షన్స్, వి క్రియేషన్స్ నిర్మాణంలో శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వం లో ఈచిత్రం రూపొందింది.. నారప్ప లాక్‌డౌన్ పరిస్థితుల నేపథ్యంలో ఓటిటిలో విడు దలైన బిగ్గెస్ట్ హిట్‌ను అందు కుంది. అయితే నారప్పను బిగ్‌స్క్రీన్‌పై చూడాలని ఆశపడ్డారు అభిమానులు, అపుడు థియేటర్లలో విడుదల కాకపోవటంతో నిరాశ పడ్డారు. ఇపుడు నారప్ప థియేటర్లలో విడుదల కానుండటంతో అభిమానుల్లో పండుగ వాతావరణం నెలకొంది.. ఓటిటిలో విడుదలైన సినిమాను థియేటర్లలో విడుదల చేయటం ఇదే తొలిసారి.. దీంతో విక్టరీ వెంకటేష్ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.




# ఇంట్లో పెళ్లి సంబంధాలు చూస్తున్నారు..

దాదాపు రెండు దశాబ్దాలుగా స్టార్‌హీరోయిన్‌గా కెరీర్ కొనసాగిస్తున్నారు తమన్నా.. ఆమె నటించిన తాజా చిత్రం 'గుర్తుందా శీతాకాలం'.. యూత్‌కు బాగా కనెక్ట్ అయ్యే రొమాంటిక్ ఎంటర్‌టైనర్ గా రాబోతోంది. చినబాబు, ఎంఎస్ రెడ్డి సమర్పణలో శ్రీ వేదాక్షర ఫిలింస్, నాగశేఖర్ మూవీస్, మణికంఠ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై యంగ్ హీరో సత్యదేవ్, తమన్నా జంటగా నటిస్తున్నారు. నాగశేఖర్ దర్శకత్వం వహిస్తు న్నారు. ఈనెల 9న విడుదల కానుంది. ఈసందర్భంగా హీరోయిన్ తమన్నా మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే..

రీమేక్ సినిమాలో నటించటం అనేది నాకు కొత్త కాదు.. కానీ ఒరిజినాలిటీని మిస్‌కాకుండా చాలెంజ్‌గా తీసుకుని చేస్తాను. ఎందుకంటే వాళ్లు అప్పటికే క్యారెక్టర్లు చేసి ఉంటారు కాబట్టి చూసే ప్రేక్షకులకు బోర్‌కొట్టకుండా ఆ క్యారెక్టర్ చేయటం చాలెంజింగ్‌గా తీసుకున్నాం.. మిగతా సినిమాలతో చూస్తే లవ్ స్టోరీస్‌ల్లో నటించి ప్రేక్షకులను ఇంప్రెస్ చేయటంకొంచెం కష్టమే. కానీ ఈసినిమాలో నేనుచేసిన ఎమోషన్స్ క్యారెక్టరైజేషన్ ఆకట్టుకుంటాయి.. సినిమానుపోలిన సినిమాలు వస్తుంటాయి.. కానీ అందులో ఏదో కొత్తపాయింట్ ఉంటుంది. అందులో కూడ కొత్త ఎమోషన్స్ కొత్తపాయింట్‌ను పేక్షకులకు చెబుతున్నాం. సత్యదేవ్‌తో నటించటం చాలా సంతోషంగా ఉంది.. తను నటించిన ఉమామహేశ్వర ఉగ్ర రూపస్య సినిమా చూసిన తర్వాత ఆయన యాక్టింగ్ చాలా నాచురల్‌గా అన్పించింది. తనతో చేయాలని ఇంట్రెస్ట్ కలిగింది.. ఆ తర్వాత ఈసినిమా ఆఫర్ రావటంతో ఆ కోరిక తీరుతూ ఇద్దరం కలిసి మంచి ఎమోషన్ పండించటానికి అవకాశం దొరికింది.. హీరోల్లో పెద్ద హీరో,చిన్న హీరో అనే తేడాలు చూడను.. ఎవరితోనైనా గానీ నేను సినిమాను సినిమాగానే చూస్తాను. అయితే సినిమా కథ బాగుం డాలి.. ఆ సినిమా ఆడియెన్స్‌కు నచ్చాలని కోరుకుం టున్నాను.. ఇందులో నేను స్టార్ హీరోయిన్ మిగతావాళ్లు కొత్త వాళ్లని ఎపుడూ అనుకోను.. నా క్యారెక్టర్ వరకు నేను న్యాయం చేయాలని చూస్తాను.. అయితే డైరెక్టర్ నాగశేఖర్‌గారు కూడ యాక్టర్ కావటంతో మాకు ఈజీ అయ్యింది.. ఇప్పటి వరకు నేను యాక్టర్, డైరెక్టర్ అయిన వారితో సినిమాలు ఎపుడూ చేయలేదు.. తను యాక్టర్ కావటంతో క్యారెక్టర్స్, ఎమోషన్స్ చాలా కరెక్ట్‌గా అర్థం చేసుకుని మాతో చేయించారు. ఓటిటిలు వచ్చిన తర్వాత రీమేక్ చిత్రాల ప్రభావం తగ్గినా మంచిసినిమా ఎపుడొచ్చినా చూడ్డానికి ఆడియెన్స్ ఎపుడూ రెడీగా ఉంటారు. ఇపుడు నేను కూడ ఓటిటిలకు వర్క్‌చేస్తున్నాను. యాక్టింగ్ పరంగా నాకు ఇంకొక ఫ్లాట్‌ఫామ్ దొరికిందని ఫీలవుతున్నాను.. గుర్తుందా శీతాకాలం సినిమాను గీతాంజలి సినిమాతో పోలు స్తున్నారు. అదినాకు చాలా సంతోషంగా ఉంది.. ఒక క్లాసిక్ సినిమాతో మా సినిమాను పోల్చి నపుడు ఆ ఎక్స్‌పెక్టేషన్స్‌ను మేం రీచ్ అవుతాం అనే నమ్మకంతో ఉన్నాం. జనరల్‌గా అందరి ఇళ్లలో అమ్మాయిలకు పెళ్లిగురించి ప్రెజర్ ఉన్నట్టే మా ఇంట్లో కూడ నన్ను ఎప్పట్నుంచో అడుగు తున్నారు , పెళ్లి సంబంధాలు చూస్తున్నారు.. ఇపుడే నేను ఏ నిర్ణయం తీసుకోలేదు. సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్, రూమర్స్ గురించి ఎక్కువగా ఆలోచించను.. ఎందుకంటే అది వారి పార్ట్‌ఆఫ్ లైఫ్.. నటించటం అనేది మా లైఫ్.. సోషల్‌మీడియాలో వచ్చే మీమ్స్‌ను అంత సీరి యస్‌గా తీసుకోను.. భాషతో సంబంధం లేకుండా మంచి కంటెంట్ ఉన్న ప్రతి కథకు న్యాయం చేయటానికి ప్రయత్నిస్తాను.. నా దగ్గరకు వచ్చే కథలను కూడ నేను సీనియారిటీని పక్కన బెట్టి నటిగా నటించటానికి ప్రయత్నిస్తాను.. ఈ ఏడాది ఎఫ్3 తర్వాత ఇపుడు గుర్తుందా శీతాకాలం.. రిలీజ్ అవుతోంది.. దీని తర్వాత చిరంజీవిగారితో భోళాశంకర్.. ప్రాజెక్టు చేస్తున్నాను. అలాగే ఓటిటిలో మూడు ప్రాజెక్టులు చేస్తున్నాను.మలయాళంలో మొదటిసారిగా బాంద్రా సినిమా చేస్తు న్నాను.. ఈసినిమాతో మలయాళం ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నా.



నేను ఇండస్ట్రీకి వచ్చి 17 సంవత్సరాలు అయ్యింది. ఇప్పటి వరకు నాకు సినిమాపై ఉన్న క్రేజ్ తగ్గలేదు. ఫస్ట్ వచ్చినపుడు సినిమాపై నాకు ఎలాంటి ప్యాషన్ ఉందో ఇపుడు అదే ప్యాషన్‌తో ఉన్నాను..



# 'సెల్ఫిష్' ప్రారంభం

రౌడీబాయ్స్ చిత్రంతో హీరోగా అందరి హృదయాలను కొల్లగొట్టిన హీరో ఆశిష్ నటిస్తున్న ద్వితీయ చిత్రం సెల్ఫిష్.. విశా ల్ కాశీని దర్శకుడిగా పరిచ యం చేస్తూ ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థ, మరో ప్రముఖ నిర్మాణ సంస్థ సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి మోస్ట్ పాపులర్ అండ్ సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ దిల్ రాజు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈచిత్రం రెగ్యులర్ షూటింగ్ సోమవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. నిర్మాత మాట్లాడుతూ ఈచిత్రంలో హీరో ఆశీష్ పూర్తి మాస్ లుక్‌లో స్టైలిష్‌గా కన్పి స్తారు..వైవిధ్యమైన కథతో తెరకెక్కుతున్న పూర్తి యూత్ ఫుల్ లవ్‌స్టోరీ అన్నారు..

# మా కెరీర్‌కు బ్రేక్ ఇచ్చే సినిమా

## ప్రియా వడ్లమాని, అయేషా ఖాన్

వికాస్ వశిష్ట, ప్రియ వడ్లమాని, చైతన్యరావ్, అయేషా ఖాన్ ప్రధానపాత్రల్లో నటిస్తున్న చిత్రం ముఖచిత్రం.. ఈసినిమాలో హీరో విశ్వక్‌సేన్ ఓ కీలకపాత్రలో నటిస్తున్నారు. సందీప్ రాజ్ కథ, స్క్రీన్‌ప్లే , మాటలు అందిస్తున్నారు ఈచిత్రాన్ని నిర్మాత ఎస్‌కెఎన్ సమర్పణలో పాకెట్ మనీ పిక్చర్స్ పతాకంపై ప్రదీప్ యాదవ్, మోహన్ యల్ల నిర్మిస్తు న్నారు. ఈసినిమా తో గంగాధర్ దర్శకుడిగా పరిచయం అవుతు న్నారు. ఈసినిమా ఈనెల 9న విడుదల అవుతోంది. ఈసం దర్భంగా హీరో యిన్లు ప్రియా వడ్లమాని, అయేషా ఖన్ మాట్లా డారు. ప్రియా వడ్ల మాని మాట్లాడుతూ, నేను ఇప్పటిదాకా ఐదు సినిమా ల్లో నటిం చానని, ఈ చిత్రంలో రెండు విభిన్న పాత్రల్లో నటించానని అన్నారు. అందులో ఒకటి విజయవాడకు చెందిన ఓ చిన్న టౌన్ అమ్మాయి.. తను అమాయకురాలు.. సిటీలైఫ్ ఆమెకు తెలి యదు. అలాంటి అమ్మా యి ఒక పేరున్న డాక్టర్ ను పెళ్లిచేసు కుంటుం ది.. మరో క్యారెరక్టర్ చాలా రఫ్ అండ్ టఫ్‌గా ఉండే సిటీ అమ్మాయి పాత్ర.. ఆమె మాయా ఫెర్నాండెజ్.. ఈచిత్రంలో ఒక మంచి సందేశాన్ని చూపిస్తున్నామని అన్నా రు. మన రియల్ లైఫ్‌లో చాలా సార్లు విన్న కథే అన్నారు. ఇప్పటి దాకా తెరపై ఇలాంటి పాయింట్‌ను ఎవరూ తెరకెక్కించ లేదని అన్నారు. హీరోయిన్ అయేషాఖాన్ మాట్లాడుతూ, ఈసినిమాలో సిటీ గర్ల్ మాయా ఫెర్నాండెజ్ పాత్రలో నటించాను.. లైఫ్‌లో ఎలా ఉండాలనే విషయంలో కంప్లీట్‌గా అవేర్‌నెస్ ఉన్న అమ్మాయి.. దేనికీ కాంప్రమైజ్‌కాకుండా తను అనుకున్న పనిచేస్తుంటుంది.. అన్‌కాంప్రమైజ్డ్ గర్ల్ .. నాకు తెలుగులో ఇదే తొలిసినిమా అన్నారు. మొదటి చిత్రంలోనే ఓ డిఫరెంట్ రోల్ దొరకటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈసినిమా మాకు మంచి పేరుతెచ్చిపెడుతుందని భావిస్తున్నామని అన్నారు. మంచి చిత్రంలో భాగమవటం సంతృప్తిగా ఉంది.. ప్రియాతో కలిసి కొన్నిసీన్స్ చేశాను.



# 'దాస్ కా ధమ్కీ' ఫస్ట్‌సింగిల్



విశ్వక్‌సేన్ తన తొలి పాన్‌ఇండియా చిత్రం దాస్‌కా ధమ్కీ. టైటిల్‌రోల్‌లో నటించటంతో పాటు దర్శకత్వం వహిస్తున్నారు. డిఫరెంట్ షేడ్స్ ఉన్న పాత్రలో ఆయన కన్పించనున్నారు. ట్రైలర్ కు మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే.. తాజాగా ఫట్ ట్యాపింగ్ నంబర్‌తో సినిమా మ్యూజిక్ ప్రమోషన్స్‌ను ప్రారంభిం చారు. హిందీ వెర్షన్‌లో ఆల్మోస్ట్ దిల్ కా పథ మిలా పాటను రానా దగ్గుబాటి విడుదల చేశారు. తెలుగు వెర్షన్‌లో ఆల్మోస్ట్ పడిపోయిందే పిల్ల..పను సిద్దు జొన్నలగడ్డ రిలీజ్ చేశారు. పాట కోసం విదేశీ లొకేషన్స్‌లో షూట్ చేశారు. విశ్వక్‌సేన్ స్టైలిష్ డాన్స్ మూమెంట్స్,నివేధా పేతురాజ్ గ్లామ్ టచ్ థియేటర్లలో ప్రేక్షకులను కట్టిపడేసేలా ఉన్నాయి. వన్మయే క్రియేషన్స్, విశ్వక్‌సేన్ సినిమాస్ బ్యానర్లపై కరాటే రాజు నిర్మిస్తున్న చిత్రంలో నివేదా పేతురాజ్ హీరోయిన్‌గా నటించింది. ఫిబ్రవరి 17న తెలుగు,తమిళ, మలయాళ, హిందీ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా రాబోతోంది.

# తెలుగు ప్రేక్షకులకు థాంక్స్

## -హిట్2 సక్సెస్ మీట్‌లో నాని

హిట్ ది ఫస్ట్ కేస్ అనే క్రైమ్ థ్రిల్లర్‌తో దర్శకుడిగా తెరంగేట్రం చేసి టైటిల్‌కు తగ్గట్టే హిట్ సాధించారు శైలేష్ కొలను.. ఇపుడు ఆయన హిట్ యూనివర్స్‌నున రూపొందించారు. అందులో భాగంగా హిట్ సినిమాకు ఫ్రాంచైజీగా రూపొందిన మరో చిత్రం హిట్2.. ఈచిత్రం డిసెంబర్2 న విడుదలై సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది.. ఈ క్రమంలో యూనిట్ విజయోత్సవ వేడుకను నిర్వహించింది.. నాని మాట్లాడుతూ, సినిమా కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ థాంక్స్ అన్నారు. వాల్ పోస్టర్ టీంకు థాంక్స్ అన్నారు. పావని శ్రద్ధగా, కోమలి వర్షగా చక్కగా నటించారన్నారు. ప్రొడక్షన్ డిపార్ట్‌మెంట్, ఎడిటర్ గ్యారీ, కెమెరామెన్ వెంకట్ వంటి వారు దొరకటం మా అదృష్టం అన్నారు. సినిమాలోని వయొలెన్‌సను మీనాక్షి తన అందంతో బ్యాలెన్స్ చేసిందన్నారు. శ్రీనాథ్ చక్కగా నటించారన్నారు. సుహాస్ అద్భుతంగా నటించాడని అన్నారు. మంచి



చిత్రాలు తీస్తే తెలుగు ప్రేక్షకులు చూస్తారు అని మరోసారి నిరూపించారన్నారు. అడివిశేష్ మాట్లాడుతూ, రిలీజ్‌కు ముందు రోజుఫ్యామిలీ, ఫ్రెండ్స్‌కు సపరేట్‌గా షో వేశామన్నారు. ఎవ్వరూ ఏమీ చెప్పలేదు అన్నారు. సోషల్‌మీడియాలో రివ్యూలు వచ్చేస్తున్నాయన్నారు. కానీ ట్విస్టులు ఎవ్వరూ రివీల్ చేయలేదన్నారు. ఉదయం నుంచి ఫోన్ మోగుతూనే ఉందన్నారు. మహేష్‌బాబు గారివి మూడు కాల్స్ ఉన్నాయని, వెంటనే నేను కాల్ చేశానని అన్నారు. నిన్ను చూసి గర్వపడు తున్నాను శేష్' అని అన్నారు. నాకు వెంటనే కంట్లో నీళ్లు తిరిగాయన్నారు. నీకు ఎపుడూ నేను అన్నలా అండగా ఉంటాను అని అన్నారని తెలిపారు. నాకు ఆ మూమెంట్ ఎంతో స్పెషల్‌గా అన్పించిందన్నారు. నాకు ఎంతో సంతోషంగా అన్పించిందన్నారు. డైరెక్టర్ శైలేష్ కొలను మాట్లాడుతూ, ఇంత మంచి విజయాన్ని అందించిన ప్రేక్షకులకు థ్యాంక్‌స అన్నారు. మల్టీప్లెక్సుల్లోనే కాదు. సింగిల్ స్క్రీన్స్‌లోనూ క్లైమాక్స్‌లో కంటిన్యూగా అరుస్తూనే ఉన్నారన్నారు. సినిమా కోసం పనిచేసిన అందరికీ థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో మీనాక్షి చౌదరి, ఎంఎం శ్రీలేఖ, కోమలి ప్రసాద్ తదితరులు మాట్లాడారు.

# 9న 'గుర్తుందా శీతాకాలం'

టాలెంటెడ్ వెర్సటైల్ యాక్టర్ యంగ్ హీరో సత్యదేవ్, మిల్కీబ్యూటీ తమన్నా జంటగా నటించిన సినిమా గుర్తుందా శీతాకాలం.. కన్నడలో సక్సెస్‌ఫుల్ దర్శకుడు, నటుడు నాగశేఖర్‌ను తెలుగుకి దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు. ఈచిత్రాన్ని వేదాక్షర ఫిల్మ్స్, నాగశేఖర్ మూవీస్ , మణికంఠ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై నిర్మాతలు చింతపల్లి రామారావు, భావన రవి, నాగశేఖర్ నిర్మిస్తున్నారు. ఈచిత్రాన్ని చినబాబు, ఎం.సుబ్బారెడ్డి సమర్పిస్తున్నారు. కాలభైరవ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రాన్ని డిసెంబర్ 9న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు.. ఈసం దర్భంగా యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథులుగా నిర్మాత సి.కల్యాణ్, హీరో అడివి శేష్, డైరెక్టర్ సతీష్ వేగేశ్న చేతులమీదుగా బిగ్‌టికెట్ లాంచ్ చేశారు .చిత్ర నిర్తా రామారావు చింతపల్లి మాట్లాడుతూ, సహజనటనకు ప్రతిరూపమైన హీరో సత్యదేవ్ అన్నారు. మిల్కీ బ్యూటీ తమన్నా, మోఘా ఆకాష్, కావ్యశెట్టిలు ఈసినిమాలో అద్భుతమైన నటనను కనబర్చారన్నారు. చీకట్లను చీల్చుకుంటూ వచ్చే వెలుగుల సంగీత బాణీలు అందించిన కాలభైరవ గారికి మాటలు మూటలతో మా చిత్రాన్ని మరో మెట్టుకు తీసుకెళ్లిన లక్ష్మీభూపాల్ అన్నగారికి మా తదుపరి చిత్రం శ్రీశ్రీశ్రీ రాజావారి చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న వేగేశ్న సతీష్‌గారికి అందరికీ ధన్యవాదాలు అన్నారు. కన్నడలో విభిన్నమైనటువంటి సినిమాలకు దర్శకత్వం వహించిన అద్భుతంగా విజయాలను సాధించిన కన్నడ డైరెక్టర్ నాగశేఖర్ ఈసినిమాను చాలా చక్కగా చిత్రీకరించినట్టు తెలిపారు. మంచి కథతో వచ్చిన ఈ సినిమాను ఎవరు దర్శకత్వం వహించారు అనే విధంగా ఈసినిమా చాలా బాగుంటుందన్నారు. ఈచిత్రం సినిమా చూసిన తర్వాత ఇపుడు వస్తున్న చిత్రాల్లో చిత్రరాజం అవుతుందనిపించిందన్నారు. ఈనెల 9న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతున్న మా సినిమా అద్భుతమైన విజయాన్ని అందుకుంటుందని గర్వంగా ఫీలవుతున్నానని అన్నారు. చిత్ర సమర్పకులు చిన్నబాబు, ప్రముఖ నటుడు అడివి శేష్, ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్, సతీష్ వేగేశ్నన, హీరో సత్యదేవ్, మిల్కీబ్యూటీ తమన్నా, చిత్ర సమర్పకుడు చిన్నబాబు, చిత్ర దర్శకుడు నాగశేఖర్, మరో నిర్మాత భావన రవి, అతిథిగా విచ్చేసిన డైరెక్టర్ శరణ్ తదితరులు మాట్లాడారు.

# కంటెంట్ ఉన్న సినిమాకు సీజన్ ఏమీ ఉండదని నిరూపించింది

## 'మసూద' సక్సెస్‌మీట్‌లో నిర్మాత దిల్‌రాజు

స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో రూపుదిద్దుకున్న మూడవ చిత్రం మసూద.. సంగీత, తిరువీర్, కావ్య కళ్యాణ్‌రామ్, బాంధవిశ్రీధర్, శుభలేఖ సుధాకర్, సత్యప్రకాష్, సత్యం రాజేష్ తదితరులు నటించారు. నవంబర్ 18న ఈచిత్రం విడుదలై హిట్ టాక్ అందుకుంది.. ఈ సందర్భంగా యూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది. ప్రముఖ నిర్మాతలు దిల్‌రాజు, రాజ్ కందుకూరి, బెక్కం వేణుగోపాల్, లగడపాటి శ్రీధర్, హీరో సుమంత్, సుహాస్, సందీప్ రాజ్, శుభలేఖ



సుధాకర్‌తదితరులు పాల్గొన్నారు. దిల్‌రాజు మాట్లాడుతూ, ఒక నిర్మాత ప్రేక్షకుల టేస్ట్‌కు తగ్గట్టు సినిమా తీయాలని అనుకుని, మంచి సంకల్పంతో సినిమాకు ప్రాణం పెట్టి తీస్తే హిట్ రిజల్ట్ వస్తాయని, ఈ జనరేషన్‌లో రాహుల్ ప్రూవ్ చేశాడని అన్నారు. తన హోం బ్యానర్‌లో వరుసగా మూడు సినిమాలు హిట్ సాధించిన రాహుల్‌కు, టీంకు కంగ్రాట్స్ అన్నారు. ఇండస్ట్రీకి మంచి రోజులు వచ్చాయని అన్పిస్తోందన్నారు. మంచిసినిమాలకు సీజన్ అంటూ ఏమీ ఉండదని, ఇలాంటి మంచి సినిమాలు వస్తే ప్రేక్షకులు ఆదరిస్తారని మసూద మళ్లీ ప్రూవ్ చేసిందన్నారు. రాహుల్ తన బ్యానర్‌లో ఇలాంటి మంచి సినిమాలు చాలా తీయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరో సుమంత్, నిర్మాత బెక్కం వేణుగోపాల్, నిర్మాత లగడపాటి శ్రీధర్, నిర్మాత రాహుల్ యాదవ్, చిత్ర దర్శకుడు సాయికిరణ్, సీనియర్ నటుడు శుభలేఖ సుధాకర్, చిత్ర హీరో తిరువీర్, సందీప్ రాజ్, నటుడు సుహాస్,సత్యం రాజేష్, డిఒపి నగేష్, నటి సురభి, వినోద్, మసూద పాత్రలో నటించిన అఖిల, నటి బాంధవి తదితరులు నటించారు.

# ఏకగ్రీవంగా ఎంపికై చరిత్ర సృష్టించిన పిటి ఉష

**'పయ్యోలీ ఎక్స్ ప్రెస్' అదేనండీ రాజ్యసభ సభ్యురాలు. భారత 'ట్రాక్ అండ్ ఫీల్డ్' మహారాణి, 80వ దశకంలో భారత దేశ కీర్తిని క్రీడా రంగంలో జగద్విదితం చేసిన పరుగుల రాణి 58 సంవత్సరాల 'పిలవుళ్ళకండి తెక్కె పారంబిల్ ఉష'- పద్మశ్రీ పిటి ఉష, 95 సంవత్సరాల భారత ఒలంపిక్ అసోసియేషన్‌కు ప్రప్రథమ మహిళా అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికై చరిత్ర సృషించారు. 1934లో టెస్ట్ క్రికెట్‌లో భారత జట్టుకు ప్రాతినిథ్యం వహించిన మహారాజా యాదవీంద్రసింగ్ తరువాత ఒలంపిక్ క్రీడలలో దేశానికి ప్రాతినిథ్యం వహించి భారత ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తొలి క్రీడాకారిణి ఆమె కావడం విశేషం.**



భారత ఒలంపిక్ అసోసియేషన్‌కు 10 డిసెంబర్ 2022న ఎన్నికలు జరగవలసి ఉండగా 27 నవంబర్ 2022ను నామినేషన్ల సమర్పణకు చివరి తేదీగా నిర్ణయించారు. చివరి తేదీ వరకు ఇతరుల ఎవ్వరూ బరిలో నిలవకపోవడంతో పిటి ఉష 16వ అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికైంది. సహచర అథ్లెట్స్ మరియు జాతీయ ఫెడరేషన్స్ సూచనను మన్నించి వారి సంపూర్ణ మద్దతుతో భారత ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి అభ్యర్థిగా నామినేషన్ వేయడం తనకు చాలా ఆనందంగా ఉందని 25 నవంబరున ఆమె ట్వీట్ చేసారు. తనపై వారికి గల అచంచల విశ్వాసానికి మరియు నిరంతర అభిమానానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఇండియన్ ఒలంపిక్ అసోసియేషన్‌కు అధ్యక్షురాలిగా ఎన్నికైన 'గోల్డెన్ గర్ల్' పి.టి.ఉషను కేంద్ర న్యాయ శాఖామంత్రి కిరణ్ రిజిజు ట్విట్ ద్వారా అభినందించారు.

**క్రీడాంగేట్రం:** 27 జూన్ 1961న కేరళ రాష్ట్రం, కోజికోడ్ జిల్లా కాలికట్ సమీపంలో గల పయ్యోలిగ్రామంలో ఇపిఎం పైథల్ మరియు టివి లక్ష్మి దంపతులకు అల్పాదాయ కుటుంబంలో జన్మించిన పిటి ఉష 1979 నుండి భారత అథ్లెటిక్స్‌తో తన అనుబంధాన్ని పెనవేసుకుంది. పేదరికంలో కొనసాగిన బాల్యం ఆమెను రాటుదేలేలా చేసింది. తొలినాళ్లలో కేరళ ప్రభుత్వం నుండి లభించిన రూ.250/- స్కాలర్‌సిప్ క్రీడా పాఠశాలలో చేరింది. మొదటిసారిగా 1977లో జాతీయ పాఠశాలల క్రీడల పోటీలలో చిరుతలా పరుగెత్తిన ఉషను చూసి అథ్లెటిక్స్ శిక్షకుడు ఓఎంనంబియార్ మంత్రముగ్ధుడయ్యాడు. అదే విషయాన్ని 2000 సంవత్సరంలో ఒక ఇంటర్వ్యూలో ప్రస్తావిస్తూ ఉష బక్కపల్చటి సౌష్టవం. వేగమైన నడక తనను అమితంగా ఆకర్షించాయని ఆ క్షణంలోనే భవిష్యత్తులో ఆమె ఒక గొప్ప స్ప్రింటర్ (పరుగు క్రీడాకారిణి) కాగలదన్న విశ్వాసం బలంగా కలిగిందన్నారు. నంబియార్ కఠోర శిక్షణలో ఎన్నో మెళకువలు తెలుసుకున్న ఆమె తన క్రీడా నైపుణ్యాన్ని మరింత మెరుగుపర్చుకుని 1978లో 100, 200 మీటర్లు, 60 మీటర్ల హర్డిల్స్ మరియు లాంగ్ జంప్‌లో 4 బంగారు, లాంగ్ జంప్‌లో రజిత మరియు 4 ఎక్స్ 100 మీటర్ల రిలే విభాగంలో కాంస్య పతకం సాధించారు. అంతేకాక కేరళ రాష్ట్ర వార్షిక కాలేజి మీట్‌లో ఆమె ఏకంగా 14 పతకాలు సొంతం చేసుకున్నారు. వరుసగా 1979 నేషనల్ గేమ్స్ మరియు 1980 నేషనల్ ఇంటర్ స్టేట్ మీట్‌లో పలు పతకాలు సాధించడంతో పాటు ఆయా విభాగాలలో అనేక జాతీయ రికార్డులు నెలకొల్పడం ఆమె అద్వితీయమైన ప్రతిభకు తార్కాణం. 1980 మాస్కో ఒలంపిక్స్‌లో పాల్గొన్న ఆమె ఒలంపిక్ క్రీడలలో భారత్‌కు ప్రాతినిథ్యం వహించిన తొలి మహిళగా చరిత్ర సృష్టించారు. 1981 బెంగళూరులో జరిగిన సీనియర్ ఇంటర్ స్టేట్ క్రీడలలో 100 మీటర్లు 11.8 సెకన్లలో మరియు 200 మీటర్లలో 24.6 సెకన్లతో జాతీయ రికార్డు నెలకొల్పారు. భారత్‌లో నిర్వహించిన 1982 ఏషియన్ గేమ్స్‌లో 11.95 మరియు 25.32 సెకన్లతో 100 మరియు 200 మీటర్ల విభాగాలలో రజిత పతకాలు సాధించారు. 1983లో జంషెడ్‌పూర్‌లో జరిగిన నేషనల్ ఛాంపియన్ షిప్స్‌లో 200 మీటర్ల జాతీయ రికార్డును 23.9 సెకన్లతో బద్దలు కొట్టడమే కాక 53.6 సెకన్లతో 400 మీటర్లలో మరో జాతీయ రికార్డును నమోదు చేసారు. అదే సంవత్సరం కువైట్‌లో జరిగిన ఏషియన్ ఛాంపియన్ షిప్స్‌లో 400 మీటర్ల విభాగంలో బంగారు పతకం సాధించింది. 1980 మాస్కో ఒలంపిక్ క్రీడలతో ప్రారంభించిన అంతర్జాతీయ ప్రస్థానాన్ని దాదాపు రెండు శతాబ్దాలు, అంటే 1998లో థాయ్ లాన్యండ్, బ్యాంగ్ కాక్‌లో జరిగిన ఆసియా క్రీడల వరకు అప్రతిహతంగా ఆమె తన క్రీడా ప్రతిభను చాటుతూఎన్నో పతకాలను సాధించి 2000 సంవత్సరంలో తన రిటైర్మెంట్ ప్రకటించారు. తాను ఎప్పుడూ ఒలంపియన్ కావాలని అనుకోలేదని, ప్రత్యర్థులను ఓడించాలని కూడా అనుకోలేదని కాకపోతే తాను నమోదు చేసిన రికార్డులను తానే బద్దలు కొట్టాలనుకున్నానని చెప్పడం ఆమెలోని నిరడంబరతకు అద్దం పడుతుంది.

**పతకాలు మరియు సత్కారాలు :....** ప్రఖ్యాత ఆసియా క్రీడలలో (ఏషియన్ గేమ్స్) ఆమె నాలుగు బంగారు, ఏడు రజిత పతకాలు సాధించారు. భారత క్రీడారంగానికి ప్రత్యేకించి అథ్లెటిక్స్‌కు ఆమె చేసిన కృషికి గుర్తింపుగా భారత మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఆమెను 6 జూలై 2022న రాజ్యసభకు నామినేట్ చేసారు. 1984లాస్ ఏంజిన్స్‌లో జరిగిన ఒలంపిక్ క్రీడలలో ఆమె కేవలం సెకనులో వందనతో కాంస్య పతకం కోల్పోయింది. దాదాపు రెండు దశాబ్దాల సుదీర్ఘ ప్రస్థానంలో ఏషియన్ గేమ్స్‌లో నాలుగు బంగారు మరియు ఏడు రజిత పతాకాలను, ఏషియన్ ఛాంపియన్ షిప్స్‌లో 14 బంగారు పతకాలతో సహా మొత్తం 23 పతకాలను ఆమె కైవసం చేసుకున్నారు. ఆమె ప్రతిభకు గుర్తింపుగా కన్నూర్ యూనివర్సిటీ 2000 సంవత్సరంలో డి.లిట్,తో, ఐఐ టి కాన్పూర్ 2017లో డాక్టరేట్ ఇన్‌స్పోర్ట్స్



(డిఎస్‌సి), యూనివర్సిటీ ఆఫ్ కాలికట్ 2018లో డి.లిట్, గౌరవ పురస్కారాలతో సత్కరించగా భారత ప్రభుత్వం 1985లోనే ఆమెను 'పద్మశ్రీ'తో గౌరవించింది. ప్రస్తుతం ఆమె ఇండియాన్ ఇంటర్నేషనల్ మూవ్‌మెంట్ టు యునైటెడ్ నేషన్స్ (ఐఎంయుఎన్) బోర్డు సభ్యురాలిగా సేలందిస్తున్నారు.

**నూతన బాధ్యతలు :** ఇండియన్ ఒలంపిక్ అసోసియేషన్ 16వ అధ్యక్షురాలిగా ఈ నెల 28వ తేదీన అధికారికంగా బాధ్యతలు చేపటట్టబోతున్న పి.టి.ఉష తన అపార క్రీడానుభావాన్ని రంగరించి ఇండియన్ ఒలంపిక్ అసోసియేషన్‌ను పటిష్టపరిచి సుశిక్షితులైన క్రీడాకారులను తీర్చిదిద్దడానికి తన సంపూర్ణ శక్తియుక్తులను ఒడ్డి అంతర్జాతీయ వేదకలపై వారు అద్భుతంగా రాణించి మన మువ్వన్నెల జెండా రెపరెపలాడేలాడిస్తారని ఆశిద్దాం.

**రాజ్యసభ నామినేషన్లు....** రాజకీయ అనుభవం కానీ లేదా రాజకీయాలతో ప్రత్యక్ష సంబంధాలు లేకుండా దేశాభివృద్ధికి తోడ్ప డుతూ మరియు దేశ కీర్తిని ఇనుమడింపచేస్తూ వివిధ రంగాలలో ఆవిరళ కృషి చేస్తూ రాణిస్తున్న ప్రముఖులను రాజ్య సభకు నామినేట్ చేయడం ద్వారా వారి అపార అనుభవంతో లబ్ధి పొందాలనే ఉద్దేశంతో రాష్ట్రపతి విశేష అధికారాలు మన రాజ్యంగంలో పొందుపర్చడమైనది. అయితే కొందరు రాజకీయ నాయకులు ఈ మహత్తర ఉద్దేశాన్ని తమ స్వార్థ వ్యక్తిగత లేదా రాజకీయ లాభల కోసం దుర్వినియోగం చేస్తూ రాజకీయ మకిలి అంటిస్తూ తమ అస్మదీయులకు రాజ్యసభ సీట్లు కట్టబెట్టడం అత్యంత శోచనీయం. కనీసం ఇప్పటికైనా మన రాజకీయ నాయకులు వలువలతో కాక విలువలతో కూడిన రాజకీయాలకు తెరలేపుతారని ఆశించడం అత్యాశ కాదేమో!

**- యేచన్ చంద్ర శేఖర్**

# వేపతో అందంగా, ఆరోగ్యంగా..



మొటిమలు, మచ్చలు.. ఎప్పుడో అప్పుడు ఈ సమస్యలు తప్పవు. అయితే వీటిని తగ్గించడంలో వేప ఎంతగానో ఉపయోగపడతుందన్న విషయం తెలిసిందే. అందులోని యాంటీబయాటిక్ గుణాలు చర్మాన్ని అందంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. కేశ సంరక్షణలోనూ ఉపయోగపడతాయి.

**స్కిన్ టోనర్..** గుప్పెడు వేపాకులను తీసుకొని రెండు లీటర్ల నీటిలో మరిగించండి. ఆ నీళ్లు ఆకుపచ్చగా మారే వరకు వేడి చేయాలి. ఆమిశ్రమాన్ని ఒక బాటిల్‌లో నిల్వ చేసుకోవాలి. ప్రతి రోజూ స్నానం చేసే నీటిలో కొంచెం ఈ మిశ్రమాన్ని కలపడం వల్ల చర్మ సమస్యలు, మొటిమలు, వైట్‌హెడ్స్‌తో పాటు వయసు ప్రభావంతో వచ్చే ముడతలు కూడా తగ్గుతాయి. దీన్ని స్కిన్ టోనర్‌గానూ వాడచ్చు. వేప నీటిలో ఓ కాటన్ బాల్‌ని ముంచి ప్రతి రోజూ రాత్రి ముఖాన్ని తుడుచుకోండి. దీని వల్ల పిగ్మెంటేషన్, మొటిమలు, మచ్చలు వంటివన్నీ తగ్గిపోతాయి.

**వేప ప్యాక్...** ఓ పది వేపాకులు, దానికి కొన్ని నారింజ తొక్కలను కలిపి కొద్దిపాటి నీటిలో గుజ్జులా మారే వరకు



మరిగించండి. దాన్లో కొద్దిగా తేనె, పెరగు, సోయాపాలు వంటివి కలపండి. దీన్ని వారానికి మూడుసార్లు ముఖానికి పట్టించి 15 నిమిషాల తర్వాత కడిగేయండి. ఫలితంగా మొటిమలు, వైట్ హెడ్స్, బ్లాక్ హెడ్స్ వంటి సమస్యలు తగ్గుముఖం పడతాయి. ఇది చర్మాన్ని మాయిశ్చరైజ్ చేస్తుంది.

**హెయిర్ కండిషనర్....** కొన్ని వేపాకులను తగినన్ని నీళ్లలో వేసి మరిగించండి.. దీన్లో తేనెను కలపండి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి అరగంట తర్వా కడిగేయండి. ఇది జుట్టుకు కండిషనర్‌గా పనిచేస్తుంది. బిరుసుగా ఉన్న జుట్టును పట్టులా మెత్తగా మారుస్తుంది. చుండ్రును కూడా తొలగిస్తుంది.

**బెరడుతోనూ...** వేప బెరడు, వేర్లను ఎండబెట్టి పొడి చేసి ఆ పొడిని తలకు పట్టించడం వల్ల పేల బాధ తొలగి పోతుంది. దీని వల్ల చుండ్రు కూడా తగ్గుతుంది.



**వేప నూనె...** వేప నూనెను కొన్ని రకాల సబ్బులు, షాంపూలు, లోషన్స్, క్రీమ్స్ వంటి వాటిలో ఉపయోగిస్తారు. దీనికి చర్మాన్ని లోపలి నుంచి శుభ్రం చేసే గుణం ఉంటుది. దీనివల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. జుట్టు మెరుస్తూ ఉంటుంది.

**పొడి చర్మానికి...** చర్మం పొడిబారిపోతోందా? వేప ప్యాక్‌ని ప్రయత్నించండి. వెంటనే ఫలితం కనిపిస్తుంది. వేప పొడిలో కొన్ని చుక్కల గ్రేప్ సీడ్ ఆయిల్‌ని కలపండి. దీన్ని మిశ్రమంలా చేసి ముఖానికి పట్టించండి. రెండు, మూడు నిమిషాల తర్వాత చల్లని నీటితో కడిగేయండి.

**పొడవాటి జుట్టుకు...** వేపాకుల పొడిని తరచూ ఉపయోగిస్తూ ఉంటే కుదుల్లలోని ఇన్ఫెక్షన్లలన్నీ దూరమవుతాయి. వేప నూనెను తలకు పట్టించడం వల్ల జుట్టు రాలడం తగ్గి పొడవుగా పెరుగుతుంది. దీంతోపాటు జుట్టు చిట్లిపోవడం కూడా తగ్గుతుంది. ❑

# పదే పదే వేడి చేయకండి..

చలిగాలుల వేగం పెరిగింది. దాంతో ఏదైనా వేడి వేడిగా తినాలనిపిస్తుంది. అప్పటికప్పుడు వండుకునే తీరిక లేక కొందరు, పడేయడం ఎందుకులే అని మరికొందరు.. ఒకసారి వండిన దాన్ని పదే పదే వేడి చేస్తుంటారు. ఇలా చేయడం ప్రమాదకరమని చెబుతున్నారు పోషకాహార నిపుణులు ఎందుకంటే...



- అన్నం మిగిలిందనో, ఒకేసారి వండేస్తే గిన్నెలు కడగక్కర్లేదనో.. వండిన అన్నాన్ని మళ్లీ మళ్లీ వేడి చేసి తింటున్నారా? ముందు మాత్రం అలా చేయకండి. ఎందుకంటే.. అందులోని బ్యాక్టీరియా ట్యాక్సిన్లను విడుదల చేయడం వల్ల అది విషతుల్యంగా మారుతుంది. పోషకాలనూ కోల్పోవాల్సి ఉంటుంది.
- ఆకుకూరలూ, క్యారెట్‌ను అతిగా ఉడికించడ, రెండో సారి వేడి చేయడం రెండూ సరికాదు. వీటిల్లో ఉండే ఇనుము, నైట్రేట్లు.. ఇతర పోషకాలు శరీరానికి ఏ మేలూ చేయకపోగా హానికరంగా మారతాయి. కార్సినోజెనిక్ ప్రాపర్టీలు విడుదలై క్యాన్సర్‌కి కారణమవుతాయి. మరీ తప్పనిసరి అయితే బాగా మరిగిన నీళ్లల్లో గిన్నె ఉంచి గోరువెచ్చఆ అయ్యాక తినొచ్చు.
- . గుడ్లను కూడా వండిన వెంటనే తినేయాలి. తిరిగి వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ వేడి చేయకూడదు. అలా చేస్తే అందులోని పోషకాలు వ్యర్థాలుగా మారిపోతాయి. గుడ్లలో సమృద్ధిగా లభించే నైట్రోజన్.. క్యాన్సర్ కారక ఫ్రీరాడికల్స్‌ని విడుదల చేస్తుంది. ఇక, చికెన్‌ని రెండోసారి హీట్ చేస్తే అందులోని మాంసకృత్తులు నశిస్తాయి.
- మాంసకృత్తులు అధికంగా లభించే పుట్టగొడుగుల్ని వండిన వెంటనే తినేయాలి. నిల్వ ఉంచడం, మళ్లీ మళ్లీ వేడి చేయడం రెండూ సరికాదు. ఇలా చేస్తే అందులో ఉండే ప్రొటీన్లు విచ్ఛిన్నమై ఆక్సిడైజ్డ్ నైట్రోజెన్, ఫ్రీరాడికల్స్ చేరతాయి. దాంతో జీర్ణ సమస్యలు, ఇతరత్రా అనారోగ్యాలకు దారితీయొచ్చు. ❑

# ఇచ్చిన మాటపై నిలబడి..

**మాట ఇస్తే దానిపై నిలబడి ఉండేలా పిల్లలకు అలవాటు చేయాలి. తన వల్ల పొరపాటు జరిగితే దాన్ని ఒప్పుకొని, దిద్దుకోవడానికి సిద్ధపడేలా వాళ్లను పెంచా లంటున్నారు నిపుణులు.**

పిల్లలు తమ నిర్ణయంపై తాము నిలబడటం కూడా జీవన నైపుణ్యమే అంటున్నారు.ఆటలో పొరపాట్లు, ఇచ్చిన మాటను మరిచి తమకు నిచ్చినట్లు ప్రవర్తించడం వంటివెన్నో పిల్లల్లో గమనిస్తుంటాం. చిన్న వయసు కదా.. నెమ్మదిగా వాళ్లే నేర్చుకుంటారని నిర్లక్ష్యం చేయకూడదు. కొందరు పిల్లలు తాము అనుకున్నట్లుగా ప్రవర్తించాలనుకున్నా.. ఇతరుల ప్రభావానికి లోనై, ఒత్తిడికి గురై తమ మార్గాన్ని మళ్లించుకుంటుటారు. అలా కాక తమ మనసు ఏం చెబుతోందో గుర్తించగలిఏ నైపుణ్యం వారికి తల్లిదండ్రులు చిన్నప్పటి నుంచే అందించాలి. ఆహారం, దుస్తులు, బొమ్మలు, స్నేహితులు.. ఇలా ఏ విషయంలో అయినా వారికిష్టమైంది ఏంటో వారు తెలుసుకోగలగాలి. ఇది వారిని వారికి అర్థమయ్యేలా చేస్తుంది. ఎదిగేకొద్దీ తమ వ్యక్తిత్వంపై ఒక అవగాహన తెచ్చుకొనేలా చేయగలుగుతుంది. ఎప్పుడైతే తమ మనోభావాలు, అభిరుచులను గుర్తించగలుగుతారో, ఇతరులను అర్థం చేసుకోవడం మొదలు పెడతారు. తమకు, ఇతరులకు తేడా గుర్తిస్తారు. తమకు సంబంధించిన అంశాలపై నిర్దిష్టమైన అభిప్రాయానికి రావడమే కాకుండా, ఏ సమయంలోనైనా దానికి కట్టుబడి ఉండటం నేర్చుకుంటారు.



**కథల ద్వారా..** చిన్నారులకు కథలు వినించినప్పుడు వాటిలోని పాత్రలు, ఆయా వ్యక్తిత్వాల గురించి విడమర్చి చెబుతుండాలి. మంచి చెడుతోపాటు మాటపై నిలబడితే వచ్చే సత్ఫలితాలూ వివరించాలి. తమని తాము సమర్థించుకోవడం, కాపాడుకోవడం కోసం అబద్ధాలు చెప్పి ఆ పరిస్థితి నుంచి పిల్లలు తప్పించుకోవచ్చునుకుంటారు. ఆ తర్వాత దానివల్ల కలిగే తీవ్ర పరిణామాలేంటో కథలోని పాత్రల ద్వారా చెప్పడంతో ఆ అభిప్రాయాన్ని మనసులోకి రానివ్వరు. ఆ పాత్రలను అర్థం చేసుకోవడంతో ఎటువంటి ప్రవర్తన భవిష్యత్తులో మేలు చేస్తుందో అవగాహన తెచ్చుకుంటారు. సంతోషం, బాధ, భయం, విచారం, ఒంటరితనం గురించి తెలుసుకోవడమే కాదు, అవి ఎదురైనప్పుడు, ఎదుటి వారి వల్ల ప్రభావితం కాకుండా.. పరిస్థితికి తగ్గట్లుగా సమన్వయం చేసుకోవడం నేర్చుకుంటారు. తమ ఆలోచనకు తాము కట్టుబడి ఉంటారు. ❑

# మూత్రపిండాలు శుభ్రపడాలంటే ..

**మూత్రపిండాలు శుభ్రపడాలంటే కొత్తిమీరతో ఇంట్లోనే ఇలా చేస్తే..** ఏళ్ల తరబడి మన మూత్రపిండాలు నిరంతరంగా రక్తాన్ని వడగడుతూ, ఉప్పు, విషాలు, మలినా లను తొలగిస్తూ ఉంటాయి. ఈ క్రమంలో మూత్రపిండాల పనితీరు కొంత మేరకు కుంటుపడుతూ ఉంటుంది. ఈ పరిస్థితిని సరిదిద్దాలంటే మూత్రపిండాలను శుభ్రం చేసుకోవాలి. ఇందుకోసం.. ఒక కొత్తిమీర కట్టను తీసుకుని, ఆకులను శుభ్రంగా నీళ్లతో కడగాలి. తర్వాత సన్నగా తరిగి, గిన్నెడు నీళ్లలో వేసి, 10 నిమిషాల పాటు మరిగించాలి. చల్లారిన తర్వాత వడగట్టి సీసాలో నింపి ఫ్రిజ్‌లో నిల్వ చేసుకోవాలి. ఈ నీటిని ప్రతి రోజూ తాగుతూ ఉంటే, మూత్రపిండాలు శుభ్రపడతాయి. ఫలితంగా శరీరంలో చోటుచేసుకునే మార్పును ప్రత్యక్షంగా గ్రహించవచ్చు. శరీరం తేలికవడంతో పాటు, చలాకీగా తయారవుతుంది. మలబద్ధకం వదిలిపోతుంది.కదలికలు మెరుగవుతాయి. ❑

**చెలి చిట్కా**

క్యారెట్ వేపుడు చేస్తున్న ప్పుడు కొన్ని చుక్కల నిమ్మరసం వేస్తే ముక్కలు రంగు మారవు.



# లెదర్.. భద్రమిలా!

కాస్త ఉదయాన్నే బయటికి వెళ్లాలంటే మామూలు స్వెటర్లు ఏం సరిపోతాయి? సరిపోయినా.. మరి స్టైల్ సంగతో? అలాంటప్పుడు అమ్మాయిల ఎంపిక లెదర్ జాకెట్లే? ఇక హ్యాండ్ బ్యాగుల సంగతి చెప్పనక్కర్లేదు. కానీ వాటిని జాగ్రత్తగా చూసుకోవాలి.

- నీరు, దుమ్ము.. ఏం పడినా చేత్తో మాత్రం శుభ్రం చేయొద్దు. మృదువైన కుచ్చు ఉన్న బ్రష్ లేదా వస్త్రాన్ని ఉపయోగించాలి. లెదర్ కోసం ప్రత్యేక క్లీనర్లు వస్తున్నాయి. కానీ వాటితో చేటే అంటున్నారు. నిపుణులు. బదులుగా నిమ్మరసాన్ని కలిపి లేదా గాఢత తక్కువున్న సబ్బునీరు, బేకింగ్ సోడా, వైట్ వెనిగర్ కలిపిన నీటిని వస్త్రంపై జల్లి దానితో



తుడవాలి. అప్పుడూ కొద్దిగా తడిచేసుకోవాలే గానీ.. నీరు కారుతున్నట్లుగా ఉండకూడదు.
- వాడిన తర్వాత లెదర్ వాటిని దాస్తుంటారు. మంచి అలవాటే అయితే ఘా, జాకెట్లు వంటి వాటికి తేమ చేరే ఆస్కారమెక్కువ. దీంతో సూక్ష్మ క్రిములూ వచ్చేస్తాయి. కాబట్టి, పైనే కాదు.. లోపలా శుభ్రం చేయాలి. తేమ లేదనుకున్నాకే దాయాలి. ప్లాస్టిక్ కవలర్లలో ఎట్టిపరిస్థితుల్లోనూ ఉంచొద్దు. నేత సంచులనే ఎంచుకోండి.
- జ్యూస్, కూర వంటి మొండి మరకలు పడితే.. వెంటనే శుభ్రం చేయాలి. పూర్తిగా ఎండిపోయేవరకూ చూడొద్దు. వెట్‌వైప్‌లతో తుడవాలి. లేదా ఆ మరకపై మొక్కజొన్న పొడి లేదా టాల్కమ్ పౌడర్ చల్లి కొన్ని గంటలు పక్కన ఉంచాలి. తర్వాత వస్త్రంతో తుడిస్తే సరి. రంగులో మార్పు కనిపిస్తోంటే.. అప్పుడు డిష్‌వాష్ కలిపిన నీటిలో ముంచిన వస్త్రంతో తుడవాలి.
- రోజులు గడిచే కొద్దీ లెదర్ వస్తువుల్లో మెరుపు తగ్గుతుంది. బరకగా మారినట్లు కనిపిస్తాయి. అలా అవ్వకూడదంటే మూడు నెలలకోసారి కొబ్బరి, అవకాడో, జొజొబా నూనెలను కలిపి ఓ వస్త్రంపై స్ప్రే చేసి దాంతో తుడుస్తుండాలి. ❑

# మదాలస

స్వామీ వివేకానంద, భగవాన్ సత్యసాయిలచే కీర్తింపబడిన స్త్రీ రత్నం మదాలసా. శత్రుజిత్తు అను రాజునకు ఋతధ్వజుడు కుమారుదు అతని భార్యే మదాలసా, ఆమె భర్తను ప్రేమతో, అత్తమామలను భక్తి, శ్రద్ధలతో మెప్పించింది. ఆమె నలుగురు కుమారులకు జన్మనిచ్చింది. విక్రాంతుడు, సుబాహువు, శత్రుమర్దనుడు, అలర్కుడు. తల్లికి మించిన దైవమేకాదు, తల్లికి మించిన బోద్ధ కూడా ఉండరని నిరూపించింది మదాలసా. ఆమె తన పుత్రులకు బాల్యం నుంచే ఆత్మవిద్యను బోధించింది. తత్ఫలితంగా మొదటి ముగ్గురు కొడుకులు గ్రహస్థ ధర్మమును చేపట్టరైరి. ఋతుధ్వజుడు కోరగా మదాలస అలర్కునితో, కుమారా! ఆయురారోగ్యములతో వర్థిల్లుదువుగాక! ఉత్తమ కర్మలచే నీ తండ్రి మనసును సంతోషపెట్టు', అని బోధించింది. ఋతధ్వజుడు అలర్కునికి పట్టాభిషేకము చేసి రాజుని చేశాడు. మదాలసా ఆయనకు ఒక ఉంగరమునిచ్చి 'నీకేదైనా విపత్తు సంభవించినప్పుడు దీనిలో సూక్ష్మాక్షరములతో లికింపబడిన శాసనము చదువు అని చెప్పింది. ఋతధ్వజుడు, మదాలసా తపస్సు చేయటానికి వెళ్లిపోయారు. రాజైన అలర్కుడు భోగాలలో మునిగి తేలాడు. అతని అన్న సుబాహువుకు విషయం తెలిసింది. తమ్ముడిని దారికి తేవాలనుకొని కాశీరాజును ఆశ్రయించి అలర్కునికి చెప్పి తనకు రాజ్యభాగాన్ని ఇప్పించమని కోరాడు. అలర్కుని రాజ్యంపైకి కాశీరాజు దండెత్తాడు. పట్టణాన్ని నలువైపులా ముట్టడించాడు. శత్రువుకు చిక్కిన అలర్కునకు దిక్కుతోచక చింతిస్తుంటే తల్లి మదాలసా ఇచ్చిన ఉంగరము గుర్తొచ్చింది. దాన్ని చదివితే అతనిలో మోక్ష జిజ్ఞాస కల్గింది. వెళ్లి దత్తాత్రేయుని ఆశ్రయించాడు. దత్తాత్రేయుడు తత్త్వాన్ని బోధించాడు. అలర్కునికి జ్ఞానోదయమయింది. తన అన్న సుబాహువు, కాశాఈ రాజు ఇద్దరూ ఇప్పుడు శత్రుతువలుగా కాక మహోపకారులుగా కనడ్డారు. వెళ్లి కాశీరాజుతో, 'నా రాజ్యాన్ని నీవే తీసుకో, లేదా సుబాహువుకు ఇచ్చేయ్' అన్నాడు. వెంటనే సుబాహువు రాజుతో, రాజాః నా తమ్ముడు భోగాలలో మునిగి దుర్గతి కాకూడదన్న తలంపుతో నిన్ను ఆశ్రయించితిని. అతనికి జ్ఞానోదయమయింది. నా ఆశయం నెరవేరింది. ఇక నేను పోయివస్తానని' వెళ్లిపోయాడు. అలర్కుడు కుమారునికి రాజ్యాన్నిచ్చి తనస్సు చేయటానికి వనానికి పోయాడు. మదాలసాలాంటి తల్లి, సుబ్బాహువు లాంటి అన్నలు ఉన్నవారే కదా ధన్యులు.

**- రాచమడుగు శ్రీనివాసులు.**

ఆధ్యాత్మికం

# భారత్‌కు కలిసొస్తున్న ఇంగ్లండ్ విజయం!



**రావల్పిండి:** మొదటి టెస్టులో అద్భుత ప్రదర్శనతో పాకిస్తాన్‌పై విజయం సాధించిన ఇంగ్లండ్ హోస్ట్ దేశానికి షాకిచ్చింది. వన్డేతరహా ఆటతో వేగంగా ఆడిన ఇంగ్లండ్‌జట్టు నాలుగోరోజు ఊహించనిరీతిలో ఇన్నింగ్ డిక్లేర్‌చేసింది. పాక్‌ముందు ఊరించే లక్ష్యం విధించింది. చివరిరోజు చివరిసెషన్‌లో విజయం సాధించింది. పాకిస్తాన్‌పై ఇంగ్లండ్ విజయం భారతకు ఉపకరిస్తోంది. ఇంగ్లీష్‌జట్టు విజయంతో టీమిండియా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌చేరే అవకాశాలు మెరుగయ్యాయి. ఈ టెస్టుకు ముందు పాకిస్తాన్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ చేరే అవకాశాల్లో ఎక్కువ ఉన్నాయి. పాక్‌జట్టు సొంత గడ్డపై ఇంగ్లండ్,న్యూజిలాండ్ జట్లతో ఐదు టెస్టులు ఆడనుంది. రావల్పిండి టెస్టులో పాకిస్తాన్ విజయం సాధిస్తే ప్రస్తుత ఐదోస్థానంలో ఉన్న బాబర్ ఆజమ్ టీమ్‌పాయింట్లపట్టికలో మరింత ముందుకువెళుతుంది. కానీ ఇంగ్లండ్ గెలవడం భారత్ ఆస్ట్రేలియాలకు కలిసివస్తుంది. రోహిత్‌సేన బంగ్లాదేశ్‌ను క్లీన్‌స్వీప్‌చేస్తే సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో ఒకటెస్టు ఓడినాసరే ఫైనల్‌కు చేరుతుంది. ఆస్ట్రేలియాపరంగాచూస్తే ఆజట్టు రెండు టెస్టు సిరీస్‌లో వెస్టిండీస్‌ను వైట్‌వాష్‌చేసే దక్షిణాఫ్రికాను ఓడిస్తే ఆజట్టుకూడా ఫైనల్‌కు చేరుతుంది. ఒకవేళ దక్షిణాఫ్రికాను ఆసీస్ ఓడిస్తే సఫారీజట్టుఫైనల్‌కు చేరేఅవకాశాలున్నాయి. పాకిస్తాన్ ఇప్పటికీ పాయింట్లపట్టికలోఐదోస్థానంలో ఉంది. రాబోయే టెస్టుసిరీస్‌లో భారత్‌ఆస్ట్రేలియాలు విజయాలుసాధిస్తే ఫైనల్‌లో ఆడే ఛాన్స్ ఉంది. సొంతగడ్డపై ఆస్ట్రేలియాతోజరిగే టెస్టుసిరీస్‌లో భారత్ 4:0 లేదా 3:0 తేడాతోగెలిస్తే డబ్ల్యుటీసి ర్యాంకింగ్స్‌లో టీమిండియా రెండోస్థానానికి వస్తుంది. భారత్ ఫైనల్‌చేరేవ ఛాన్స్‌తోపాటు న్యూజిలాండ్, శ్రీలంక సిరీస్‌ఫలితంపైనా ఆధారపడి ఉంటుంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ర్యాంకింగ్స్‌లో ప్రస్తుత ఆస్ట్రేలియా మొదటిస్థానంలో ఉంటే దక్షిణాఫ్రికా రెండు,శ్రీలంకమూడోస్థానం భారతనాలుగోస్థానంలో ఉన్నాయి.పాకిస్తాన్ ఐదు,వెస్టిండీస్ ఆరు, ఇంగ్లండ్ ఏడోస్థానాల్లో కొనసాగుతున్నాయి. పాక్‌తో మూడు టెస్టుల సిరీస్‌లో 1:0తేడాతో ఇంగ్లండ్ ఆధిక్యంలోకి వెళ్లింది. ఆటమరోపది నిమిషాల్లోముగుస్తుందనగా చివరివికెట్ తీసి ఇంగ్లండ్ పాక్ గడ్డపై ఓవరాల్‌గా మూడోటెస్టు విజయం సాధించింది.

# 'క్వార్టర్స్'కు దూసుకువెళ్లిన బ్రెజిల్



**దోహా:** ఖతార్‌లోజరుగుతున్న ఫిఫా ప్రపంచకప్‌పోటీల్లో ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్‌బ్రెజిల్ తన జోరును కొనసాగిస్తోంది. జి.గ్రూప్‌దశలో అద్భుతంగా రాణించి నాకౌట్స్ చేరిన ఈజట్టు నాకౌట్స్ మ్యాచ్‌లో దక్షిణకొరియాను చిత్తుచేసింది. టోర్నీ తొలి మ్యాచ్‌లో గాయపడిన నెయమార్ ఈ మ్యాచ్‌లో జట్టుతోకలిసాడు. ఆతడు కూడా అద్భుతంగా ఆడి ఒక గోల్‌చేసాడు. మిగతా ఆటగాళ్లుకూడా రాణించడంతో దక్షిణకొరియాను 4:1తేడాతోబ్రెజిల్ చిత్తుచేసింది. కొరియాతోమ్యాచ్‌ప్రారంభం అయిన ఏడోనిమిషంలోనే వినిషియస్ జూనియర్ తొలిగోల్‌సాధించాడు. నెయమార్ తర్వాతబ్రెజిల్‌తరపున వరల్డ్‌కప్ గోల్‌సాధించిన అతిపిన్నవయస్కుడిగా రికార్డుసాధించాడు. తర్వాత కాసేపటికే బ్రెజిల్‌కు పెనాల్టీ దక్కింది. దీన్ని నెయమార్ తనదైన స్టైల్‌లోగోల్‌చేసాడు. తర్వాత 29వ నిమిషంలో రిచర్లిసన్ మరోగోల్‌సాధించాడు దీనితోమైదానం సాంబా డాన్స్‌తో ఊగిపోయింది. బ్రెజిల్ ఆటగాళ్లు కూడా తమ వేడుకలతో అందరినీ అలరించారు. కాసేపటికే 36నిమిషంలో లూకాస్ పకూటా మరోగోల్‌చేయడంతోమ్యాచ్ ఫస్టాఫ్‌లోనే 4:0తో కొరియాపై బ్రెజిల్ తిరుగులేని ఆధిక్యం సాధించింది. సెకండాఫ్‌లోబ్రెజిల్ ఆజోరు కొనసాగించలేకపోయింది. గమగోల్‌ట్యాలీని మరింతపెంచుకోవాలనుకున్నా కుదరలేదు. 76వ నిమిషంలో కొరియా తరపున సుంగ్‌హో పాక్ బాక్స్ బయటినుంచి అద్భుతమైన షాట్‌తో గోల్‌చేసాడు. తర్వాతక ఒరియాజట్టు మరోగోల్‌చేసేందుకు యత్నించినా ఛాన్స్‌రాలేదు. దీనితో 4:1తేడాతో బ్రెజిల్ ఈమ్యాచ్‌గెలిచి వరుసగా ఎనిమిదవ సారి ప్రపంచకప్ క్వార్టర్‌ఫైనల్స్‌కువెళ్లింది.




# రంజీట్రోఫీలోకి దిగుతున్న సూర్యభాయ్!

**ముంబయి:** టి20ల్లో టీమిండియా తరపున కీలకబ్యాటర్‌గా మారిన సూర్యకుమార్ యాదవ్ టెస్ట్‌క్రికెట్ ఆడాలని చూస్తున్నాడు. ఇప్పటికే ఆదిశగా సంకేతాలిచ్చిన సూర్య లాంగ్‌ఫార్మాట్‌లో ఆడేందుకు తనను తాను సిద్ధంచేసుకోవడంకోసం కీలకనిర్ణయం తీసుకున్నాడు. ముంబయి తరపున రంజీ ట్రోఫీలోకి బరిలోకి దిగాలని డిసైడ్ అయ్యాడు. హైదరాబాద్‌తోముంబై ఆడనున్న రెండోమ్యాచ్‌లో సూర్య ఆడనున్నాడు. రెండునెలలపాటు విశ్రాంతిలేకుండా క్రికెట్ ఆడిన సూర్య టి20 ప్రపంచకప్ న్యూజిలాండ్‌పర్యటన తర్వాత తిరిగి స్వదేశానికి చేరుకున్నాడు. బంగ్లాదేశ్‌తో వన్డేసిరీస్‌కు రెస్ట్ ఇవ్వడంతో ప్రస్తుతం సూర్య ఇంట్లోనే ఉంటున్నాడు. అజింక్యరహానే సారథ్యంలోముంబయి జట్టు రంజీట్రోఫీ ఆడుతోంది.సూర్యసైతం దేశవాళీ ట్రోఫీలో ఆడనున్నాడు. టి20ల్లో సూర్యభాయ్ మంచి ఫామ్‌లోకి వచ్చాడు. 2022లో 31 అంతర్జాతీయ టి20లు ఆడిన సూర్య 46.56 సగటుతో 1164 పరుగులుచేసాడు. అందులోరెండుశతకాలు, తొమ్మిది అర్ధశతకాలు ఉన్నాయి. అంతర్జాతీయ టి20ల్లో ఈ ఏడాది ఎక్కువపరుగులుచేసిన ఆటగాడు ఇతడే. టి20ల్లో అద్భుతంగా బ్యాటింగ్‌చేసిన సూర్య వన్డేల్లో మాత్రం అదే తరహా ప్రదర్శనచేయలేకపోయాడు. 2022లో 13 వన్డేలు ఆడిన ఎస్కేవై 26 సగటుతో 260 పరుగులుచేసాడు. ఒక అర్ధసెంచరీకూడాచేసాడు. రంజీట్రోఫీలో తొలిమ్యాచ్‌లోముంబయి ఆంధ్రతో తలపడుతుంది. ముంబయి తరపున పృథ్వీషా, సర్ఫరాజ్‌ఖాన్,యశస్విజైస్వాల్, తుషార్‌దేశ్‌పాండే తదితరులు బరిలోకి వచ్చాడు. సర్ఫరాజ్‌ఖాన్, ఆతడిసోదరుడు ముషీర్‌ఖాన్ రంజీ ట్రోఫీకి ఎంపికయ్యాడు. విజయ్ హజారే ట్రోఫీలో గాయాలబారిన పడిన బౌలర్ ధవల్ కులకర్ణి ఆల్‌రౌండర్ శివమ్‌దూబే ఇంకా కోలుకోలేదు. వారిని రంజీకి ఎంపికచేయలేదు. మోహిత్ అవస్థి, రాయస్టన్, దియాస్‌లతోకూడిన ముంబై పేస్‌విభాగాన్ని దేశ్‌పాండేముందుకు నడపనున్నాడు. 13న హర్యానా, హిమాచల్‌ప్రదేశ్‌జట్లమధ్యజరిగే తొలిమ్యాచ్‌తో రంజీట్రోఫీ సీజన్‌ప్రారంభం అవుతుంది.

# శార్దూల్‌కు గాయంతో రెండోవన్డేకు దూరం

## జట్టులోకి వస్తున్న ఉమ్రాన్ మాలిక్



**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్‌తో వన్డేసిరీస్‌లో భారత్ జట్టును గాయాలు వెంటాడుతున్నాయి. ఇప్పటికే షమీ గాయం కారణంగా వన్డేసిరీస్‌నుంచి వైదొలిగాడు. శార్దూల్‌ఠాకూర్‌సైతం రెండోవన్డేకు దూరం అవుతాడని అంచనా. ఆతడిస్థానంలో ఉమ్రాన్‌మాలిక్‌ను ఆడిస్తారన్న ప్రచారం జరుగుతోంది. బౌలింగ్‌చేస్తున్న సమయంలో ఇబ్బందిపడిన శార్దూల్‌ఠాకూర్ రెండో వన్డేకు దూరం అవుతున్నాడు. మెడికల్‌టీం శార్దూల్ గాయాన్ని పరిశీలించిన తర్వాత రెండో వన్డేకు రావాలా వద్దా అనేది నిర్ణయిస్తారు. మహ్మద్‌షమీకి రీప్లేస్‌మెంట్‌గా జట్టులోకి వచ్చిన ఉమ్రాన్ మాలిక్ రెండో వన్డేకి అందుబాటులోకి వస్తాడు. శార్దూల్‌పరంగా రిస్క్ తీసుకోవద్దని మేనేజ్‌మెంట్ భావిస్తే ఉమ్రాన్‌ను ఆడించే అవకాశం ఉంది. ఢాకాలోని చలి,పొడి వాతావరణపరిస్థితులతో తొలివన్డేలో బౌలింగ్‌చేసేసమయంలో శార్దూల్‌ఠాకూర్ కాళ్ల తిమ్మిర్లతో బాధపడ్డాడు. కండరాలు పట్టేయడంతో టెస్ట్‌సిరీస్‌ను దృష్టిలో ఉంచుకుని రిస్క్ తీసుకోవద్దని మేనేజ్‌మెంట్ భావిస్తోంది టెస్ట్ సిరీస్‌నాటికి షమీసైతం ఫిట్‌నెస్ సాధించే అవకాశాలున్నాయి. షమీస్థానంలో జట్టులోకి వచ్చిన మాలిక్ శార్దూల్‌బదులుగా బరిలోకి దిగే అవకాశం ఉంది. అక్షర్‌పటేల్‌పరంగా మేనేజ్‌మెంట్ నిర్ణయం తీసుకోవాలి. తొలివన్డేకు ముందు ప్రాక్టీస్‌పరంగానే అక్షర్‌పటేల్ పక్కటెముకలకు గాయం అయింది. దీనితో తొలివన్డేకు ఆతడిని పరిగణనలోనికి తీసుకోలేదు.

# వన్డే సిరీస్ నిర్ణయించే మ్యాచ్‌కు భారత్ రెడీ

**ఢాకా:** బంగ్లాదేశ్‌తో నువ్వానేనా అనే విధంగా జరిగే మ్యాచ్‌కు భారత్ సిద్ధమయింది. తొలివన్డేలో భారత్ వికెట్ తేడాతో ఓడిందిది. సిరీస్ ఆశలు సజీవంగా నిలవలాంటే రెండో వన్డేలో టీమిండియా నెగ్గితీరాలి. ఒకవేళ ఓడితేమాత్రం సిరీస్ బంగ్లా ఖాతాలోకి వెళుతుంది. రెండురోజుల విరామం తర్వాత మిర్పూర్‌వేదికగా బుధవారం జరిగే రెండో వన్డే అటుభారత్ ఇటు బంగ్లాదేశ్‌లకు ప్రతిష్టాత్మకం అయ్యాయి. భారత కాలమానం ప్రకారం బుధవారం ఉదయం 11.30 గంటలకు జరుగుతుంది. బౌలింగ్, బ్యాటింగ్‌లోను పేలవంగా ఆడిన భారత్ ఈసారి జాగ్రత్తలు తీసుకుంటున్నది. తొలివన్డేలో అరంగేట్రంచేసిన కుల్దీప్‌సేన్‌రెండు వికెట్లతో పర్వాలేదనిపించాడు. పరుగులు ఎక్కువ ఇవ్వడంతో పక్కనపెట్టే ఛాన్స్ ఉంది. ఉమ్రాన్ మాలిక్‌బరిలోకి దిగుతున్నాడు. ఐదుగురు బౌలర్లతోనే ఆడాలనుకుంటే ఇషాన్‌కిషన్‌కు ఛాన్స్ వస్తుంది. పక్కటెముకలగాయంతో అక్షర్‌పటేల్ షాబాజ్ అహ్మద్‌స్థానంలో వస్తాడు. ఈ రెండుమార్పులుమినహా తొలివన్డేలో ఆడిన జట్టుతోనే భారత్ బరిలోకి దిగుతోంది. దాంతో రాహుల్‌త్రిపాఠి, రజత్‌పటీదార్‌లకు మరోసారి నిరాశతప్పేటట్లులేదు. టీమిండియాలో రోహిత్‌శర్మ, శిఖర్‌దావన్, కోహ్లీ, ఇషాన్‌కిషన్, శ్రేయస్ అయ్యర్, కెఎల్‌రాహుల్; వాషింగ్టన్‌సుందర్, అక్షర్‌పటేల్/షెహబాజ్ అహ్మద్, శార్దూల్‌ఠాకూర్, దీపక్‌ఛాహర్,మహ్మద్‌సిరాజ్, ఉమ్రాన్ మాలిక్‌లు ఉంటారు.

# జపాన్‌పై క్రోయేషియా గెలుపు

## షూటౌట్‌తో తేలిన మ్యాచ్ విక్టరీ



**అల్‌వఖ్రా(ఖతార్):** ఫిఫా ప్రపంచకప్‌లో రన్నరప్ క్రోయేషియా జోరుమీదుంది. అసాధారణ ఆటతీరుతో క్వార్టర్స్‌లోకి ప్రవేశించింది. ఆసియాసింహం జపాన్ నాకౌట్ అయింది. జపాన్‌తో జరిగిన ప్రీక్వార్టర్స్ మ్యాచ్ 1:1తో సమం కాగా షూటౌట్‌ద్వారా ఫలితం తేల్చారు. షూటైట్‌లోక్రోయేషియా 3:1 గోల్స్‌తేడాతో జపాన్‌ను ఓడించింది.కీలకసమయంలో ఒత్తిడిని జయించిన క్రోయేషియా చివరికి విక్టరీసాధించింది. పెనాల్టీలనను అడ్డుకున్న గోల్‌కీపర్ లివకోవిచ్ క్రోయేషియా హీరోగా నిలిచాడు. జపన్‌ఆటగాడు డెయ్‌జెన్‌మయేడాగోల్‌చేయగా క్రోయేషియాతరపున ఇవాన్ పెరిసిచ్ గోల్‌సాధించాడు. ఫస్టాఫ్‌లోసమంగా ఉన్నా సెకండాఫ్‌ను దూకుడుగా ఆరంభించిన క్రోయేషియా పదినిమిషాల్లోనే స్కోరు సమంచేసింది. 55వ నిమిషంలో డెజాన్ లోవర్న్ క్రాస్‌ను పెరిసెచ్ అద్భుతమైన హెడర్‌తో గోల్‌కి పంపించాడు. ప్రతిగా కౌంటర్ ఎటాక్‌చేసిన జపాన్‌మరో గోల్‌చేసినంతపనిచేసింది. వాటారుకొట్టిన కిక్‌ను లివకోవిచ్ గాల్లోకి ఎగురుతూ బయటకు నెట్టేసాడు. మరికొంతసేపటికే గోండాకూడా సూపర్‌సేవ్‌చేసి క్రోయేషియాకు గోల్ రాకుండా చేసాడు. 63వ నిమిషంలో 24 మీటర్ల దూరం నుంచి లూకా మోడ్రిచ్‌కొట్టిన కిక్ గోల్‌పోస్టు కుడివైపు మూలంగా దూసుకొస్తుండగా గోండా గాల్లోకి ఎగురుతూ పంచ్ ఇచ్చాడు. 105వ నిమిషంలో మిటోమా కొట్టిన కిక్‌ను క్రోయేషియా కీపర్ లివకోవిచ్ అడ్డుకున్నాడు. షూటౌట్‌లో తన రెండు ప్రయత్నాల్లో జపాన్ విఫలం అయింది. మినామినో, మిటోమా ఇద్దరూ నిరాశపరిచారు. క్రోయేషియానుంచి వ్లాసిచ్, బ్రొజోవిచ్ ఛాన్స్ రాబట్టారు .క్రోయేషియా గోల్‌కీపర్ లివకోవిచ్‌జపాన్ తొలిరెండుపెనాల్టీలను అడ్డుకున్నాడు. క్రోయేషియా 2:0తో ఆధిక్యంలోకి వెళ్లింది. మూడోషాట్‌కు జపాన్ తకుమా గోల్‌చేయగా క్రోయేషియా నుంచి మార్కో విఫలం కావడంతో స్కోరు 1:2గా మారింది. కానీ నాలుగోయత్నంలో యోషిదా జపాన్‌టీమ్‌లో విఫలం కాగా క్రోయేషియా ఆటగాడు పెర్సీచ్ గోల్‌చేయడంతోక్రోయేషియా సంబరాలుచేసుకుంది.

# వాణిజ్యం

# ఫోర్బ్స్ బిలియనీర్ జాబితాలో అదానీ

**సింగపూర్, డిసెంబర్ 6:** వేల కోట్ల వ్యాపారం చేస్తూనే దాతృత్వ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున ఖర్చుచేసే వ్యాపారవేత్తలు చాలా మందే ఉన్నారు. అలా ఆసియాలో దాతృత్వ కార్యక్రమాలకు ఖర్చు చేసే వారి జాబితాను తాజాగా ఫోర్బ్స్ విడుదల చేసింది. దాతృత్వంలో ఆసియా హీరోలు పేరిట 16వ ఎడిషన్ జాబితాను ప్రచురించింది. అందులో ముగ్గురు భారతీయులు చోటు దక్కించుకోగా, అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ ముందు వరుసగా నిలిచారు. ఈ యేడాది జూన్‌లో 60వ పుట్టిన రోజు నిర్వహించనున్న గౌతమ్ అదానీ దాతృత్వ కార్యక్రమాలకు సంబంధించి కీలక ప్రకటన చేశారు. చదువు, వైద్యం, నైపుణ్య శిక్షణ వంటి కార్యక్రమాల కోసం రూ.60వేల కోట్లు అదానీ గ్రూప్ ఖర్చు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రకటన ద్వారా పరోపకారిగా దానీ అగ్రస్థానంలో నిలిచినట్లు ఫోర్బ్స్ ఓ ప్రకటనలో పేర్కొంది. యేటా 37 లక్షల మందికి తమ ఫౌండేషన్‌ద్వారా అదానీగ్రూప్ సాయం అందిస్తుందని ప్రకటించింది. కొన్ని దశాబ్దాలుగా దాతృత్వ కార్యక్రమాలకు పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తున్న శివ్‌నాడార్ మరోసారి ఈ జాబితాలో చోటు దక్కించుకున్నారు. శివ్ నాడార్ ఫౌండేషన్ ద్వారా కొన్నేళ్లుగా ఆయన ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. స్కూళ్లు, యూనివర్సిటీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు తోడ్పాటు అందిస్తున్నారు. ఈ యేడాది ఆ ఫౌండేషన్ రూ.11,600 కోట్లు ఖర్చు చేయనుంది. తాను నెలకొల్పిన మెడికల్ రీసెర్చ్ ట్రస్ట్‌కు రూ.600 కోట్ల నిధులు సమకూరుస్తానన్న ప్రకటన ద్వారా టెక్ దిగ్గజం అశోక్ సూతా ఈజాబితాలో చోటుదక్కించుకున్నారు. వృద్ధాప్యం, నరాల సంబంధిత అనారోగ్యాలకు సంబంధించిన పరిశోధనలకుగాను 2021



ఏప్రిల్‌లో ఆయన స్కాన్‌పేరిట ట్రస్ట్‌ను ఏర్పాటు చేశారు. రాబోయే పదేళ్లలో పరిశోధనలకు ఈ మొత్తాన్ని ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. బెంగళూరుకు చెందిన హ్యాపీయెస్ట్ మైండ్స్ టెక్నాలజీస్‌లో మెజారిటీ వాటాల ద్వారా ఆయనకు సంపద సమ కూరుతోంది.

# ఐపిఓకు సూలా వైన్‌యార్డ్స్




**ముంబై, డిసెంబర్ 6:** భారతదేశపు అతిపెద్ద వైన్ తయారీదారు సూలా వైన్ యార్డ్స్ డిసెంబర్ 12-14 మధ్య దాని ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌ను తీసుకురావడానికి సిద్ధంగా ఉంది. సూలా వైన్ యార్డ్స్‌ను "కేటగిరి సృష్టికర్త"గా పరిగణిస్తారు. "యాంకర్ ఇన్వెస్టర్ల కోసం డిసెంబర్ 9న ఇష్యూ ప్రారంభం అవుతుంది. డిసెంబర్ 12 నుంచిడిసెంబరు 14 వరకు రిటైలర్లకు' అందుబాటులోకి వస్తుంది. ఈ ఐపిఒ ద్వారా, కంపెనీ మార్కెట్ నుంచి రూ.950 నుంచి రూ.1000 కోట్లను సేకరించ వచ్చు. త్వరలో ఈ ఐపిఒ ధర బ్యాండ్ కూడా ప్రకటిస్తారు. సూలా వైన్‌యార్డ్స్ స్టాక్ ఎక్స్ఛేంజీలో లిస్ట్ అయితే దేశంలోనే మొట్టమొదటి వైన్ తయారీ కంపెనీ అవుతుంది. కచ్చితంగా చెప్పాలంటే జులైలో దాఖలు చేసిన సూలా వైన్‌యార్డ్స్ డిఆర్‌హెచ్‌పి ప్రకారం, ఆఫర్ ఫర్ సేల్ కాంపోనెంట్ పరిమాణం 25,546,186 ఈక్విటీ షేర్ల వరకు ఉంటుంది. ఐపిఒ తీసుకురావడానికి కంపెనీ ఇప్పటికే స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి నుంచి అనుమతి పొందింది. జులై 2022లో ఐపిఒని ప్రారంభించేందుకు కంపెనీ సెబీకి డ్రాఫ్ట్ పేపర్ దాఖలు చేసింది. సూలా వైన్‌యార్డ్స్ షేర్లు బిఎస్ఇ, ఎన్ఎస్ఇలలో లిస్ట్ అయ్యాయి. సూలా వైన్‌యార్డ్స్‌లో బెల్జియన్ ఫ్యామిలీ ఆఫీస్ వెర్లిన్‌వెస్ట్ పెట్టుబడి ఉంది. ఇది ఒక దశాబ్దం క్రితం మొదటిసారిగా పెట్టుబడి పెట్టింది. ఈ కంపెనీ 13 బ్రాండ్ల కింద సుమారు 56 దేశీయ లేబుల్‌లను ఉత్పత్తి చేస్తుంది. వీటిని ఎలైట్, ప్రీమియం, ఎకానమీ, పాపులర్ విభాగాలుగా వాటి ధర, కూర్పు, రుచి, ఆల్కహాల్ కంటెంట్ ఆధారంగా వర్గీకరించారు. ప్రీమియమైజేషన్ స్ట్రాటజీ కింద ఎలైట్, ప్రీమియం సెగ్మెంట్ల నుంచి పెరుగుతున్న సహకారం దీర్ఘకాలంలో కంపెనీ ఆదాయాలు, మార్జిన్‌ల పెరుగుతాయని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా జనవరి 2022 నివేదిక విడుదల చేసింది.

# 9వేలకుపైగా మారుతీ కార్ల రీకాల్




**న్యూఢిల్లీ, డిసెంబర్ 6:** అతిపెద్ద ప్యాసింజర్ వాహనాల తయారీ సంస్థ మారుతీ సుజుకి భారీ రీకాల్‌ను ప్రకటించింది. కొన్ని ఎంపిక చేసిన మోడళ్లలో ముందు వరుసలోని సీట్ బెల్ట్ లోపం కారణంగా ఈ రీకాల్ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. కంపెనీకి చెందిన సియాజ్, బ్రెజ్జా, ఎర్టిగా, ఎక్స్‌ఎల్6, గ్రాండ్ విటార్ మోడళ్లలో మొత్తం 9,125 యూనిట్లను రీకాల్ చేయనున్నట్లు ఈ యేడాది నవంబరు 2-28 తేదీల మధ్య తయారైన వాటిని వెనక్కి పిలువనున్నట్లు మారుతీ సుజుకి తన స్టాక్ ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో పేర్కొంది. ఈ కార్లలోని ముందు వరుస సీట్ బెల్ట్‌లోని అడ్జస్టర్ అసెంబుల్ చైల్డ్ పార్ట్ ఒకదానిలో లోపం ఉందనే అనుమానం ఉందని, దీనివల్ల అరుదైన సందర్భాల్లో సీట్ బెల్ట్ విడిపోయే అవకాశం ఉన్నందున కార్లను రీకాల్ చేస్తున్నామని కంపెనీ వివరించింది. రీకాల్ చేయాల్సిన కార్లకు సంబంధించి వాటి యజమానులకు కంపెనీ నుంచి సంప్రదించి సమస్యను పరిష్కరిస్తామని కంపెనీ తెలిపింది. ఆయా కార్లను తనిఖీ చేసి లోపం ఉంటే ఉచితంగానే సీట్ బెల్ట్ భాగాన్ని మార్చి ఇవ్వనున్నట్లు మారుతీ సుజుకి పేర్కొంది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబర్ 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలతో ఆరంభంలో భారీగా నష్టపోయిన మార్కెట్లు భారీ రికవరీ సాధించాయి. కానీ హై స్థాయిల వద్ద సూచీల కన్సాలిడేషన్ కొనసాగుతోంది. చివరికి సెన్సెక్స్ 208 పాయింట్ల నష్టంతో 62,626 వద్ద, నిఫ్టీ 58 పాయింట్ల నష్టంతో 18,642 వద్ద స్థిరపడ్డాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, హిందుస్థాన్ యూనిలీవర్, బజాజ్ ఆటో, నెస్లే ఇండియా, బ్రిటానియా నష్టపోగా ఎస్‌బిఐ లైఫ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, యాక్సిస్ బ్యాంకు, కోల్ ఇండియా బాగా లాభపడ్డాయి.



సిమెంట్ ధరలు పెరుగుతాయన్న అంచనాలో అన్ని సిమెంట్ షేర్లు లాభాల్లో ముగిసాయి. బిపిసిఎల్, టాటా స్టీల్, డాక్టర్ రెడ్డీస్, హిండాల్కో, యుపిఎల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ క్షీణించింది. ఏకంగా 96 పైసలు క్షీణించి రూ.82.57 స్థాయికి చేరింది. మరోవైపు ఆర్‌బిఐ మానిటరీ పాలసీ కమిటీ బుధవారం తన విధాన నిర్ణయాన్ని ప్రకటించనుంది. వడ్డీరేటు పెంపునకే మొగ్గుచూపవచ్చని అంచనాలు నెలకొన్నాయి.

# కెనరా ఎటిఎం విత్‌డ్రా లిమిట్ పెంపు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 6:** ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో కెనరా బ్యాంకు ఆదర్శనీయమైన నిర్ణయాలు తీసుకుంది. కస్టమర్లకు అనుకూలమైన చర్యలు తీసుకుంది. డెబిట్ కార్డులపై రోజువారీ లావాదేవీల పరిమితిని పెంచింది. ఎటిఎంల్లో నగదు ఉపసంహారణతో పాటు, పిఓఎస్ చెల్లింపులపరంగానూ పరిమితులు పెంచింది. ఈ నిర్ణయాలు తక్షణం అమల్లోకి వస్తాయని ప్రకటించింది. ఇప్పటి వరకు డెబిట్‌కార్డుతో ఎటిఎం నుంచి రూ.40వేల వరకు నగదును విత్‌డ్రా చేసుకోవచ్చు. కానీ ఇకపై ఇది రూ.75 వేలుగా అమల్లో ఉంటుంది. డెబిట్ కార్డుతో పిఓఎస్ మెషిన్లు, ఇ-కామర్స్ పోర్టళ్లలో ఒక రోజులో రూ.లక్ష వరకు చెల్లింపులు చేసే సౌకర్యం ఉండగా, దీన్ని రూ.2లక్షలకు పెంచింది. నియర్ ఫీల్డ్ కమ్యూనికేషన్ చెల్లింపుల పరిమితి ఒక రోజులో రూ.25వేలుగా ఉంటే, ఇకమీదటా ఇదే పరిమితి కొనసాగుతుంది. క్లాసిక్ డెబిట్ కార్డులకు ఈ పరిమితులు అమలవుతాయి. ఇక ప్లాటినం, బిజినెస్, సెలక్ట్ డెబిట్ కార్డులతో రోజులో ఎటిఎం నుంచి రూ.లక్షను ఉపసంహరించుకోవచ్చు. పిఓఎస్, ఇ-కామర్స్ చెల్లింపుల పరిమితి 2లక్షల రూపాయల నుంచి 5 లక్షల రూపాయలకు పెరిగింది.

# భారత్ వృద్ధి అంచనాలను పెంచిన వరల్డ్ బ్యాంకు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 6:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి భారత జిడిపి వృద్ధి అంచనాలను 6.5శాతం నుంచి 6.9శాతానికి సవరిస్తున్నట్లు ప్రపంచ బ్యాంకు మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ యేడాది అక్టోబర్‌లో భారత వృద్ధి అంచనాను 7.5శాతం నుంచి 6.5శాతానికి తగ్గించిన విషయం విదితమే. అయితే ఇటీవల అంతర్జాతీయంగా మాంద్యం భయాలు ఉన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ స్థిరంగా వృద్ధిని కొనసాగిస్తోంది. అందుకే తమ అంచనాలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు ప్రపంచ బ్యాంకు అభిప్రాయ పడింది.




తాజా ఇండియా డెవలప్ మెంట్ అప్‌డేట్‌లో, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఇతర ఆర్థిక వ్యవస్థల కంటే భారత్ మెరుగైన వృద్ధిని నమోదుచేసిందని తెలిపింది. ప్రపంచ మందగమన ప్రభావం భారత్‌పై తక్కువగా ఉంది. దీని వల్ల అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉంది. ఇతర ఆర్థిక వ్యవస్థల్లో నెలకొన్న ప్రతికూలతను భారత్ అవకాశంగా మార్చు కుంటోందని, ప్రత్యామ్నాయ పెట్టుబడులకు గమ్యస్థానంగా నిలు స్తోందని ప్రపంచ బ్యాంకు వివరించింది. అలాగే 2022-23 ఆర్థిక సంవత్సరానికి రిటైల్ ద్రవ్యోల్బణం సగటున 7.1శాతంగా ఉండొచ్చని పేర్కొంది. తాజాగా ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధాన సమావేశం కొనసాగుతోంది. రుణ రెపోరేటు పెంపుపై ఆర్‌బిఐ బుధవారం ప్రకటన చేయనుంది. అయితే ఇదే చివరి పెంపు అని ఎస్‌బిఐ నివేదిక పేర్కొంది. కాగా ఈసారి రెపోరేటు 25-35 బిపిఎస్ పెంచే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

# వందలాది మందికి పెప్సీకో ఉద్వాసన!

**ముంబై, డిసెంబరు 6:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ చేతికి మైక్రోబ్లాగింగ్ సైట్ ట్విట్టర్ వచ్చాక మొదలైన ఉద్యోగుల కోత మిగతా సంస్థలకూ పాకింది. ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా, అమెజాన్, హెచ్‌పి, ఆపిల్‌తో పాటు పలు టెక్ కంపెనీలు కూడా ఉద్యోగులను వదిలించుకుంటున్నాయి. ఆర్థిక మాంద్యం, మార్కెట్ ఒడిదుడుకులే ఇందుకు కారణంగా చెబుతున్నాయి. 2025 నాటికి దాదాపు 6వేల మందిని తొలగిస్తామని హెచ్‌పి ఇటీవల ప్రకటించగా, అమెజాన్ 20వేల మందిని ఇంటికి పంపిస్తోంది. తొలుత 10వేల మందిని తొలగిస్తున్నట్లు వార్తలు రాగా, ఆ తర్వాత ఆ సంఖ్య 20వేలకు పెరిగింది. ఇందులో అన్ని గ్రేడ్ల ఉద్యోగులూ ఉన్నారు. ఫేస్‌బుల్‌లో దాదాపు 11వేల మంది ఉద్యోగాలు కోల్పోయారు. మరికొన్ని కంపెనీలు కూడా ఇదే బాటలో నడుస్తుండగా, తాజాగా ఈ జాబితాలోకి పెప్సీకో వచ్చి చేరింది. నార్త్ అమెరికాలోని స్నాక్ అండ్ బేవరేజెస్ యూనిట్‌లో వందలాదిమంది ఉద్యోగులను తొలగించేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు వాల్‌స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. ఉద్యోగులు అందుకున్న ఇంటర్నల్ మెమోలను ఉటంకిస్తూ ఈ విషయాన్ని వెల్లడించింది. సంస్థను మరింత సులభతరంగా మార్చడంలో భాగంగా ఉద్యోగులకు లే ఆఫ్ ఇస్తున్నట్లు తన కథనంలో పేర్కొంది. అయితే పెప్సీ మాత్రం ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించలేదు. పెరిగిన చక్కెర, మొక్కజొన్న, బంగాళదుంప ధరలతో పెరిగిన భారాన్ని పెప్సీకో వినియోగదారులపైకి నెట్టేస్తుంది. అయినప్పటికీ, ఉద్యోగుల తొలగింపు నిర్ణయం ఆశ్చర్యం కలిగిస్తోంది. అంతేకాకుండా




ధరలు పెరిగినప్పటికీ, తమ ఉత్పత్తులు మార్కెట్లో ఇంకా బలంగానే ఉన్నాయని చెప్పడం విశేషం.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.